శ ౭౫

సంపుటము – II
నెం. 2

20 జనవరి, 1995,
శుక్రవారము,
(శక సం. 1916,
పుష్యం–30)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారి సమాధానం. | .. 87 |
| 2. | సభా సమక్షములో ఉంచిన పత్రము | .. 125 |
| 3. | ప్రభుత్వ తీర్మానము : విద్యుచ్ఛక్తి సరఫరా చట్టమునననుసరించి. | .. 126 |
| 4. | ప్రకటనలు : 1. సభాకార్యక్రమాల సలహా సమితీ ఏర్పాటు. | .. 128 |
| | 2. సదుపాయముల సమితీ ఏర్పాటు | .. 128 |
| | 3. బిల్లులకు సవరణలు అందజేయుటకు నిర్దేశించిన వ్యవధి గురించి. | .. 129 |
| 5. | ప్రభుత్వ బిల్లులు : 1. 1995 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) బిల్లు (ప్రవేశపెట్టబడినది) | .. 129 |

(తరువాయి మూడవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. స్టైలాస్ |
| | | శ్రీ టి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. శర్మ |
| | | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి.డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ వి. కాశీరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

పదవ శాసనసభ

(మొదటి సమావేశము : ఏడవ రోజు)

---

శుక్రవారము, జనవరి 20, 1995

---

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు).

## గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారి సమాధానం

Mr. Speaker:- Reply by the Chief Minister.

శ్రీ ఎన్.టి. రామారావు:- గౌరవనీయులైన అధ్యక్షులకు, విజ్ఞులైనటువంటి శాసనసభ్యులందరికి అభినందనలు, శుభాభినందనలు. గవర్నరుగారి ప్రసంగముపై జరిగిన చర్చలో మీ అందరు పాల్గొన్నారు, ఎంతో విజ్ఞతతో, అనుభవస్ఫూర్తితో మీ భావాలు వ్యక్తం చేశారు. దానిని పూర్తిగా గమనించడం జరిగింది. ఏ విధంగా వాటి విషయములో స్పందించాలో ప్రభుత్వం పూర్తిగా ఆలోచిస్తుందని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. అందరి పేర్లు - పేరు పేరిట చెప్పడం ఎక్కువ అవుతుంది. సుమారు 35 మంది గౌరవనీయ సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు. వారు అందరు చేసినటువంటి నిర్మాణాత్మకమైన సూచనలను పూర్తిగా ఆలోచన చేయబడుతుందని అందరికి సవినయంగా మనవిచేస్తున్నాను. కాని ఒకటి మీ అందరికి మనవిచేస్తున్నాను. ఈ రోజున ప్రజాస్వామ్యం ప్రకారం, ప్రజల అభీష్టానుసారం, ప్రజల అనుమతి ప్రకారం తెలుగు దేశం ప్రభుత్వాన్ని చేపట్టిందన్న సంగతి మీ అందరికి సవినయంగా మనవిచేస్తున్నాను. మన పార్టీలు వేరు, విధానాలు వేరు. ఆలోచనలే వేరు. ఉద్దేశాలు వేరు. ప్రజలకు ఇచ్చిన హామీలు వేరు. ప్రజలు మనము ఇచ్చిన హామీలను విశ్వశించి దాని ప్రకారంగా ఈరోజున ఎవరికి ఏవిధంగా, ఎవరిని ఏ విధంగా బలపరచాలో ఆ విధంగా బలపరచడం జరిగిందని ఈమధ్య జరిగినటువంటి ఎన్నికలు నిరూపణ చేశాయని మీకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ యొక్క

---

*An asterisk before the name indicates confirmation by the Member.

పక్షాలు అందరినీ, ఈ పక్షాలు అన్నిటినీ ఎందుకు ఈ విధంగా అనుమతించాయి అన్నది ప్రజల అభీష్టం, ప్రజాస్వామ్యములో అది అడగడానికి ఎవరికీ అధికారం లేదు. మరి ఆ నమ్మిన వారికి అనువైన విధానములో మార్పులు కాని చేర్పులు కాని అనుసరణ కాని సాగించడం మన ధర్మంగా భావించాలి అన్నది మన సూత్రంగా మీ అందరికి కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. కాబట్టి, ఈ రోజున తెలుగుదేశం అధికారానికి వచ్చింది అంటే తెలుగుదేశం ఎన్నో హామీలు ప్రజలకు ఇచ్చింది. ప్రజలు విశ్వసించారు, నమ్మారు. దాని ప్రకారం ఈనాడు మాకు అధికారాన్ని ఇచ్చారు. కాబట్టి తప్పకుండా ఏ హామీలు అయితే ప్రజలకు ఇచ్చామో, ఏదయితే ప్రజలకు సేవ చేస్తామని మేము చెప్పామో దేనికి మేము నిర్ణయించబడ్డామో మీకు తెలుసునని సవినయంగా మనవిచేస్తున్నాను. కాబట్టి, విజ్ఞతతో మీరు ఇచ్చిన సలహాలను దృష్టిలో పెట్టుకుంటూ మేము ఇచ్చినటువంటి నమ్మకాన్ని, ప్రజలకు ఇచ్చినటువంటి విశ్వాసాన్ని ఏ మాత్రం మరచిపోవడం కూడా జరగదని మీకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఏ విధానాన్ని నమ్మించి, ఏ పద్ధతిలో ప్రజలకు సంక్షేమాన్ని కలిగిస్తామని, సేవ చేస్తామని మేము చెప్పామో దానిని మాత్రం విస్మరించడం జరగదని మీకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను. మరి మనకు 47 సంవత్సరాల ముందు స్వాతంత్ర్యము వచ్చిందని మీకు తెలుసు. 35 సంవత్సరాలు ఒక పక్షం రాజ్యం చేసింది. 7 సంవత్సరాలు తెలుగుదేశం పరిపాలించింది. తరువాత తిరిగి సుమారు 5 సంవత్సరాలు మరి ఇంకొక పక్షం పాలన చేసింది. దీని అనుభవం ప్రజలకు ఉంది, మనకు ఉంది. సమాజములో ఏ విధంగా అంతస్థులు ఉన్నాయో, ఏ విధంగా సమాజం ఉందో కూడా మనకు అనుభవం ఉంది. కాబట్టి, ప్రజలు అనుభవం ప్రకారం వారి విశ్వాసాన్ని ప్రకటించారు, వారు అధికారం ఇచ్చారు. దానిని కాదనడానికి మాత్రం ఎవరికీ హక్కు లేదని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. అదే విధంగా మరి 35 సంవత్సరాలు, 5 సంవత్సరాలు – 40 సంవత్సరాలు సుమారుగా పరిపాలన చేసిన ప్రభుత్వం ఏవిధంగా ప్రజల కోరికను మన్నించలేకపోయిందో, ఏ విధంగా ప్రజలకు సమ సమాజాన్ని సృష్టించలేకపోయిందో, ఏ విధంగా పేద వారికి సరయినటువంటి అభివృద్ధిని కలిగించలేకపోయిందో, ఏ విధంగా పేద వారికి సరయినటువంటి అభివృద్ధిని కలిగించలేక పోయిందో వారే నిర్ణయించారు. మేము నిర్ణయించడం కాదు. ఈనాడు అట్టడుగున ఉన్న పేద, బడుగు, బలహీన, దళితవర్గాల వారు మాకు ఏ మాత్రం సంక్షేమం కలిగించబడ లేదు, మేము విస్మరించబడ్డాము, మరి వెనుకబడిన తరగతుల వారము వెనుకబడే ఉన్నాము మమ్మల్ని ఎప్పుడూ ముందుకు తీసుకువెళ్ళలేదు అని వారు, అదే విధంగా అల్ప సంఖ్యాక వర్గాలుగా ఉన్నటువంటి ముస్లిమ్ సోదరులు అందరూ కూడా ఈనాడు విశ్వాసాన్ని మేము ఉంచలేకపోతున్నామని ఎవరికి వారు ఒక మౌన విప్లవం అనేది – వారు మనంత సంభాషణా చాతుర్యముతో చెప్పలేకపోవచ్చు, వారికి అవసరం కూడా లేదు చెప్ప డానికి, అవసరం వచ్చినప్పుడు వారు చేసి చూపించారు. ఎవరికి ఓటు ఇవ్వాలో వారే చెప్పారు. కాబట్టి వారి అభీష్టం వల్లనే ఇది మౌన విప్లవం అని అన్నాను. ఈ మౌన విప్లవంద్వారా ఏవిధంగా తెలుగుదేశాన్ని బలపరిచారో, ఏ విధంగా తెలుగుదేశానికి పరిపాలన అప్పగించారో అది ఎప్పుడూ కూడా మేము మరచిపోమని మీకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఎవరు ఏ పార్టీ విధానాలపట్ల విశ్వాసముతో చెప్పినప్పటికీ కూడా మేము ఇచ్చిన

హామీలను మేము కూడా మరచిపోము. తూచా తప్పకుండా వాటిని నిర్వహించడం జరుగుతుందని కూడా సభ్యులందరికి సవినయంగా మనవిచేస్తున్నాను. దానికి బద్ధులం. ప్రజలకు ద్రోహం చేయలేము. వారికి ఏ మాట అయితే ఇచ్చామో, ఏ విధంగా నమ్మించామో, ఏ నమ్మకం మీద ప్రజలు మాకు ఓట్లు ఇచ్చారో ఏ విధంగా మహత్తరమైనటువంటి, ఒక చారిత్రాత్మకమైనటువంటి విజయాన్ని వారు మా పార్టీకి కలిగించారో దానిని ఎప్పుడూ కూడా వమ్ము చేయలేము. దానికోసం పూర్తిగా అంకితమైన భావముతో పనిచేస్తామని ఆనాడు మమ్మల్ని నమ్మి ఓట్లు ఇచ్చినటువంటి వారికి పూర్తిగా నేను ఈరోజున అంకితమైన భావముతో మనవిచేస్తున్నాను.

సమాజములో వ్యత్యాసాలు పోవాలి, మరి కుళ్ళు పోవాలి, సంకుచితతత్వం పోవాలి, రాజకీయములో కలుషితం పోవాలి, ప్రజా విద్రోహము పోవాలి – ఇవన్నీ వారు కోరుకుంటున్నారు. వారు కోరుకుంటున్నారని వారి ఓట్ల వల్ల తెలిసిపోయింది. నేరుగా మనము ఏమీ అడగనక్కరలేదు. కాబట్టి, దాని విషయములో పూర్తిగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని సోదరులందరికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఇది ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యబద్ధులమై అంకితమైన భావముతో ప్రజల శ్రేయస్సు కోసం నేను పూర్తిగా తూచా తప్పకుండా వ్యవహరిస్తానని మరొకసారి అందరికి సవినయంగా మనవిచేస్తున్నాను. దానితోపాటుగా మీరు ఇచ్చిన యోగ్యమైనటువంటి సూచనలను, వివేకాత్మకమైనటువంటి సూచనలను తప్పకుండా పాటిస్తాము. ఎందుకంటే ఒకరికంటె కూడా నాలుగు గొంతులు కలిసినట్లయితే నాలుగు ఆలోచనలు ఉన్నప్పుడు ఎక్కువగా మాకు కూడా విశాలమైన భావం ఏర్పడుతుంది కాబట్టి మీ ఉద్దేశాలలో కూడా మంచివి ఉంటే తప్పకుండా తీసుకోవడం జరుగుతుంది, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ చేయడం జరుగుతుంది. ప్రజాస్వామ్యం మీద విశ్వాసముతో పరిపాలన చేయడం జరుగుతుందని మీకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు సమాజములో ఉన్నటువంటి అసమానత్వం పోవాలి, పేదవారిపట్ల నిర్లక్ష్యమైన భావం పోవాలి. పరిపాలనకు వచ్చినటువంటి పక్షాలు ఏవిధంగా వారిని విస్మరిస్తున్నాయో, ఓట్లు వేసిన తరుణములో ఏదో మా మేనిఫెస్టో ఇది, మా మేనిఫెస్టో ఇది అని చెపుతూనే ఏ విధంగా స్వార్థముతో సంకుచితమైన భావముతో, ప్రజలకు సంభవించేటటువంటి విధానాలవల్ల ఆశలు ఏ విధంగా సంక్రమింప చేస్తున్నాయి – వారి కళ్ళ ముందు టికారులుగా ఎమ్.ఎల్.ఏ.లుగా నిలబడి వారి యొక్క ప్రజానాయకులైన వారు ఏ విధంగా వారి ముందే మేడలు మిద్దెలు ఏర్పరుచుకుంటున్నారో ఇవి అన్నీ కూడా ప్రజలు చూస్తున్నారు. అవి మనము దాచుకొనేవి కావు. మేడలు మనము జేబులో పెట్టుకొనేవి కావు, మేడ మేడగానే ఉంటుంది, కళ్ళముందు కనపడుతూ ఉంటుంది. మనము తిరిగే కారు కనిపిస్తూనే ఉంటుంది. ఎంతపెద్దది, ఎంత విభవముతో కూడినది అన్నది ప్రజలు చూస్తున్నారు. ఏ విధమైన భావం ఉంటుందో ఒకసారి గమనించమని మీ అందరికి సవినయంగా మనవిచేస్తున్నను. మరి రాజకీయం ఈ విధమైన విధానాలకు అంకితమైనప్పుడు ప్రజా సంక్షేమాన్ని విస్మరించినప్పుడు ప్రజలు ఏ విధమైన నిర్ణయం తీసుకోవాలో అదే ఈనాడు తీసుకున్నారని కూడా మనవిచేస్తున్నాను. అందుకే ఇది నిశ్శబ్ద

విప్లవమని మీకు మనవిచేస్తున్నాను· కాబట్టి, మనలో కనుక నిజాయితీ ఉంటే, నీతి ఉంటే, మనము తెచ్చుకున్న స్వాతంత్ర్యానికి మనము న్యాయం కలిగిస్తే, కలిగించదలచుకుంటే మనం ఎప్పటికప్పుడు వారి యొక్క ప్రాతినిధ్యానికి గౌరవం కల్పించదలచుకొంటే ఈనాడు మనము ఏమిటో, ఈ పదవిలోకి రాకముందు మనము ఏమిటో విప్పిచెప్పడం కూడా చాలా అవసరం· అది మీ నిర్ణయానికే వదలివేస్తున్నాను, నేను ఏమీ చెప్పడం లేదు· ప్రజాప్రతినిధులుగా ఉండక ముందు ఏ విధంగా ఉన్నాము, ప్రజాప్రతినిధులం అయిన తరువాత ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఏ విధంగా వాడుకుంటున్నామో ఈనాడు మనము ఆచరించి నిర్ణయిస్తే అంతా కూడా ప్రజల కోసం జరుగుతున్నదా, లేకపోతే స్వార్థం కోసం జరుగుతున్నదా అన్నది ఒకసారి ఎవరికి వారు ఆలోచించుకోవాలని కూడా నేను మీకు మనవి చేస్తున్నాను· వారికి మనలాగే భాషచెప్పే యోగ్యత లేకపోవచ్చు, చదువు లేకపోవచ్చు, అందుకే చదువులేని సమాజాన్ని ఉద్ధరించడం పోయి ఈనాడు స్వార్థముతో దిగమింగు

8·40 తున్నామని కూడా మీకు సవినయంగా మనవిచేస్తున్నాను· మనకు స్వాతంత్ర్యం సిద్ధించి

ఉ· 47 సంవత్సరాలు అయిన అనంతరం కూడా ఇప్పటికీ చదువుకొన్నవారు 35 శాతానికి మించి పోలేదంటే సమాజానికి విజ్ఞానం లేకుండా ఏ విధంగా ఉంచుతున్నామో ఒక్కసారి అర్థం చేసుకోవడం చాలా అవసరం· ఈనాడు విద్యారంగం మన చేతులలో ఉంది· విద్యారంగానికి సంబంధించి ఎప్పటికప్పుడు మనకు కావలసిన పరిపాలనాయుతమైన విధానాలను నిర్ణయిస్తున్నాం· కానీ ఎంతమంది చదువుకొని తెలివితేటలతో ఉన్నారు, ఏరకంగా వారు సమాజానికి ఉపయోగపడుతున్నారో ఆలోచించడం మంచిది· చదువుకోలేదు కాబట్టి, తెలివి లేదు కాబట్టి, చెప్పలేరు కాబట్టి వారు నిశ్శబ్దంగా విప్లవాన్ని సాగించారు· ఆ విప్లవ పరమార్థమే తెలుగుదేశం విజయమని కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను· ఈనాడు తెలుగుదేశం ఏదో చేస్తుందని వారు ఊహించుకొన్నారు, తెలుగుదేశంలో వారికి ఏదో న్యాయం జరుగుతుందని అనుకొన్నారు, తెలుగుదేశం మాకు సరైన సంక్షేమాన్ని కల్పిస్తుందని అనుకొన్నారు· బడుగు, బలహీన, పేద వర్గాలవారు తమ పేదరికం పోతుందని అనుకొన్నారు· గతంలో ఏడు సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వ పరిపాలనలో ఏవిధమైన శాసనాలు చేసిందో, ఏవిధమైన ఉత్తర్వులు ఇచ్చిందో, డబ్బుకు సైతం లెక్క చేయకుండా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదవారు బ్రతకడమే ధర్మంగా భావించిందో మీకు తెలుసు, మేము చెప్పనక్కరలేదు· గత ఎన్నికల సందర్భంలో గతంలో మేము పరిపాలన చేసినప్పుడు అది చేశాం, ఇది చేశామని చెప్పలేదు కూడా· కేవలం మూడు కార్యక్రమాల గురించి మాత్రం చెప్పాము· రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని చెప్పాము, అదే మా ధ్యేయం· దానిని కాదనడానికి ఎవరికీ అధికారం లేదు· దానిమీదే ప్రజ లంతా మాకు బలం కూర్చారు, అధికారాన్ని ఇచ్చారు· కాబట్టి ఆరు నూరైన, నూరు ఆరైనా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలుచేయక తప్పదు, తప్పదు, తప్పదు····

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

అరోజున మూడున్నర రూపాయలకు కిలో బియ్యం సరఫరా చేస్తుండిన ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో పేదవారికి 10 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. అందుకే వారిని అడుగుతున్నా. నేను కూడా ప్రధాన మంత్రిగారికి ఉత్తరం వ్రాస్తాను. అయ్యా, మీరు 10 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. దాని విలువ 320 కోట్లు అవుతుంది. అందువల్ల ఆ డబ్బు మాకు ఇచ్చినట్లయితే పేద ప్రజలకోసం మీ పేరిట ఆ డబ్బును ఖర్చు పెడతామని అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

పది కిలోల చొప్పున ఉచితంగా ఇవ్వాలంటే 5 లక్షల టన్నులు కావాలి, దాని ఖరీదు 320 కోట్లు వుంటుంది కాబట్టి ప్రధానమంత్రిగారు అరోజున ఇచ్చిన వాగ్దానం మేరకు ఆ డబ్బు ఇచ్చినట్లయితే ఇదిగో, ఇది ప్రధానమంత్రిగారు ఇచ్చారని నేను ప్రజానీకానికి చెప్పి వారి పేరిట ఖర్చుచేయడానికి సంకోచించనని సవినయంగా మనవిచేస్తున్నాను.

ఇక మద్యపాన నిషేధం విషయానికి వస్తే ఆనాడు పూజ్య బాపూజీ మద్యపానాన్ని నిషేధించాలన్నారు, అందుకోసం ఆయన తీవ్రంగా కృషిచేశారు. ఆయన సమాజాన్ని ఉద్దేశించి పత్రికలద్వారా ఎన్నో విషయాలు చెప్పారు. మన దేశంలో ఉన్న వాతావరణాన్ని బట్టి మనం త్రాగుడుకు అలవాటుపడవలసిన అవసరం లేదు. చలి దేశాలలో అయితే మద్యాన్ని తీసుకోవచ్చేమో గాని మనది వేడి ప్రదేశం, మద్యం కోసం మనం బాధపడవలసిన అవసరం లేదు. పేదవారు తమ సంసారాలను బాగుచేసుకోవాలంటే త్రాగుడును నిషేధించడం అవసరమని ఆనాడే వారు ఉద్బోధించారు. కాని వారి పేరిట వున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు — ఒక్క గుజరాత్ రాష్ట్రంలో మినహా — ఎక్కడా దీనిని పాటించలేదు. కొంతమంది కొంత కాలం పాటు పాటించారు, తరువాత ఎత్తివేశారు. ప్రతిదానికీ డబ్బు, డబ్బు, డబ్బు అని డబ్బు విలువ పెరిగిందే తప్ప మానవత్వం విలువ పెరగలేదని మీకు మనవిచేస్తున్నాను. గతంలో ఏడు సంవత్సరాలు మేము పరిపాలన చేసిన కాలంలో రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తే మేము బ్రతుకుతామని ప్రజలు అడిగారు తప్ప మద్యపానాన్ని నిషేధించాలని అడగలేదు. ఒకవేళ ప్రజలు అడిగివుంటే ఆనాడే మద్యపానంపై నిషేధాన్ని విధించివుండేవాడినని మనవిచేస్తున్నాను. ఇటీవల ఏవిధంగా మద్యపాన నిషేధానికి ఆడపిల్లలు ఉద్యమించారో మీకు తెలుసు. అయితే వారిపై లాఠీఛార్జీ చేశారు, వారిపై కేసులు పెట్టారు, వారిని జైళ్లలో పెట్టారు. కాని మా చెల్లెళ్ళుగానీ, ఆడబిడ్డలుగానీ, తల్లులుగానీ ఏమీ జంకలేదు. ఈనాడు సమాజంలో 51 శాతంగా వున్న మహిళలు మద్యపాన నిషేధం కావాలని అడిగారు. ఏదో కేవలం పేద కుటుంబాలకు చెందినవారే ఇలా అడిగారని అనే వీలులేదు, డబ్బున్న సోదరీ మణులు కూడా అలా కోరారు. కాబట్టి ప్రజాస్వామ్యబద్ధంగా దానిని ఆచరించడం మా ధర్మంగా భావించడం జరిగిందని కూడా మనవిచేస్తున్నాను. కాబట్టి తెలుగుదేశం అధికారంలోకి వస్తే మూడు సిద్ధాంతాల గురించి మాత్రం చెప్పాను. అందులో మొదటిది రెండు రూపాయలకు కిలో బియ్యం, రెండవది మద్యపాన నిషేధం. మద్యపాన నిషేధాన్ని

అమలుచేస్తామన్నాం కాబట్టి అలా చేయడం మా ధర్మం, ఇది ప్రజలకిచ్చిన మాట. దీని వల్ల ఇంత ఆదాయం పోతుంది, అంతపోతోంది అని అనుకొనడానికి వీలులేదు. మేము ఆ విధంగా ప్రజలకు మాట ఇచ్చాం, ప్రజలు మాకు ఓట్లు ఇచ్చారు కాబట్టి ఏదిఏమైనా మద్యపాన నిషేధాన్ని అమలుచేయవలసిందే, లేకుంటే పరిపాలన చేయడానికి మాకు హక్కు లేదు. అందుకే వెంటనే దానిని అమలుచేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. అదే విధంగా గౌరవనీయులు మొరార్జీ దేశాయ్‌గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని విధిస్తే, మద్యపాన నిషేధంవల్ల ప్రభుత్వం కోల్పోయిన ఆదాయంలో 50 శాతం నిధిని కేంద్రంనుంచి ఇచ్చారు. ఆవిధంగా నేను వారికి ఉత్తరం కూడా వ్రాశాను: అయ్యా, ఇది మాకోసం కాదు, ఇది మా పార్టీ విధానం అని కాదు, ఇది పేద ప్రజలకోసం, పేద ప్రజలకు మేము ఇచ్చిన మాటను నిలబెట్టుకొంటున్నాం, ఇదివరకు మీరు ఇచ్చిన సాంప్రదాయం కూడా ఉంది, కోల్పోయిన ఆదాయంలో మీరు 50 శాతం ఇచ్చారు, ఇది సమాజం కోసం చేసిన పని కాబట్టి నూటికి నూరుపాళ్ళ ఇవ్వమని కూడా చెప్పాము. పోనీ నూటికి నూరు శాతం కాకపోయినా, గతంలో గుజరాత్‌కు ఇచ్చినట్టు మేము కోల్పోయే ఆదాయంలో 50 శాతం అయినా ఇవ్వండి, ఇదివరకు ఉన్న సంప్రదాయాన్ని గౌరవించండి, మీరే ఆంధ్రదేశాన్ని ముందుకు నడిపించండి అని చెప్పాం. మంచి పనులు మీరు చెప్పండి, మేము చేస్తాం, ముఖ్యమంత్రిగా నేను ఏదో పెద్ద అంతస్థులు కావాలని కోరడం లేదు, జాతి వికాసాన్ని కోరుతున్నాను, మీరు మాకు సహాయం చేయాలని వారిని అర్థించడం జరిగిందని కూడా మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. మరోసారి ఇప్పుడు వారికి ఉత్తరం వ్రాస్తాను, రేపు 30వ తేదీనాడు గాంధీ వర్ధంతి సందర్భంగా వారిని ఆహ్వానించాను. మీరు గౌరవంతో కూడిన వ్యక్తులు, మిమ్మల్ని గౌరవించడం, ఆహ్వానించడం మా ధర్మంగా భావించాము, కాబట్టి 30వ తారీఖున మీరు రండి అని వారిని ఆహ్వానించడం జరిగిందని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. ఎందుకంటే ఈ విషయాలు అందరికీ సంబంధించినవి. రెండు రుపాయలకు కిలో బియ్యం పథకం అందరిదీ, ఇందులో కుల, మత, వర్గ, వర్ణ భేదం ఏమీ లేదు. ఇది పేదవారికోసం, వారు భోంచేస్తారు. అలాగే మద్యపాన నిషేధం అందరూ అనుసరించవలసిన విధానం, ఇందులో రెండు అభిప్రాయాలకు తావులేదు, ఇది నూటికి నూరుపాళ్ళ సమాజానికి సంబంధించినటువంటిది కాదు, కాబట్టి మీరు మా ఆహ్వానాన్ని మన్నించండి, మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాని చెప్పడం జరిగింది. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత వారిని కోరడం జరిగింది, వారు వస్తానంటే తెలియచేస్తాను, నేను మాత్రం వారిని ఆహ్వానించడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇక ఎంతో ఆదాయాన్ని కోల్పోయి ఈ విధమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది కాబట్టి ఎవరైనా దీనిని ఉల్లంఘించినట్లయితే తీవ్రమైన శిక్ష విధించబడుతుందని మనవిచేస్తున్నాను. ఎందుకంటే ప్రజల హితవుకోసం మేము రెండు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయాం కాబట్టి ఎవరైనా ఈ విధానానికి ద్రోహం చేసినట్లయితే తీవ్రమైన శిక్షను అనుభవించవలసివుంటుంది. అధికారులు, ఉద్యోగులు దీనిని ఉల్లంఘిస్తే వారి ఉద్యోగాలు పోతాయి. సామాన్య మానవులు పూర్తి శిక్షను అనుభవించవలసి వుంటుందని కూడా మనవిచేస్తున్నాను.

ఇక రైతుల విషయానికివస్తే, అహర్నిసలు రెక్కలు ముక్కలు చేసుకొని దేశానికింత కూడుపెట్టే అన్నదాత రైతు. మనం ఎంత కోటీశ్వరులమైనా, ఎన్ని అంతస్థులు ఉన్నా, ఐశ్వర్యాలు ఉన్నా తినడానికి ఆహారం మీదే ఆధారపడాలి. రైతులు మనకు తిండిని సమకూరుస్తున్నారు కాబట్టి రైతుల సంక్షేమం కోసం పాటుపడవలసిన బాధ్యత ప్రభుత్వానిది. మేము ఎన్నికల సందర్భంలో మూడు మాటలు మాత్రం చెప్పాం. రైతులకు 8·50
సంక్షేమం కలిగిస్తామని, సంవత్సరానికి ఒక రైతుకు సాగుకు విద్యుచ్ఛక్తి ఒక హార్సు ఉ·
పవర్ రూ. 50 కే ఇస్తామని చెప్పాము. వారి సంవృద్ధి కోసం, సంక్షేమం కోసం 50 రూపాయలకే సప్లయి చేయడం జరుగుతుందని మరొక్కసారి నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా, కేవలం ఒక్క విద్యుచ్ఛక్తి వల్ల సంక్షేమం జరగదు. ప్రభుత్వ పరంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయవలసిన అవసరం వున్నది. అదే విధంగా మనకు ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులు వున్నాయి. బచావత్ అవార్డు ప్రకారం మనకు రెండు వేల సంవత్సరాలవరకు అవకాశం వున్నది. మన సంక్షేమ కార్యక్రమాలన్ని రెండువేల సంవత్సరంతోటే పూర్తి చేసుకోలేము. కాబట్టి, దీన్ని ఏవిధంగానైనాసరే, రెండువేల సంవత్సరంలోపల పూర్తి చేసుకోవలసి వున్నది. తెలుగు గంగ ఆరోజు 620 కోట్ల అంచనాతో ప్రారంభించాము. అది ఇప్పుడు 1960 కోట్లు అయింది. అదే, గాలేరు నగరికి 14 కోట్లు; హంద్రీ–నీవాకు 14 కోట్లు; అలాగే జూరాల, భీమా ఉన్నాయి, వంశధార వున్నది. ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపాము. బిజూపట్నాయక్‌తో ఒక అవగాహనకు వచ్చాము. రెండవ దశకు సంబంధించి సంతకాలు కూడా చేయడం జరిగింది. మనం నిర్మించుకోవాలి. దాని విషయం కూడా గుర్తించుకోవాలని మనవిచేస్తున్నాను. అదే విధంగా, పులిచింతల, ఎవరికీ నష్టం లేని ప్రాజెక్టు – వృధాగా నీరు సముద్రానికి పోయే దాన్ని అడ్డుకట్టవేసుకుని మిగిలిన ప్రాంతాలలో వాడుకుంటూ, క్రింద, కేవలం కృష్ణా డెల్టా, మిగిలిన గుంటూరు డెల్టాకు గాని నీరు వాడుకోవచ్చు. ఆ భావంతో వృధా పోయే దానికి కాకుండా పులిచింతల నిర్మాణానికి ఏర్పాట్లుచేయబడ్డాయి అని మీ అందరికి తెలుసు. ఇవన్ని కూడా నిర్మించుకోవడానికి రెండు వేల సంవత్సరం వరకు అవకాశం వున్నది. ఇప్పుడు ఏది మున్నది? 1989వ సంవత్సరంలో ఇంకో పార్టీ వారు అధికారంలోకి వచ్చారు. ఐదు సంవత్సరాలలో ఏమి చేశారని అడగడంలో తప్పు లేదు. మేము చేసింది చూడండి, మీరు చేసింది మాకు చెప్పండి. 5 సంవత్సరాల కాలం దాటిపోయింది. ఇప్పుడు నిండుగా 5 సంవత్సరాలు వున్నాయి. ఇన్ని ప్రాజెక్టులు పూర్తిచేసుకోవాలంటే ఎంత డబ్బు అవుతోందో దయచేసి ఆలోచించాలని సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రజలకు కూడా మనవి చేస్తున్నాను. ఇది ఇస్తాము, అది ఇస్తామని కాదు; ఎంత భారము వున్నది; ఇన్ని నిర్మించి తయారుచేసుకోవడానికి, వీటికి రూపకల్పన చేయడానికి ఎంత డబ్బు అవుతుందనేది దయచేసి ప్రజలు అవగాహన చేసుకోవలసి వున్నదని సవినయముగా వారికి మనవి చేస్తున్నాను. ఎస్.ఎల్.బి.సి. జంటనగరాలకు నీటి సప్లయి వున్నది. శ్రీశైలం విషయంలో గత ప్రభుత్వకాలంలో 18 టి.ఎం.సి.లు మాత్రమే వ్యవసాయానికి ఇస్తామని నిర్ణయం తీసుకున్నారు. అది కాదు, 30 టి.ఎం.సి.లు యిస్తున్నామని 1989కి ముందు దానికి రూపకల్పన కూడా చేయడం జరిగింది. నిన్న నిర్ణయించాము. ఎంతవరకు దీనిని ప్లాను

చేసుకోవడం జరిగింది? ఎస్.ఎల్.బి.సి. విషయంలో 30 టి.ఎం.సి.ల వాటర్ రైతాంగానికి ఇవ్వవలసిందే. అదే విధంగా, జంటనగరాలకు ప్రత్యేకంగా నీరు కల్పించవలసిందే. ఈ రెండు కూడా దానిలో ఆధారపడి వున్నాయి. అక్కంపల్లి రిజర్వాయరు మేము నిర్మించాలని శంకుస్థాపనకూడా చేయడం జరిగింది. కాబట్టి, ఏవిధంగానైనాసరే, తెలుగుదేశం ప్రభుత్వం ముందు అనుకున్న విధంగా జరగాలి. రైతులకు, ప్రజలకు అన్యాయం చేయడం మాత్రము ఏ విధంగా కూడా జరగదని మనవిచేస్తున్నాను. ఆ యొక్క విధానాన్ని 1989లో ఏది అయితే నిర్ణయించామో – ముందు అపోజిషన్ పార్టీ వారు అందరు కూడా ఆనాడు నిర్ణయించుకున్నాము. ఏ విధంగా, టన్నెల్ గురించి ఒప్పుకుని, లిఫ్టు ఇరిగేషన్ ద్వారా తాత్కాలికంగా నీరు సప్లయి చేయాలనుకున్నామో అదే విధంగా నిర్ణయించడం జరిగింది. ఆ నిర్ణయం మంచిది కాదనే భావంతో పాత నిర్ణయాన్ని అంగీకరించడం జరిగిందని అందరికి సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రతిపక్ష పార్టీలు అనుకున్నామనే విషయం సత్యదూరము అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు శ్రీశైలం గురించి ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్నారు సంతోషమే....

మిస్టర్ స్పీకర్:– విద్యాసాగరరావుగారూ లీడర్ ఆఫ్ ది హౌస్ యాజ్ ఆన్ హిజ్ లెగ్స్. ఆఫ్టర్ దట్ యు కెన్ ఆస్క్ ఫర్ క్లారిఫికేషన్.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రతిపక్షాలను సంప్రదించి నిర్ణయం తీసుకున్నామన్నారు. నాకు మైకు యివ్వకపోవడం ఏమిటి? అయాం నాట్ డిస్టర్బింగు ది హౌస్. ప్రతిపక్షాలతో నిర్ణయం తీసుకుని లిఫ్టు ఇరిగేషన్ అంటున్నారు, యిది వాస్తవము కాదు. అని అంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– తరువాత చెప్పండి, స్పీచ్ అయిన తరువాత....

(ఇంటరప్షన్స్)

(కాంగ్రెస్ సభ్యులు అంతా నిలబడిరి)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ టేక్ యువర్ సీట్స్...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీతో రిక్వెస్టు చేస్తున్నాను. మా హక్కులను కూడా మీరు కాపాడాలి కదా?....

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారి స్పీచ్ అయిన తరువాత మీరు అడిగిన దానికి సమాధానం చెబుతారు. కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాకు మైకు యివ్వకపోవడం ఏమిటి? మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్:- దిస్ ప్రొసీజర్ ఎడాప్టెడ్ ఎర్లియర్ ఆల్సో....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్, గత ప్రభుత్వంలో యిది నిర్ణయం అయి పోయింది. టన్నెల్ అన్నారు. టెండర్స్ కూడా పిలిచారు. యిప్పుడు లిఫ్టు అని ప్రతి పక్షంతో సంప్రదిందామంటె ఎట్లా సార్? సత్యదూరమైన సమాచారం....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, వారు లేకపోవచ్చు గాని, ప్రతిపక్షంలో ఉన్నాం మేము, కమ్యూనిస్టు పార్టీ వారు ఉన్నారు. ఆనాడు కాంగ్రెస్ పవర్‌లో వున్నది. టన్నెల్ అన్నారు. ఈలోపల కాలం వృథా కాకుండా లిఫ్టు ఇరిగేషన్ పెట్టవచ్చని అనుమతి యిచ్చారు యాజ్ చీఫ్ మినిస్టరుగా.... కాబట్టి దాని విషయంలో రికార్డు ఉన్నది; ఫైల్సు ఉన్నాయి; చూడవచ్చును; దయచేసి వారికి మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మమ్మల్ని గుర్తించలేదా సార్ మీరు?....

Mr. Speaker:- Definitely, I will recognise you. After the reply is over, you can ask for any clarification. Let the reply of the Hon'ble Chief Minister is over. Please resume your seats.

శ్రీ ఎన్.టి. రామారావు:- రెండవది, జంటనగరాలకు మంచినీరు యివ్వడం చాలా ముఖ్యమని గమనించడం జరిగింది. దాని విషయంలో శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని మీకు మనవిచేస్తున్నాను. అక్కంపల్లి రిజర్వాయరు ఎస్టిమేషన్ చేయడం జరిగింది. దాని విషయంలో వెంటనే కార్యక్రమాలు చేపట్టాలనే విధానం కూడా నిర్ణయించడం జరిగిందని మీకు మనవిచేస్తున్నాను. దాన్ని తిరిగి అంగీకరించడం జరిగిందని కూడా యీ సందర్భంగా తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, దీనిని డిస్కషన్‌కు ఎలౌచేయాలి.

మిస్టర్ స్పీకర్:- చీఫ్ మినిస్టరుగారు రిప్లయి ఇవ్వనీయండి, కూర్చోండి....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, through you I request and appeal all the floor leaders to kindly control their Members. Let us follow the procedure.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సెంట్రల్ గవర్నమెంట్‌నుంచి ఎప్రూవల్ కూడా వచ్చింది. ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తున్నారు.

1.00 ప. Mr. Speaker:- Kindly resume your seats and let the Chief Minister proceed with his reply.

Sri N.T. Rama Rao:- Please, let them hear me first. If they are having any doubt I will clarify afterwards. అధ్యక్షా, సభను గౌరవించాలి. మధ్యలో ఇలా అడ్డంకులు పెడుతూ వుంటే నేను సమాచారం చెప్పడం అనవసరమేమో. నా ఆవేశం, నా అభిప్రాయాలు నా ఆలోచనలు అన్నీ పోతే ఇక ఏమి చెప్పమంటారు? నేను చెప్పినదంతా నోటు చేసుకోమనండి. నేను చెప్పిన తరువాత అడగమనండి. అంతే కానీ ప్రతీ దానికి అడ్డువస్తూ వుంటే నేను చెప్పలేను. I am sorry for that. సభానాయకుడు చెప్పనక్కరలేదంటే మానివేస్తాను....

(Thumping of benches from Treasury Benches)

Mr. Speaker:- All of you, take your seats please. The Chief Minister will continue.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కృష్ణా వాటర్ గురించి మేము బ్లాక్‌మెయిల్ చేస్తున్నాం అన్నారు. ముఖ్యమంత్రిగారే బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this is not the way, these are unparliamentary activities by the Members. It is shame that they do not practice the Parliamentary procedure. Through you, Sir, I request Sri K. Vijaya Bhaskara Reddy, Leader of the Congress Legislative Party to control their Members. I request them to kindly co-operate with the House.

(Interruptions)

Mr. Speaker:- Whatever is spoken without my permission, will not go on records. Please resume your seat. I do not allow any Member to comment on anything. ముఖ్యమంత్రిగారూ, మాట్లాడండి.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, మా ప్రభుత్వం చేసిన విధానాలను మేము చెబుతున్నాము. తరువాత వారు ఇష్టం వచ్చిన మాట మాట్లాడవచ్చు. మా విధానాలు ఇవి. విద్యుచ్ఛక్తి విషయంలో కూడా చాలా ప్రాముఖ్యత వున్నది. ఈనాడు పారిశ్రామిక విధానంగా మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యుచ్ఛక్తి అభివృద్ధి చేసుకోవడం చాలా అవసరం. కాబట్టి రాష్ట్ర అభివృద్ధిని చాలా ముఖ్యంగా భావించడం జరిగిందని కూడా మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. ఈనాడు ఎంత డిమాండ్ వున్నది – పారిశ్రామికంగా మన రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నది విజ్ఞులు గమనించిన సత్యం. కాబట్టి ఏ విధంగా అయినా సరే త్వరితగతిలో మన రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణంగా అభివృద్ధి చేసుకోవడం అతి ముఖ్యమన్న విషయం ప్రభుత్వం భావించిందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఇదే విషయంలో ఒకటి మనవిచేస్తున్నాను. ఇప్పుడు అంతా కూడా అన్ని విధాల కూడా ప్రభుత్వమే నిర్ణయించాలి, ప్రభుత్వమే నిర్వహించాలి, ప్రభుత్వమే జరపాలంటే కూడా కష్టంగా వుంటుందని కూడా భావించడం జరిగింది. రాష్ట్రం అభివృద్ధి చెందానికి ప్రైవేటైజేషన్ కూడా ఒక మార్గమే. ప్రభుత్వం వ్యాపారరంగం కాదు. ప్రభుత్వం సంక్షేమ రంగం. కాబట్టి పూర్తిగా సంక్షేమానికి వినియోగపడడం, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడడం అనేది ధ్యేయంగా భావించడం జరిగిందని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వ విధానంలో రైతాంగానికి సంవత్సరానికి 50 రూపాయలకు ఒక హార్స్‌పవర్ విద్యుచ్ఛక్తి ఇస్తామని హామీ యివ్వడం మా బాధ్యత. సంక్షేమ కార్యక్రమాలన్నిటిని కూడా అమలుచేయడానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. ఏవయితే ప్రజా సంక్షేమానికి కార్యక్రమాలు ప్రభుత్వం ఉద్దేశించినదో వాటన్నిటిని ప్రభుత్వమే నిర్వహిస్తుంది. ఎవ్వరికి కూడా యివ్వడం జరగదు. ఏ విధమైన అవకతవకలు కానీ, మోసాలు కానీ జరిగితే అంగీకరించము అని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా ప్రజారంగ సంస్థల విషయంలో అందరికి తెలిసిన విషయమే. కార్పొరేషన్‌లు ఎన్ని వున్నాయి, ఎన్ని లాభసాటిగా నడుస్తున్నాయి. కేవలం ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు ఎం.డి.లుగా వున్నా కూడా మన ఇష్టం వచ్చిన వాళ్లను ఛైర్మన్‌లుగా ఏర్పాటుచేసుకుంటున్నాము. ఆ రంగాలు ఎన్ని నష్టాలలో వున్నవి మనందరికి తెలుసు. ప్రభుత్వం అన్నది వ్యాపార సంస్థ కాదు. కేవలం సేవా సంస్థ అన్న భావంతోనే ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్న పబ్లిక్ సెక్టార్స్‌ను పూర్తిగా ప్రజలకు అప్పగించాలి. ప్రజలే నిర్వహించేటట్లు, చక్కగా రాష్ట్రాభివృద్ధి జరిగేటట్లు చూడాలన్నది ప్రభుత్వ ధ్యేయమని మీకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

రాష్ట్రాభివృద్ధి జరగడానికి రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించుకోవడం చాలా అవసరం. ఈనాడు రోడ్ల పరిస్థితి మనం చూస్తున్నాం. రోడ్లు ఏ విధంగా కూడా చక్కగా, అనువుగా ప్రయాణం చేయడానికి వీలుగా లేని స్థితిలో వున్నాయి. బ్రిడ్జెస్ దగ్గర ప్రమాదం జరిగితే అక్కడ ఆ బ్రిడ్జెస్ పరిస్థితి చూస్తే బ్రిడ్జెస్ వాసాలు, బొంగుల ఆధారంలో వున్నాయి. అది ఎంత హీనమైనదో ఆలోచించాలి. మనకు తగిన విధంగా ఈ రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించుకోవడం చాలా అవసరం. ఏ విధంగా అయినా మన రాష్ట్ర అభివృద్ధి కావాలంటే,

వ్యాపారాత్మకంగా మనం అభివృద్ధి చెందాలంటే వీటి విషయం ఒకే ధ్యేయంగా ఆలోచించాలనేదే ప్రభుత్వ విధానంగా నేను మీకు మనవిచేస్తున్నాను. వీటన్నిటికి కూడా ప్రభుత్వం డబ్బు పెడుతుందా అంటే డబ్బు పెట్టడం కాదు, నిర్మించడం, నిర్మాణాత్మకంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడం మా ధ్యేయం, ఈనాడు సామాన్యమైన రైతులు కానీ, సామాన్యమైన మానవుడు కానీ, సైకిల్ మీద వెళ్ళే వాళ్ళు కానీ, రిక్షా మీద వెళ్ళే వాళ్ళు కానీ రోడ్ల మీద ప్రయాణం చేస్తున్నారు. వసతులు అనుభవిస్తున్నారు. అభివృద్ధికర దేశాలన్నీ కూడా టోల్ టాక్స్ కడుతున్నాయి. దీనిలో తప్పు లేదు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే ఆ వసతులు వాడు కుంటున్న వాళ్ళందరు కూడా ఈ విషయాలలో నిర్మాణాత్మకంగా సహాయపడడం, భాగస్వా మ్యులు కావడం ధ్యేయమని నేను మీకు సవినయంగా మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా హైదరాబాద్ నగరాన్ని మెగా సిటీగా చేయాలని కూడా నిర్ణయించడం జరిగిందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. హైదరాబాద్ ప్రాశస్త్యం అందరికి తెలుసు. గత ప్రభుత్వ కాలంలో అభివృద్ధి చెందిందో లేదో తరువాత చూద్దాము. ఈనాడు దాని స్థల ప్రాముఖ్యత ఎంత వున్నదో దానినిబట్టి మనం ఏ విధంగా అభివృద్ధి పరచాలి అనేది గమనించాలి. సరైన సౌకర్యాలు – విద్యుచ్ఛక్తి కానీ, వాటర్ కానీ, మిగతా విషయాలలో కానీ వసతులు కల్పిస్తే ఎంత మంది వ్యాపారస్థులు రావడానికి సిద్ధంగా వున్నారో అందరికి తెలుసు. ఎంతోమంది మేము వస్తాము, మేము వస్తాము అని అడుగు తున్నది కూడా నాకు తెలుసు. కాబట్టి పట్టణ అభివృద్ధి కోసం దీనిని మెగాసిటీ చేయడం మంచిదని భావించడం జరిగిందని సవినయంగా మనవిచేస్తున్నాను. అతి త్వరలోనే దీని విషయంలో కూడా సరైన నిర్ణయం తీసుకుని సమగ్రంగా నిర్మాణం చేయడం జరుగు తుందని కూడా సవినయంగా తెలియచేస్తున్నాను. ఇదే విషయంలో చుట్టూ ఉన్న మునిసి పాలిటీలను సమీకరించి, ఒకే పట్టణంగా చేసి, ఎంతో ప్రాముఖ్యత గత పట్టణంగా దీనిని అభివృద్ధి చెయ్యాలనేది ప్రభుత్వ సిద్ధాంతంగా, ప్రభుత్వ ధ్యేయంగా, నమ్మకంగా సవినయంగా మనవిచేస్తున్నాను. హుస్సేన్‌సాగర్ అభివృద్ధి ఏ విధంగా ఉంది, ఎట్లా మొదలు పెట్టాము, ఈనాడు ఎట్లా ఉంది అన్నది దయచేసి చూసిన వారికెవరికయినా తెలు స్తుంది. హుస్సేన్‌సాగర్ ఎట్లా పాడుపెట్టబడిందో మీకు తెలుసు. కాబట్టి దానిని పునః నిర్మించాలి, దానికి శోభాయమానం రావాలంటే. హుస్సేన్‌సాగర్ ఎంతో ప్రాముఖ్యత గల జలపాతంగా గమనించాలని సవినయంగా మనవిచేస్తున్నాను. అదే విధంగా ప్రజలు ఆశించే విధంగా మనకు గౌరవం సంతరించే విధంగా తయారుచేయడమే ధ్యేయంగా మనవి చేస్తున్నాను. ఇదివరకు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో కార్యక్రమాలు రూపొందించింది. కానీ ఇంతవరకూ ఏమీ చెయ్యలేదు. అట్లాగే పాడు పెట్టబడింది అని మరొకసారి సవినయంగా మనవిచేస్తున్నాను. బుద్ధవిగ్రహం సరిగ్గా ఆవిష్కరించబడలేదు, ఎలక్ట్రిఫికేషన్ జరగలేదు. మ్యూజికల్ ఫౌంటెన్ పెట్టాలని అనుకున్నాము. అదీ జరగలేదు. అభివృద్ధి చెయ్యాలి. సంస్కరించాలి. పిల్లలందరూ రావడానికి అమ్యూజ్‌మెంట్ పార్క్ నిర్మించాలి. అందరూ సాయంకాలం ఆనందంగా కాలక్షేపం చేసే విధంగా అవకాశం కల్పించాలి. ఆ విధంగా చెయ్యడానికి తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా సిద్ధమయిందని

సవినయంగా మనవిచేస్తున్నాను. మన సామాజిక జీవితానికి, నాగరికతకు, అభ్యున్నతికి, మన వికాసానికి విద్య ఎంత ముఖ్యమో మీకు తెలిసిందే. కాబట్టి ఈ విద్య ఏ విధంగా ఉందో మేము గుర్తుచేసుకున్నాము. ఏ విధంగా ఉందంటే సుమారు 37 శాతం ప్రజలు మాత్రమే విద్యాధికులుగా ఉన్నారు. మిగతా వాళ్ళకు విద్య రావడం లేదు అంటే ఏ విధంగా సమాజం ఉందో, ఏ విధంగా మెరుగు చేయాలో అనేది ఒక్కసారి ఆలోచించాలని సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రాథమిక విద్య – 10వ తరగతి వరకూ పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ప్రభుత్వమే తప్పనిసరిగా బాధ్యత తీసుకోవాలి. ధానికి అవసరమైన కార్యక్రమం చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బిడ్డల సంక్షేమం చూడాలి, వారు చక్కగా మేము స్కూల్‌కి వెళ్ళాలనే భావన వారికి వచ్చేలా చెయ్యాలి. 6, 7 తరగతులలో ఏ విధంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనేది వారు గుర్తించాలి. ఏ విధంగా తగిన పౌరులుగా గుర్తించబడాలి అనేది ఉండాలి. అందుకు తగిన విజ్ఞానాన్ని వారికి ప్రసాదించాలి. అట్లాగే 8, 9, 10వ తరగతులలో వృత్తి విద్యను నేర్పాలి. కనీసం ఆ విద్యతో బ్రతకడానికి కావలసిన అవకాశాన్ని వారికి కల్పించాలి. ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వం శ్రద్ధవహిస్తుంది. ప్రాథమిక విద్య వరకూ పిల్లలను ఎడ్యుకేట్ చెయ్యడానికి ప్రభుత్వం బాధ్యతవహిస్తుంది. త్వరితగతిన దీని విషయంలో ఒక కార్యక్రమాన్ని నిర్దేశిస్తాము. పిల్లలందరూ కూడా చదువుకోడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఉన్నత విద్య విషయంలో మన రాష్ట్రంలో, మన సమాజంలో ఎట్లా జరుగుతోందో తెలిసిందే. విద్య వ్యాపారంగా తయారయింది. ఈ రోజు కేవలం ప్రయివేటు కాలేజీలు చాలా వచ్చాయి. అందరూ కూడా బాగా విద్య నేర్పుతున్నారనే భావన ప్రజలందరి మనసులలో ఉంది. మనలో కాదు. మనం మాత్రం కేవలం ఈ అసెంబ్లీలో కూర్చుని మాట్లాడవద్దు. ప్రపంచాన్ని ఒక్కసారి చూడాలి. ప్రయివేటు కాలేజీల ద్వారా అందరూ కూడా విద్యను అభ్యసించగలుగుతున్నారు. ఎందుకు ఆ విధంగా చేస్తున్నారు? ఏ విధంగా మన ప్రభుత్వరంగ సంస్థలు సరైన విధంగా ఎదగలేక పోతున్నాయి? ఈ విషయం అందరూ ఆలోచించాలి. అందుకే గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కోఆపరేటివ్ కాలేజీలు పెట్టాలని నిర్ణయించాము. తల్లిదండ్రులకు పూర్తిగా అవకాశం ఇవ్వాలి. వారే తమ బిడ్డలను సరిచేసుకోవాలి. గతంలో తప్పు జరిగింది. ఈ కోఆపరేటివ్ కాలేజెస్ కుటుంబ కాలేజీలు కావు. రియల్ కాలేజెస్. స్టూడెంట్స్ ఎవరయితే చదువుకుంటారో, వారి తల్లిదండ్రులే ఆ కాలేజీలలో మెంబర్స్‌గా ఉండి, తగిన విధంగా శిక్షణ ఇచ్చే విధంగా వారికే అప్పగించాలనేది విధానం. కాలేజీ విద్యార్థుల తల్లిదండ్రులకు మనం తప్పనిసరిగా బాధ్యతనప్పగించాలి. ఆ విధంగా ఉండాలనేది ప్రభుత్వం యొక్క అవగాహన, కానీ కేవలం ఎవరో గుత్తాధికారులకు ఇచ్చి, వాళ్ళెవరో నిర్వహించి, విద్యను నాశనం చేసే విధంగా ప్రవర్తించడానికి వీలుపడదు, పడరాదు అనేది మా నిర్ణయంగా మీకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఆ విద్యలో కూడా మన ఎస్.సి. ఎస్.టి., బి.సి., ఇ.బి.సి.లకు తగిన విధంగా అవకాశం ఇవ్వబడుతుంది. రిజర్వేషన్స్ మామూలుగా ఇవ్వాల్సిందే. వారికి రక్షణ ఇవ్వాలి. వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి, పూర్తిగా వారికి

అవకాశం ఇచ్చి, వారికి కూడా సరైన భవిష్యత్తు నిర్ణయించే విధానం వారికి ఇవ్వబడుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను.

ఇక ఆరోగ్యానికి వస్తే, ఉన్న స్థితి ఏమీ బాగాలేదన్నది అందరికీ తెలిసిందే. పట్టణాలలోకానీ, ఎక్కడయినా కానీ ప్రభుత్వ వైద్యశాలలు ఏ విధంగా పనిచేస్తున్నాయో తెలుసు. ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం మండల పరిధిలో పటిష్టమైన ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేసి పల్లె పల్లెకీ సంచార వైద్యశాలలు కల్పించాలనే ఆలోచన ఉంది. అదే విధంగా పట్టణాలలో తగిన విధంగా మంచి అంతస్థులో ఇక్కడ గల వైద్యశాలలను అభివృద్ధి చెయ్యాలని నిర్ణయం తీసుకుంటుందని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. 'నిమ్స్', స్విమ్స్' అనే రెండు వైద్యశాలలను ఏర్పాటుచేశాము. విజయవాడలో 'విమ్స్' – విజయవాడ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ ఏర్పాటు చెయ్యాలని చూస్తున్నాము. పూర్తిగా ఆధునీకరణతో కూడిన వైద్య విధానాన్ని ప్రజలకు ఇవ్వాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నాము. మూడు ప్రాంతాలలో మూడు ముఖ్యమైన వైద్యశాలలు ఉండాలని, సరైన వైద్య ప్రదానం జరగాలనే ఆలోచనతో ప్రభుత్వం ఈ ఆలోచన చేసింది.

శాంతి భద్రతలు: శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి ఆలోచిస్తే – శాంతియుత మానవ సమాజం ఉందా లేదా అన్నది మనం చూస్తున్నాము. మన కళ్ళ ముందే జరుగుతోంది. సరైన అధికారం, పటిష్టమైన విధానం లేక, ఎంతమంది ఏ విధంగా బాధపడుతున్నారో, అంతమంది ఎన్ని బాధలకు లోనవుతున్నారో మనం నిత్యం గమనించే విషయాలని మనవిచేస్తున్నాను. పూర్తిగా రక్షణ ఇస్తామని అందరికీ హామీ ఇస్తున్నాను. ప్రభుత్వం తప్పకుండా తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎంత పెద్దవారయినా సరే న్యాయస్థానం నుంచి కానీ న్యాయ విధానం నుంచి కానీ, ఈ శిక్ష నుంచి తప్పించుకోలేదని సవినయంగా మనవిచేస్తున్నాను.

మైనారిటీల సమస్యల విషయంలో పూర్తిగా ప్రభుత్వం బాధ్యతవహిస్తుంది. ముందే మనవిచేశాను. ఎన్నోసార్లు చెప్పాను. 'మీరు మా తమ్ముళ్ళు, అన్నదమ్ములం అందరం కూడా. ఒక ఉద్యానవనంలో పిట్టలుగా వున్నాం. సారే జహాసె అచ్ఛా, హిందూ సితా హమారా, హం బుల్ బులే హై ఇస్‌కే'. ఇదే విధానంలో మిమ్మల్ని అందరినీ చూడడం జరుగుతుంది. భేదభావంతో చూడడం జరగదు అని సవినయంగా మనవిచేస్తున్నాను. తెలుగుదేశ ప్రభుత్వ కాలంలో ఏం చేశామో మీకు తెలుసు. ప్రత్యేకంగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటుచేసింది మేము. వక్ఫ్ స్థలాల విషయంలో సరైన వివరాలు సేకరించి 25 లక్షలు ప్రభుత్వం అంగీకరించి, ఏర్పాటుచేసిందని మీకు తెలుసు. అదే విధంగా 20 లక్షల రూపాయలు ప్రత్యేకంగా అక్కడ గల పాత కట్టడాల మరమ్మత్తు కోసం ఏర్పాటుచేయడం జరిగింది. అన్ని విషయాలలోనూ మీకు పరిరక్షణ చేయడం జరుగుతుందని, అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములను చెయ్యడం జరుగుతుందని ముస్లిం సోదరులకు మనవిచేస్తున్నాను. మత కలహాలు-ఏ-మాత్రం రాకుండా చూడాలని ప్రభుత్వ నిర్ణయం, ప్రభుత్వ విధానం,

ప్రభుత్వ ధ్యేయం. అదే పద్ధతిలో ప్రజలు ప్రశాంత జీవనం చెయ్యాలి. వారు ఆనంద ఉండాలి. ఏ విధమైన కుల, మత విద్వేషాలకులోను కాకుండా, మానవతా సమాజాన్ని సృష్టించాలని సవినయంగా మనవిచేస్తున్నాను. అదే మా లక్ష్యం. ముఖ్యంగా రాయలసీమ విషయంలో కూడా ప్రభుత్వ విధానాన్ని ప్రస్తావిస్తున్నాను. ముఠా కక్షలను నివారించాలి. బాంబులు, మారణాయుధాలను దూరం చెయ్యాలి. దానికోసం పూర్తిగా అక్కడ గల విధానాన్ని మరచి, సరైన శాంతియుతమైన జీవనంలో విద్య ప్రదానం చెయ్యడం జరగాలి. వారు వెనుకబడి వున్నారు. 'ఇది మంచిది కాదు, సోదర భావంతో ఉండాలి, సమాజాన్ని అభివృద్ధి చెయ్యాలి. అనే పద్ధతిలో ముందుకు నడవాలనే భావంతో విద్యను ఎవరయితే వెనుకబడి వున్నారో, వారికి ప్రసాదించాలని నిర్ణయించడం జరిగిందని' నేను సవినయంగా మనవిచేస్తున్నాను. రెండు రెసిడెన్షియల్ కళాశాలలను ఒక్కొక్క దానిలో 2 వేల మంది పిల్లలకు తక్కువ లేకుండా పెడతాము. ఒకటి కర్నూలులో, మరొకటి అనంతపూర్‌లో ఏర్పాటు చెయ్యాలనే ఆలోచన కూడా ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను. శాంతియుత మైన సమాజాన్ని సృష్టించుకోవాలనే పద్ధతిలో బ్రతకాలి. మనకు వచ్చిన స్వాతంత్ర్యానికి సరైన అర్థం చెప్పగలిగి ఉండాలనే విధంగా ప్రజలు జ్ఞానవంతులు కావాలి. అది పిల్లల నుంచి ఆవిర్భవించాలనే పద్ధతిలో రెండు రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించింది. సమాజంలో విజ్ఞతతో కూడినటువంటి ఆదర్శ విధానాన్ని సృష్టించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని సవినయంగా మనవిచేస్తున్నాను.

తెలంగాణాలో తెలంగాణా సోదరులకు మీద్వారా తెలియచేస్తున్నాను – అక్కడ భూసంస్కరణలు కావాలి. ఇదివరకు గల పెద్ద కామందులు దూరంగా వెళ్ళారు కానీ వారు భూములను ప్రజలకు పంచిపెట్టలేదు. ఎన్నో మూవ్‌మెంట్స్‌ను చూస్తున్నాము. సంచల నాత్మకమైన విధానాలు చూస్తున్నాము. వాటిని అన్నిటినీ అరికట్టాలి అంటే సరైన విధంగా భూ సంస్కరణలు అమలుచెయ్యాలి. ఎవరి వద్ద మిగులు భూములున్నాయో, వాటిని తీసుకుని పేదలకు పంచే ప్రయత్నం చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని సవినయంగా మనవిచేస్తున్నాను.

నిరుద్యోగ యువకులకు పని కల్పించాలి. పని అంటే కాంట్రాక్టర్ల చేతికి మన రాష్ట్రాన్ని పెట్టకుండా, ఎవరయితే నిరుద్యోగ యువకులున్నారో వారికి పని ఇవ్వండి. పని ఇచ్చి ఆదరువు ఇవ్వాలనే వారు కోరేది. ఎట్లాగైనా మనిషిగా బ్రతకాలని వారనుకుంటున్నారు కనుక పటిష్టమైన జీవన విధానాన్ని కల్పించడంలో కూడా ప్రభుత్వ విధానమని సవినయంగా మనవిచేస్తున్నాను. పని చేసి, హాయిగా మానవత్వంతో బ్రతకుండనేదే ప్రభుత్వ విధానం, ఆ విధంగా కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరముందని ప్రభుత్వం గ్రహించిందని సవినయంగా మనవిచేస్తున్నాను. బంజరు భూముల విషయంలో వాటిని వెంటనే ప్రజలకు 9·20
పంచాలి. బంజరు భూములు వుంటే ప్రయోజనం లేదు. ఇవాళ మనం తిండి కావాలని అను ఉ·
కుంటున్నాము. బంజరు భూములు ఏ మాత్రం సాగులోకి రాకుండా అలాగే నిరుపయోగంగా వున్నాయి. కాబట్టి వాటన్నిటిని కూడా సరైన పద్ధతిలో ప్రజలకందరికి పంచిపెట్టడం, అవి

సాగు అయ్యేటట్లు చూడడం వలన సంవృద్ధివంతమైన ఆహార సంక్షేమం మనందరికి కలగడమే ధ్యేయంగా ప్రభుత్వం భావించిందని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. అక్రమ మార్గాలపై తీవ్రమైన చర్యతీసుకోవడం జరుగుతుంది. అమాయకంగా వున్న వారి భూములను అధీనం చేసుకోవడం జరిగిందని కూడా నాకు వార్తలు వస్తున్నాము. ఇప్పటినుంచే కాదు, ఎప్పటినుంచో వున్నాయి. దాని విషయంలో కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను. 40 రోజుల గడువు. ఈ రోజు నుంచి 40 రోజుల లోపల ఎవరి దగ్గరయితే అక్రమంగా అధీనపరచుకున్న భూములు వుంటాయో వారు తెలియపరచినట్లయితే 75 శాతం ఇవాళ వుండే వేల్యూ ఇస్తే వారికే ఆ భూములు ఇవ్వబడ తాయి. లేని పద్ధతిలో ఆ భూములను అధీనం చేసుకుని మరల పేదవారికి పంచడం జరుగు తుందని కూడా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

దేవాలయ భూములు కూడా వున్నాయి. అడిగే వారు లేరు కదా అని ఎవరయితే కామందులు పెద్దవారుగా వున్నారో, వారు తమ శక్తినంతా ఉపయోగించుకొని భూములను స్వాధీనం చేసుకొని బ్రతుకుతున్నారు. వారికి కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. అదే విధంగా పేద రైతులకు కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. మీ భూములను ఖాళీ చేయండని నేను అడగడం లేదు. ఆక్రమించుకున్న భూమి విలువలో 75 శాతం, రైతుల ఆధీనంలో గనుక వున్నట్లయితే, పట్టణ భూములైతే మూల్యం: ఒకేసారి యివ్వాలి. రైతులు అయితే మూడు దఫాలుగా యివ్వవచ్చును. ఆ భూములు వారికే యివ్వబడతాయి. వారే సేద్యం చేసుకోవచ్చు. కాబట్టి ఈ విషయాలను పూర్తిగా గమనించి మన రాష్ట్రాభ్యు దయానికి, రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నాను. ఈ యొక్క అవినీతితో కూడిన విధానాలు మంచివి కావు. ఆ భూములు స్వంతంగా మీకే యివ్వబడతాయి. మీరు దయతో ముందుకురండి. (రైతులను ఉద్దేశించి). మీ దగ్గర ఏవయితే భూములు వున్నాయో వాటిని గురించి చెప్పండి. అవి మీకే వశపరచబడతాయని కూడా నేను సవినయంగా మనవి చేస్తున్నాను. మీరే స్వయంగా వెల్లడించాలి. ఆ నీతికి, నియమానికి మన ప్రజలందరు బద్ధులు కావాలి. వారిని కూడా గౌరవించడం జరుగుతుంది. వారిని ఏ విధంగానూ బాధ పెట్టడం జరగదని, ఈ సభా ముఖంగా హామీ ఇస్తున్నాను.

అధ్యక్షా, స్థానిక ఎన్నికల విషయం తీసుకుందాము. జిల్లా ప్రజాపరిషత్తులు కానీ, లేకపోతే మునిసిపాలిటీలు కానీ, మండలాలు కానీ, పంచాయతీలు కాని యివన్నీ కూడా మార్చి నెలాఖరులోగా ఎన్నికలు ముగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న విషయం తమకందరికి తెలుసు. ఎందుకంటే అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయవలసినవి వున్నాయి. ఒక ఎన్నికలలోనే మన జీవితం అంతా వెచ్చిస్తే, మన కృషి అంతా కూడా ఈ రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించలేమేమో అనే భయంతో ఈ ఎన్నికలు కూడా త్వరగానే ముగించాలనేది ప్రభుత్వ ఆలోచనలో వుందని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. అందరినీ అభ్యర్థిస్తున్నాను. మీరంతా నా వాళ్ళు, నా అన్నలు, నా తమ్ముళ్ళు, నా సహోదరులు-- నాతోబాటుగా ఈ అసెంబ్లీలో కూర్చున్నారు. మన బాధ్యత ఏమిటి?

సమాజాన్ని ఏ విధంగా అయినా సరే అభివృద్ధి పరచాలి. ముందుకు తీసుకువెళ్ళాలి. మంచి ఆలోచనలు – అంటే యివే మంచివి కాదు. ఎందుకంటే కాలం నా దృష్టిలో వున్నది కాబట్టి త్వరగా ముఖ్యమైన విషయాలు నాలుగు చెప్పాలని చెబుతున్నాను. ఇలా చెబుతూపోతే ఒక రోజు, రెండు రోజులు, మూడు రోజులు చెప్పవలసి వుంటుంది. కాబట్టి వారి విజ్ఞతకు, ఆలోచనలకు కొన్ని విషయాలను వదలిపెడుతున్నాను. మంచి చేయడం వలన తెలుగుదేశం ఈనాడు ప్రభుత్వంలోకి వచ్చింది కాబట్టి మాదే బాధ్యత అంతా అని కూడా కాకుండా వారి బాధ్యత కూడా వున్నది. అందరు మంచి ఆలోచనలు ఇవ్వండి. మంచి విధానంలో ముందుకు నడవండి. పేద వారిని కనికరంతో చూడండి. పేద వారు ఏ విధంగా తిండిలేక చస్తున్నారో, బాధపడుతున్నారో ఒక్కసారి గమనించండి. మన కళ్ళ ముందు ఎంతమంది అన్యాయంతో బ్రతుకుతున్నారో, ఎంత మంది సమాజంలో, సమాజాన్ని దోచుకుంటున్నారో ఒక్కసారి దృష్టిని సారించండని అందరికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ బాధ్యత నా ఒక్కడిది కాదు. నేను ముఖ్యమంత్రిని కావచ్చు. But, I am not taking the whole responsibility. I am seeking the cooperation of all of you. అందరి సహకారాన్ని అడుగుతున్నాను. మన వారికి మంచి జరగనియ్యండి. దానివల్ల ఈ ప్రభుత్వానికికానీ, ప్రజాస్వామ్యానికి కానీ, ఈ యొక్క విధానానికి కానీ, ఈ యొక్క శాసన సభకు కానీ గౌరవం ఇద్దాము మనందరం. అదే ధ్యేయంతో అందరూ, మీరందరూ సహకరించాలని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు మాకు బాధ్యతను ప్రజలు యిచ్చినప్పటికి కూడా, సహకారం మీరు కూడా యివ్వాలి. ప్రతి రోజు మీతో నేను భేధభావం పెట్టుకొనేది లేదు. మీరు కూడా ముందుకు నడిపించాలి. మనందరం ఒకే మార్గంలో వెళ్ళాలి. మేము చేసే పనులు మీకు చెప్పాను. అది ఎవరో ఒక వ్యక్తి కోసం కాదు. పూర్తిగా సమాజం కోసం, మన గౌరవం కోసం, మన రాష్ట్రాభివృద్ధి కోసం యింకా ఏమయినా వుంటే చెప్పండి. ఇదిగో, ఈ విధంగా చేయండి, మనందరం కూడా మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెడతామని చెప్పి మమ్ముల్ని ముందుకు నడిపించాలి. మీకు కూడా అదే గౌరవం యిస్తామని అందరికి నేను సవినయంగా మనవిచేస్తున్నాను. I am not treating you as opposition Members. I am treating you as my own Members of the Assembly. ఈ ప్రజాస్వామ్య విధానంలో మీరు నాకు స్నేహితులుగా, బంధువులుగా, తమ్ముళ్ళుగా నేను భావిస్తున్నాను. కాబట్టి ఈ యొక్క ప్రభుత్వ విజయానికి మీరు కూడా సహాయపడాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాను. ఈనాడు ప్రభుత్వ విధానాన్ని స్థూలంగా మీకు చెప్పాను. ఏ విధంగా కూడా ప్రభుత్వం ప్రజలకు ద్రోహం చేయకుండా పేద వారిని ఉద్ధరించడానికి, పేదరికాన్ని నిర్మూలించడానికి పూర్తిగా ప్రయత్నం చేయడానికి అంకితమైనదని సవినయంగా మనవిచేస్తున్నాను. ఈనాడు మా ప్రభుత్వ విధానాలను గురించి చెప్పే అవకాశం కల్పించారు. చాలా సంతోషం. ప్రజలకు ఏ మాటలైతే చెప్పామో, ఏ హామీలైతే ఇచ్చామో, ఆ హామీల ప్రకారమే నేను చెప్పాను. అంతకుమించి ఏమయినా వుంటే మీరు చెప్పండి. తప్పకుండా ప్రభుత్వం అందరిదే. మీరు కూడా ప్రజాస్వామ్య

విధానంలో ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు కాబట్టి మీకు కూడా గౌరవం కల్పించడం నా బాధ్యతగా నేను మనవిచేస్తున్నాను.. ఈ విధానంలో మనకు, మన శాసనసభకు గౌరవం తీసుకురావలసిందిగా ప్రతి వారికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ యొక్క ప్రభుత్వ విధానాలు సరి అయిన పద్ధతిలో ముందుకు నడిపించాలని నేను ముఖ్యమంత్రిగా మిమ్ములను కోరుకుంటున్నాను. ఈనాడు నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులనుండి హర్షధ్వనాలు)

9.30 ఉ. మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్స్.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సహకారం అడిగారు. ఇస్తామని చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్:- రెండు, మూడు వాక్యాలతో ముగించండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):- ముఖ్యమంత్రిగారు, తెలుగుదేశం సభ్యులే కాకుండా ఇక్కడ కూర్చున్నవారందరూ సోదరులే అన్నందుకు వారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా వారు మా సహకారాన్ని అడిగారు. మేము ఒకటే మీద్వారా వారికి మనవిచేసేది. పేద ప్రజలకు, అట్టడుగున గల హరిజన, గిరిజన, బలహీనవర్గాలకు, కార్మికులకు, అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్‌కు సంబంధించి మంచి కార్యక్రమాలను తీసుకుంటే మేమంతా అభినందిస్తాము. గత ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు – 5 సంవత్సరాల గ్యాప్ ఉంది కనుక ప్రతిపక్ష పార్టీలను పిలిచి, మాట్లాడి, మేము ఏ కార్యక్రమాలను తీసుకున్నామో అవన్నీ, విని, ఆ తరువాత నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని వారికి మనవిచేస్తున్నాను. రెండు రూపాయలకు కిలో బియ్యం గురించి చెప్పారు. పేద ప్రజలకు ఇస్తామంటున్నారు. సంతోషమే. నేను మీద్వారా మనవిచేసేది, ఎలక్షన్స్ కంటే ముందు ప్రతి పార్టీవారు వారి వారి మేనిఫెస్టోలను ప్రకటించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని అన్నారు. అప్పటికే రూ. 3.50 కిలో ఉంటే అదనంగా రూ. 1.50 తగ్గించడం జరిగింది. రూ. 3.50 ప్రకారం ఇస్తే రూ. 632 కోట్లు దానిమీద సబ్సిడీ అయ్యేది. అటువంటి సమయంలో ఎలక్షన్స్‌లో తెలుగుదేశం పార్టీ తరఫున ఒక మేనిఫెస్టో ఇచ్చారు. రూ. 2 కి కిలో బియ్యం ఇస్తామన్నారు.. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తామన్నారు. కరెంటుకు స్లాబ్ రేటు రూ. 50 ప్రకారం రైతులకు ఇస్తామన్నారు. జనతా బట్టలు, ధోవతులు ఇస్తామని చెప్పారు. మా పార్టీ తరఫున మేము కూడా చెప్పాము. మా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రిగారు, మా పి.సి.సి. అధ్యక్షులు మేనిఫెస్టోని విడుదల చేశాము. 10 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని అన్నాము. దాని లెక్క రూ. 320 కోట్లు. ఆ నిర్ణయం మీద వేరే వేరే వాగ్దానాలు కూడా చెయ్యడం జరిగింది. మేము బి.జె.పి., సి.పి.ఐ., సి.పి.ఎం., ఎం.ఐ.ఎం. అందరూ కూడా

వారి వారి మేనిఫెస్టోలు విడుదల చేయడం జరిగింది· నేను మనవిచేసేది ముఖ్యమంత్రిగారు మేనిఫెస్టోలో ఎటువంటి పన్నులు వెయ్యకుండా రూ· 2 కిలో బియ్యం పథకం అమలు చేస్తామన్నారు· ప్రయివేటైజేషన్‌ను విమర్శించారు· అవన్నీ ప్రజలు నమ్మారు· డెవలప్‌మెంట్‌ను అపము అని చెప్పారు· ప్రజలు నమ్మి, వోట్లు వేసి, తెలుగుదేశం పార్టీని గెలిపించారు·

మిస్టర్ స్పీకర్:– క్లారిఫికేషన్ అడగండి·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అదే చెబుతున్నాను· తెలుగుదేశం పార్టీ వారు గెలిచారు· రూ· 2 కి కిలో బియ్యం ఇస్తాం, కరెంటు రూ· 50 స్లాబ్ రేటుకి ఇస్తాము, మద్యపాన నిషేధం చేస్తాము – వీటన్నిటికీ రూ· 3000 కోట్లు అవుతుందని అని ముఖ్యమంత్రిగారు చెప్పరు· విజయ భాస్కరరెడ్డిగారు కానీ కమాలుద్దీన్‌గారు గానీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఉంటే, రూ· 3,000 కోట్లు ఎక్కడనుంచి తెస్తారు? సత్యహరిశ్చంద్రుడిలా ఎక్కడ నుంచి తెస్తారు అని మనవిచేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· విద్యాధరరావు:– బుర్ర కూడా లేదు·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– "బుర్ర నాకు లేదో, నీకు లేదో చెబుతాను"·

(ఇంటరప్షన్స్)

గౌరవ సభ్యుడు:– వారిని క్లారిఫికేషన్ అడగమనండి·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– కేంద్రాన్ని మెడపట్టి తీసుకువస్తాము నిధులు ఇవ్వకపోతే···

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– మీకు మెడపట్టి ఇప్పిస్తాము· మెడపట్టి ఇప్పిస్తాము· టాక్సులు వేస్తే మెడ పట్టి ఇప్పిస్తాము· చేవి పట్టి ఇప్పిస్తాము, ముక్కు క్రింద రాసి ఇప్పిస్తాము· ప్రజలు ఊరుకోరు· తప్పించుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోరు· ఏ కోనలో వున్నా అక్కడనుంచి బయటకు తెస్తారు· జ్ఞాపకం వేసుకోండి మీరు·

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి· ప్లీజ్·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి·

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— అధ్యక్షా.....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— ఇంద్రారెడ్డిగారూ కూర్చోండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:— ఒక విషయం అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:— కూర్చోండి. జనార్ధనరెడ్డిగారూ క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— పి.ఎం.ను ఎట్లా పదవి వదిలి వెళ్ళమంటున్నారో, రెండు రూపాయలకు కిలో బియ్యం పేరుతో టాక్సులు వెస్తే, సి.ఎం.ను కూడా పదవి వదిలి వెళ్ళమనండి. ఆయనకు చేతకాకపోతే వదలి వెళ్ళమనండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— జనార్ధన్‌రెడ్డిగారూ, క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ పి. జనర్ధన్‌రెడ్డి:— మేము కూడా సహకరిస్తాము. అడుగుతున్నాను. సహకరిస్తామని చెబుతున్నాను. వారు చెప్పారు అందరూ తమ్ముళ్ళేనన్నారు, మేము కూడా తమ్ముళ్ళమే. ముఖ్యమంత్రిగారికి సహకరిస్తాము అని అంటున్నాను. టాక్సులు వెయ్య కుండా, రూ. 2 కిలో బియ్యం పధకం అమలు చెయ్యమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. వెంకటయ్య:— అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:— సభ్యులందరూ కూర్చోవలసిందిగా కోరుతున్నాను. దయచేసి కూర్చోండి. వెంకటయ్యగారూ, కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— బియ్యం పథకం పేరుతో టాక్సులు వేస్తున్నారు. విరాళాలు వసూలు చేస్తున్నారు. ఆ సంగతి ఎలక్షన్స్‌కి ముందు చెప్పలేదు. ఎంత వసూలు చేశారు? ఎంత చెయ్యదలచుకున్నారు? ఏం పద్ధతి? చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— నాగేశ్వరరావుగారూ, మీరు అడగండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సంపూర్ణ మద్యపాన నిషేధం విషయంలో....

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- క్లారిఫికేషన్ అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. ముఖ్యమంత్రిగారు చెబుతారు. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని గురించి చెప్పారు. ఎలక్షన్స్‌లో వారు గెలవడానికి ముఖ్య కారణమిది. ఏ సోదరీమణులయితే పోరాటం చేసి, త్యాగాలు చేసి, మద్యపాన నిషేధం కావాలని కోరారో వారి వల్లనే ఈనాడు తెలుగుదేశం పార్టీకి అధికారం వచ్చింది. ఆ విధంగా కోరిన సోదరీమణులే నిన్న ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు. విద్యాసాగరరావుగారూ కూడా చెప్పారు. ఇది సంపూర్ణ మద్యనిషేధం కాదు, అసంపూర్ణ మద్య నిషేధం అని, సంపూర్ణ మద్య నిషేధం చేస్తే మంచిదని, లేకపోతే పోరాటం చేస్తామని వాళ్ళు అన్నారు. దానికి ముఖ్యమంత్రిగారు ఏం చెబుతారు? పర్మిట్ సిస్టం, లైసెన్స్ విధానం తీసివేస్తామన్నారు గవర్నరుగారు. మళ్ళీ ఇప్పుడు పర్మిట్ అని, బయట నుంచి వచ్చే వారికి అని, పర్మిట్ లైసెన్స్‌కు రూ. 5,000 అని అంటున్నారు. దాని గురించి ఏం చెబుతారని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- జనార్ధనరెడ్డిగారూ, క్లారిఫికేషన్ అడగాలి. అంతే. నాగేశ్వర రావుగారూ మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అడగాలి కదా?

మిస్టర్ స్పీకర్:- మీరు టైం చెకప్ చేసుకోవాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గత ప్రభుత్వం ఉన్నప్పుడు మెడికల్ కాలేజీస్ విషయంలో, వేరే విషయాలలో కూడా ఎడ్యుకేషన్ క్రింద ప్రైవేటైజేషన్ చేస్తే 'సరస్వతితల్లిని అమ్ముకుంటున్నారు' అన్నారు. 14 సంవత్సరాల వరకూ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని, మిగతా చదువు - కాలేజ్ ఎడ్యుకేషన్‌ను ప్రైవేటుపరం చేస్తామంటే ఏమిటో వారే చెప్పాలి. రోడ్స్ ప్రైవేటైజేషన్, ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేటైజేషన్, ఇరిగేషన్ ప్రైవేటైజేషన్, అన్ని ప్రైవేటైజేషన్ చేస్తే, ఎందుకు ఈ ప్రభుత్వం? రెండు రూపాయలకు కిలో బియ్యం కోసమా అని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– కేంద్ర ప్రభుత్వమే పెట్టింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేము పెట్టిందే, ఒప్పుకుంటాము. మా సిద్ధాంతం బాగుందని చెబితే ఒప్పుకుంటాను. గత ప్రభుత్వం 65 ఏళ్ళు పైబడిన పేద ప్రజల కోసం ధోవతులు, చీరెలు ఫ్రీగా ఇవ్వడానికి చౌక ధరల దుకాణాలకు వెళ్ళిన తరువాత.... మైక్ లేదు అధ్యక్షా, మైకు ఇవ్వమనండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– లాస్ట్ క్లారిఫికేషన్....

శ్రీ ఎం. మాధవరెడ్డి:– వారి ఎన్నికల ప్రణాళిక గురించి చెప్పమనండి. వారేం వేశారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అన్నీ చెబుతాను కూర్చోండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– మేము చెయ్యలేదనే మీరు వేస్తారని ప్రజలు మిమ్మల్ని గెలిపించారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనర్ధన్‌రెడ్డి:– 65 ఏళ్ళ పై బడిన పేద వారికి ధోవతులు, చీరెలు ఇవ్వ డానికి చౌక ధరల దుకాణాలకు పంపారు. ఎప్పుడు పంచుతారు? రిక్షా పుల్లర్స్‌కి 1 లక్షా 40 వేల జతల టెరీకాట్ బట్టలు కుట్టించి, డిస్ట్రిబ్యూట్ చెయ్యడానికి ఇస్తే, ప్రతిభాభారతి, సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు... సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో....

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– 5 సంవత్సరాలలో వారేం వేశారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేము అధికారంలో ఉన్నప్పుడే కుట్టించాము. అవి పంచుతారా లేదా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– తెలుసుకోమనండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నాగేశ్వరరావుగారూ అడగండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లాస్ట్ క్లారిఫికేషన్ అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా....

Mr. Speaker:- Please resume your seats. I am not allowing you. The Minister for Legislative Affairs is on his legs.

Sri P. Askhoka Gajapathi Raju:- Mr. Speaker, Sir, my request to the Hon'ble Members is that seeking clarification should not be like a speech. One of two points can be sought for clarification. If Members speak for one and a half-hour and then insist for clarification it does not amount to clarification.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అసెంబ్లీలో జరిగిన సంఘటనలు మరచిపోతున్నారు.

Mr. Speaker:- I am not allowing all these calrifications. I am allowing Sri P. Nageswara Rao garu to seek clarification. You have asked for some clarifiations and the Hon'ble Chief Minister will reply.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- క్లారిఫికేషన్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్:- సి.ఎం.గారు తరువాత ఇస్తారు. కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లాస్ట్ ఒక్క క్లారిఫికేషన్ అడుగుతాను.... 9.40 ఉ.

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి.... దయచేసి కూర్చోండి....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒకటే వినండి.... లక్షా అరవై వేల ఇళ్ళు పేద ప్రజల కొరకు నిర్మించేందుకు ఒక జి.ఓ. ఇవ్వడం జరిగింది. అది ఎంతవరకు అమలుపరుస్తున్నారో మీద్వారా వారు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన రిప్లయిలో చెప్పిన స్పిరిట్‌ను జనరల్‌గా ఆహ్వానిస్తున్నాం. ఎందుకంటే వారు తమ రిప్లయిను క్లోజ్ చేస్తూ,

ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధి కోసం అందరూ కలిసిమెలసి ఆలోచన చేద్దాం. మీ సలహాలను పరిగణనలోకి తీసుకొంటామని చెప్పిన దానిని దృష్టిలో పెట్టుకొనే ఆహ్వానిస్తున్నాం. ఈ సందర్భంలోనే కొన్ని సమాధానాలు మాకు వచ్చాయనే నేను భావిస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం అని వారు అన్నా, ల్యాండ్ రిఫామ్స్‌కు ప్రాధాన్యం ఇస్తామని, భూముల పంపకానికి భూసంస్కరణల చట్టాన్ని అమలుచేస్తామని, మిగులు భూములను పంచి పెట్టమని చెప్పిన దానిని పరిగణనలోకి తీసుకొంటామన్నారు.

అట్లాగే, అధ్యక్షా, నాన్-వయబుల్ ఇండస్ట్రీస్ గురించి వారు చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ వాళ్ళకు ధారాదత్తం చేస్తారా అని. మేము అనుమానం వెలి బుచ్చినపుడు, వయబుల్ కాని వాటిని పరిశీలన చేస్తామని వారి సమాధానంలో చెప్పరు. ప్రతిపక్షంలో ఉన్న మేము తప్పకుండా నిర్మాణాత్మకమైన బాధ్యతలను నిర్వహిస్తాం. మమ్మల్ని పిలిచి రాష్ట్ర అభివృద్ధి కోసం ఏది మంచిది, ఏది కాదు అనే చర్చలు చేసే సందర్భంగా మా పరస్పర సహకారం, సలహాలు తప్పకుండా ఇస్తామని చెబుతున్నాను. అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వానికే కాకుండా, మీకు మనవిచేయాలని కూడ అభిప్రాయం ఉంది. ఇందాక విద్యాసాగరరావుగారు మాట్లాడినపుడు లేచి చెబుదామనుకొన్నాను. Some times, it needs our reaction. మీ పర్మిషన్‌తో లీడర్ ఆఫ్ ది హౌస్ గాని, అపోజిషన్ లీడర్ వల్ల గాని ప్రయార్టీస్ వస్తాయి. ఈవెన్ దెన్, కొన్ని సమయాల్లో మీ పర్మిషన్‌తో వారు ఈల్డ్ అయినపుడు మేము ఏదో చెప్పడానికి వీలుంటుంది. ఆ హక్కును మా నుండి తీసివేయడానికి వీల్లేదు. ఆ హక్కును పునరుద్ధరింపడానికి ప్రయత్నం చేయాలి.

నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కొన్ని క్లారిఫికేషన్లు కోరుతున్నాను. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు వున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు ప్రాతినిధ్యం వహించే అనంతపురం జిల్లా కూడ కరువుకాటకాలతో ఉంది. రాష్ట్రంలో 13 జిల్లాల్లో వర్షపాతం సరిగా నమోదు కాలేదు. ట్రాన్స్‌ప్లాంటేషన్స్ సరిగా జరగలేదు. ఈ విషయంలో నా సూచనల్ని నేను మాట్లాడేటప్పుడు చెప్పాను. దానికి ప్రయార్టీ ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే విధంగా డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ ఉంది. మనం బడ్జెట్‌ను ఆమోదించి, పై అధికారులనుండి క్రింది అధికారులకు వచ్చేవరకు కూర్చొని ఉంటే, రాబోయే ఎండాకాలంలో చాల సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇప్పటికే చాల చోట్ల మంచి నీళ్ళు లేవని ప్రజలు అడుగుతున్నారు. అందుకని అనావృష్టి, మంచినీటి సమస్యల పరిష్కారం కొరకు మీరు ఏ విధంగా చర్యలు తీసుకొనేది తెలుపవలసిందిగా కోరుతున్నాను. మనం అప్పుడే జనవరి నెలాఖరులో ఉన్నాం. అప్పుడే విద్యుత్ సమస్య మొదలుకాబోతోంది. ఫిబ్రవరి 1వ తేదీ నుండి పరిశ్రమలకు కరెంట్ కోత విధిస్తామంటున్నారు. ఈ బాధలను దృష్టిలో పెట్టుకొని కరువు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ కోసం ఏ ఆలోచనలు చేస్తున్నారో ముఖ్యమంత్రిగారు చెపితే మరింత బాగుంటుంది.

అట్లాగే వారికి అత్యంత ప్రియాతి ప్రియమైనది, మేమంతా బలపరిచింది, ఇప్పుడు జనార్దనరెడ్డిగారు అడిగింది – బలహీన వర్గాల ఇళ్ళ నిర్మాణ విషయంలో క్లారిఫికేషన్

అడుగుతున్నాను. 1994వ సంవత్సరానికి గాను లక్షా అరవై రెండు వేల ఇళ్ళు శాంక్షన్ అయి వున్నాయి. అయితే అవి అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం వారు హడావుడిగా ఇష్టం వచ్చిన వారికి ఇవ్వడం గాని లేదా శేషన్‌గారి ఆజ్ఞలు రావడం వల్ల గాని మధ్యలోనే ఇళ్ళ నిర్మాణం ఆగిపోయింది. ఈ పథకం 1995 మార్చినాటికల్లా అయిపోతుంది. కాబట్టి దయచేసి మీ పద్ధతిలోనైనా సరే – ఇందులో సెంట్రల్ గవర్నమెంట్ వారి వాటా కూడ ఉంది – కాబట్టి ఆ నిధులు మురిగిపోకుండా, మళ్ళీ ఇంకొక సంవత్సరానికి వాయిదా పడకుండా, బడ్జెట్ వచ్చేవరకు ఆపు చేయకుండా హౌసింగ్ పాలసీని కొనసాగించడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారో వివరించమని అడుగుతున్నాను.

అట్లాగే అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి ఇంకొక సూచన చేయదలుకొన్నాను. ఇందాక ముఖ్యమంత్రిగారు మమ్మల్ని ఉద్దేశించి ప్రసంగించేటప్పుడు అక్కడ బాక్సులో కూర్చొన్న అధికారులు 30వ తేదీన ప్రధానమంత్రిని పిలుస్తున్నామని చెప్పించినట్లు తెలుస్తున్నది. అది ఈ సభా సాంప్రదాయాలకు ఇబ్బందిగా ఉంటుందేమో పరిశీలన చేయమని మీ ద్వారా కోరుతున్నాను.

కాబట్టి అధ్యక్షా, ముఖ్యంగా కరువు, త్రాగునీటి సమస్య, గృహ నిర్మాణ పథకాల గురించి ముఖ్యమంత్రిగారు వివరణ ఇవ్వడం సముచితంగా ఉంటుందని చెబుతూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, శాసనసభలో గవర్నర్‌గారి ప్రసంగంపైన...

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని క్లారిఫికేషన్స్ ఇవ్వమనండి... ఇదేమైనా అష్టావధానమా? అందరు క్లారిఫికేషన్లు అడిగిన తరువాత చెప్పడానికి... యీజ్ ఇట్ పాసిబుల్? ఎప్పటికప్పుడు క్లారిఫికేషన్స్ ఇవ్వడం ముఖ్యమంత్రిగారికే తేలికగా ఉంటుంది.

Mr. Speaker:- It is possible.

Sri K. Bapi Raju:- He has to share the feelings of the Members.

Mr. Speaker:- Previously also I was in the House. Please sit down.

Sri K. Bapi Raju:- Ultimately, it is your decision that prevails. You are supreme. Some times, they are not mentally prepared to receive suggestions also.

Mr. Speaker:- It is possible. I was also a Member of this House previously.

Sri K. Bapi Raju:- Be sportive enough to take suggestions. అలా పాసిబుల్ అయితే, అలాగే కానివ్వండి ఈ అయిదు సంవత్సరాలు హాయిగా గడిచిపోతుంది.

Mr. Speaker:- I have been in this House for the last 12 years. There are several precedents. మీరు కూర్చోండి.

శ్రీ కె. బాపిరాజు:- నేను సలహా మాత్రమే ఇస్తున్నాను. దయచేసి ఆలోచించండి. అది కష్టమనే చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. We never speak to them directly. We speak through the Chair. అన్నీ ఒకేసారి చెబుతామంటే ఎలా? అది తప్పు అని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ సిట్ డౌన్.....

శ్రీ కె. బాపిరాజు:- కూర్చోమని చెప్పడానికి కూడ ఎందుకు అంత కోపం?

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో భాగంగా ముఖ్యమంత్రిగారు తమ రిప్లయిలో చాల విషయాలను స్పష్టంగా చెప్పారు. నేను తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని ఒక రిక్వెస్టు చేస్తున్నాను. గత ప్రభుత్వం శాసనసభ్యులకిచ్చిన నిధులతో అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టడం జరిగింది. ఈ రెండు, మూడు రోజుల చర్చల సందర్భంగా చాలా మంది ఆ విషయాన్ని తడిమారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి పనుల విషయంలో కూడ నిధులను ఆపు చేశారు. అది సర్వైనది కాదు. అభివృద్ధికి అది ఆటంకంగా ఉంటుంది. జరుగుతున్నటువంటి వర్క్సుకు, జరగబోయే వర్క్సుకు, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయిన వర్క్సుకు నిధులను స్తంభింప చేయడం సర్వైంది కాదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు కనీసం ఈ విషయంలోనైనా స్పందించి, వాటి కోసం ఏ రకమైన ఆలోచనలు చేస్తున్నది చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను. అది ఒకటి.

ఇక రెండవది బలహీనవర్గాల ఇళ్ళ స్థలాలకు సంబంధించినది. ఇళ్ళ స్థలాల విషయంలో గత ప్రభుత్వం నిషేధం విధించింది. ఆ తరువాత సడలించుకొన్నారు. ఈ రోజు ఇళ్ళ స్థలాల సమస్య చాల తీవ్రంగా ఉంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టపరచాలి.

మూడవది వ్యవసాయ కార్మికులకు ఒక సమగ్ర శాసనం తీసుకొని వచ్చే విషయం గతంలో రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఇందుకోసం ఒక తీర్మానం ఆమోదించబడింది. అప్పుడు రామారావుగారు చెప్పింది ఏమిటంటే, "కేంద్ర ప్రభుత్వమే ఒక శాసనాన్ని తీసుకొని వస్తామని అంటున్నారు. కాబట్టి వారు తీసుకొని రాకపోయినట్లయితే, మేము

తీసుకొస్తామని" చెప్పారు. అయితే ఆ తరువాత ఆ శాసనం రాలేదు. ఆ తరువాత మరొక సారి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ఇక్కడ కూర్చున్న జనార్ధనరెడ్డిగారు లేబర్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు, ఈ చర్చ వచ్చినపుడు మళ్ళీ వారు చెప్పింది ఏమిటంటే, తొందర లోనే శాసనం తీసుకొని వస్తామన్నారు. మూడు సంవత్సరాలు గడిచినా అది అమలుజరగ లేదు. అందుచేత అత్యధిక భాగం వ్యవసాయ కార్మికులు వున్నటువంటి ఈ దేశంలో అటు9.50 వంటి సమగ్ర శాసనం అవసరం. ఇది వాగ్దానాల వరకు పరిమితమవుతోంది తప్ప అమలు ఉ. జరగడం లేదు. కాబట్టి ఆ శాసనం తీసుకువస్తారా?

ఇక నాల్గవది, ముఖ్యమంత్రిగారు స్పందించి భూమి పంపకం చాలా అవసరమని చెప్పారు. ఇప్పుడు సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పు ప్రకారం రేపు రాబోయే బడ్జెటు లోగా సీలింగు చట్టానికి సవరణలు తీసుకువస్తారా? ఇప్పటికే మిగులు భూములు తేలి, యింకా భూస్వాముల చేతుల్లో ఉన్నవాటిని వెంటనే పంచడానికి అటంకాలు లేవు. మిగులు భూములు కోర్టులకు వెళ్ళిన వాటికి సవరణలు తీసుకురావాలి. మార్చిలోగా ఆ సవరణలు తీసుకు రావాల్సిన అవసరం వుందని భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పినందుకు ధన్యవాదాలు. బడ్జెటు సెషన్‌లోగా దీనిని తేవాలి. మిగులు భూములుగా తేలిన వాటికి వెంటనే చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను. మిగతా భాగానికి, యిళ్ళ విషయంలో నాగేశ్వరరావుగారు చెప్పారు. సగంలో ఆగిపోయిన యిళ్ళకు నిధులు యివ్వాలని, పూర్తి చేయడానికి ప్రభుత్వ వైఖరి స్పష్టపరచాలి. తర్వాత, నదీ జలాల విషయంలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకుని, వాటికి స్వరూపం ఏదైనా జరిగిందా అంటే, రామారావుగారి ప్రభుత్వ హయాములోనే జరిగింది. ఇప్పటికి 10 సంవత్సరాలు గడిచాయి. పండిత చర్చలు జరిగాయి. టన్నెలా, లిఫ్టా ఏది సాధ్యమవుతుందీ – అనే చర్చలు జరిగి 10 సంవత్సరాలు గడిచాయి. జలాల వినియోగం విషయమై అన్ని పక్షాల వారినీ కూర్చోబెట్టి, ఒక అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి చర్చిస్తారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :– అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కొన్ని క్లారిఫికేషన్స్ అడుగుతున్నాము. మీరు మమ్మల్ని పొలిటికల్ పక్షంగా గుర్తించారు. ముఖ్యమంత్రిగారు సమాధానాలు యిచ్చేటప్పుడు కేవలం మిత్రపక్షాల మిత్రులనే గుర్తించి సమాధానాలు యివ్వడమే కాకుండా మా పక్షాన్ని కూడా గుర్తించి సమాధానాలు యివ్వాలని కోరుతున్నాను. మేము కూడా వారికి దూరం కాదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కలిసికట్టుగా పోయేవారమని వాగ్దానం చేశారు. ఆ భావనను శాసనసభలో మరొకసారి పునరుద్ఘాటన చేసినందుకు ధన్యవాదాలు.

నేను కేవలం నాలుగైదు సప్లిమెంటరీలు అడుగుతాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం యిస్తూ, అదే విధంగా మద్యపాన నిషేధం అమలుచేస్తూ – కోట్లాది రూపాయలు ఎక్స్‌చెకర్ మీద భారం పడుతున్నప్పటికీ ఆ భారాన్ని ఏ విధంగా భర్తీ చేస్తారని మేము అడగటం లేదు. ఆ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీకి దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థను అప్పచెప్పి పోయింది. ఏ ప్రభుత్వానికైనా ఈ పరిస్థితులలో కష్టమే

అవుతుంది. రాష్ట్రంలో ఈ మధ్య ప్రధానంగా వచ్చినవి, జంటనగరాలకు మంచి నీళ్ళు, శ్రీశైలం ఎడమగట్టు కాలవకు సంబంధించిన విషయం, అదే విధంగా కృష్ణపట్టణం థర్మల్ పవర్ స్టేషను కోసం జి.వి. క్లైన్ ఇండస్ట్రీస్ వారికి మరియు డంకెల్ అండ్ మేకనేల్ వారికి కోట్లాది రూపాయలు అప్పని యివ్వడం. వీటిల్లో వేలాది రూపాయలు ఇన్వాల్వ అయ్యాయి. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా కేవలం మిత్రపక్షాలతో వారితోనే కాకుండా అన్ని పక్షాలతో చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలి. కృష్ణపట్నం థర్మల్ పవర్ స్టేషన్ చాలా అవసరమే. కాదనడం లేదు. అందరితో ఈ విషయం చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. మీరు హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. ముద్దుకృష్ణమనాయుడుగారు కాన్సిల్ చేస్తామన్నారు. ఈ విషయంలో అనుమానాలు తీర్చి నిర్ణయం తీసుకునే విషయం క్లారిఫై చేయాలి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా వుంది. ఎంత డబ్బు వసూలుచేసినా ముఖ్యమంత్రిగారు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టడం కష్టతరమైన విషయం. 1985లోనే ముఖ్య మంత్రిగారు కొన్ని బ్రిడ్జిలను ప్రైవేటుపరంగా చేస్తామని అన్నారు. నాకు కొన్ని లేఖలు కూడా రాశారు. ఈనాడు కేంద్రప్రభుత్వం సరళీకృత విధానంవల్ల, ప్రవాస భారతీయులు పెట్టుబడి పెట్టడం ద్వారా వంతెనలు కట్టి, తరువాత టోల్ టాక్సు ద్వారా డబ్బును కలెక్టు చేసుకునే పద్ధతి మీద వాళ్ళు ముందుకు వస్తున్నారు. ముఖ్యమంత్రిగారు అధికారులు చాలా చక్కని నిర్ణయాలు రూపొందించారు. ఇది కోట్లాది రూపాయలకు సంబంధించింది. ప్రైవేటుపరంగా రోడ్లను, బ్రిడ్జిలను వాళ్ళకు యిస్తే వాళ్ళు టోల్ టాక్స్ ద్వారా వసూలు చేసుకుంటారు. కాబట్టి వెంటనే దీనికి విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఒక్క క్షణం ఆలోచించి రాష్ట్ర ఖజానాకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాన్ని తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక మూడవది. డిస్ట్రిక్టు ట్రెజరీలకు డబ్బు చెల్లించకుండా ఆదేశాలు జారీచేశారు. రోజ్‌గార్ యోజన, ప్రైమ్‌మినిస్టర్ ఆవాస్ యోజనాల కింద లేబరు పనిచేశాక 15 రోజుల అనంతరం వారికి పేమెంటు చేయాలి. ఈనాడు వందలాది కార్మికులు పనిచేశాక వారికి కనీసం చేసినదానికి పేమెంటు తీసుకునే పరిస్థితి లేదు. రోజ్‌గార్‌యోజన, ఇందిరా ఆవాస్ యోజన, ప్రైమ్ మినిస్టర్ ఎస్యూరెన్స్ ప్రోగ్రాము క్రింద చెల్లించాల్సిన వాటికి వెంటనే చెల్లింపులు చేయాలని సంబంధిత ట్రెజరీలకు ఆదేశాలు జారీచేయాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారికి చివరిగా మనవిచేసేది, మీరు నీతివంతమైన ప్రభుత్వాన్ని యివ్వాలని. ప్రజలు మీ మీద నమ్మకం పెట్టుకున్నారు. ఐదు సంవత్సరాల పాటు చక్కగా ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలన చేసి స్వావలంబనతో తీర్చిదిద్దాల్సిన అవసరం వుంది. రామారావుగారు పరిపాలనలోకి రాగానే నీతిగురించి మాట్లాడితే అధికారులు భయపడ్డారు. నేడు ఆ భయం తీరిపోయింది. మీరు మళ్ళీ ఆలోచించాలి. అభియోగాలున్న మంత్రులను కొంతవరకూ పక్కకు పెట్టాల్సిన అవసరం ఉంది.

తరువాత, లూప్‌హోల్స్ లేకుండా బకాయిలను వసూలు చేస్తే ఖజానాకు డబ్బు వస్తుంది. వ్యాపారస్థులనుంచి బకాయిలను ఏ విధంగా వసూలు చేస్తారో అదే విధంగా కొంతమంది ఏ ఏ మంత్రులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వాళ్ళు బకాయిలున్నట్లు తేల్చి చెప్పారో వాళ్ళ నుంచి డబ్బు వసూలు చేయాలి. ఆ విధంగా వసూలుచేయడానికి వారు సంసిద్ధత వ్యక్తం చేశారు. సక్రమంగా 5 సంవత్సరాల పాటు బ్రహ్మాండంగా పరిపాలించే అవకాశం అప్పుడే కలుగుతుంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు తమ సంసిద్ధతను తెలియచేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయనగుట్ట):- స్పీకర్ సార్, ఎన్.టి. రామారావుగారు తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ పీరియడ్‌లో ఎన్నో బహిరంగ సభలలో బాబ్రీమసీదును అదే ప్లేసులో కట్టాలని వాగ్దానం చేశారు. దానిని గురించి ఈ హౌస్‌లో యునానిమస్‌గా తీర్మానం పాస్‌చేసి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు పంపితే ఇటీజ్ ఎ గుడ్ నేమ్ ఫర్ ద తెలుగు దేశం అని కోరుతున్నాను. ఇక వక్ఫ్‌బోర్డుకు స్టాట్యుటరీ పవర్స్ ఇచ్చే విషయం సెంట్రల్ 10.00
గవర్నమెంట్ వద్ద పెండింగ్‌లో వుందని తెలుస్తున్నది. దీనికి సంబంధించి ఉత్తరప్రదేశ్ ఉ.
గవర్నమెంటు, బీహార్ గవర్నమెంట్ స్టేట్ రిజల్యూషన్స్ తీసుకొని రూల్స్ ఫ్రేమ్ చేసుకోవడం జరిగింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా వక్ఫ్‌బోర్డుకు స్టాట్యుటరీ పవర్స్ ఇస్తే మైనారిటీ సంస్థల ఆస్తులకు తగిన రక్షణ కల్పించినట్లవుతుంది. ఎ.పి. మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రస్తుతం సంవత్సరానికి 1 కోటి 25 లక్షల రూపాయల ఫండ్స్ మాత్రమే ఇస్తున్నారు. ఇందులో 75 లక్షలు ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతోంది. మిగిలిన డబ్బుతో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేము కాబట్టి ఈ ఫండును 15 కోట్ల రూపాయలుగా పెంచాలని కోరాము. దీనికి సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

మైనారిటీస్ కమీషన్ రిపోర్టు గవర్నమెంట్ వద్ద పెండింగ్‌లో వున్నట్లుగా తెలిసింది. దానిని అసెంబ్లీలో పెట్టి అమలుపరచవలసిందిగా కోరుతున్నాను. కులీ కుతుబ్ షా డెవలప్‌మెంట్ అథారిటీకి ఫండ్స్ లేవని వింటున్నాము. దీని గురించి 15 కోట్ల రూపాయలు ఫండ్స్ ఇవ్వాలి. ఫండ్స్ లేని కారణంగా ఓల్డ్ సిటీ కార్యక్రమాలన్నీ బంద్ అయినాయి. దీనిని వెంటనే చేపడితే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. ఇకపోతే డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం పెండింగ్‌లో వుంది. ప్రభుత్వం కృష్ణానది నుండి జంటనగరాలకు నీరు తీసుకోవాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. దీనిని వెంటనే అమలుజరిగే విధంగా చూడాలని కోరుతున్నాను.

ఎన్‌కౌంటర్ల పేరుమీద కాంగ్రెస్‌వారి హయాంలో ముగ్గురు ముస్లిం యువకులను ఎన్‌కౌంటర్ చేశారు. మెహమూద్ అలీ, ఫజియుద్దీన్, రఫియుద్దీన్ – వీరి పేర్లు కాగా, ఈ కేసును రీఓపెన్ చేసి సిట్టింగ్ హైకోర్టు జడ్జితో ఎంక్వయిరీ వేయించాలి. పోలీసు ఫేక్ ఎన్‌కౌంటర్ల ద్వారా ముస్లింలను మర్డర్ చేసినదానికి చర్యతీసుకోవాలి.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, లీడర్సు అందరూ మాట్లాడారు· మాకు కూడా అవకాశం ఇవ్వాలి·

మిస్టర్ స్పీకర్:- మీకు కూడా అవకాశం ఇస్తాను· ఫ్లోర్ లీడర్సు అందరూ మాట్లాడిన తరువాత అవకాశం ఇస్తాను·

Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Speaker Sir, I thank the Hon'ble Chief Minister for using such kind words regarding the Minorities and I hope that those words will be put in practical effect. Sir, since this is time for seeking clarifications, I would like to raise six points. In my speech on the Governor's Address, I request the Government to kindly lift the T.A.D.A. and to look into those cases where some innocent Muslims were arrested in areas like Shakkargunj. For one offence 50 people were arrested and for another offence they say that people are absconding. The second point is that I very much welcome the Government's stand on releasing the people of Left Wing, but at the same time I request the Government to have a judicial enquiry made into the killings occurred in the name of encounters. Thirdly, I would like to know from the Government as to how they are going to strengthen the Minorities Finance Corporation because it is very important for the betterment of the Minorities. The other point is that the Hon'ble Chief Minister said that it was the primary responsibility of the Government to educate young people. Sir, once again I inform you that in Old City there is no infrastructure and there is no furniture in the Government schools. Last point is that there is severe scarcity of drinking water and I hope that the Government will take interest and solve this problem. Sir, three days ago in Nalgonda an act of sacrilege was done against the graves on Muslims and in Idgah some plants were taken out. Due to the dilegence of the Home Minister and the local M.L.A., Sri Raghava Reddy, swift action was taken and I congratulate them for this. Sir, in future we have Panchayati Raj and Municipal elections. These people have vested interests and they are trying to create environment of fear. I hope the Home Minister will take severe action against those people.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, భూ సంస్కరణలు తెలంగాణా ప్రాంతంలో మాత్రమే అమలుజరుపుతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు· సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఎమెండ్‌మెంట్ చేస్తేగానీ ఇది అమలుజరపలేము· రాష్ట్ర వ్యాప్తంగా అమలుజరపాలంటే సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సీలింగ్ యాక్టు ఎమెండ్‌మెంట్ త్వరలో చేస్తారా? ఇక రెండవది హయ్యర్ ఎడ్యుకేషన్‌ను ప్రైవేటీకరణ చేస్తారనే భావన అంతటా వస్తున్నది· ప్రస్తుతం గవర్నమెంట్ ఆధీనంలో వున్న కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తారా? కొత్తగా ఇచ్చేవే ప్రైవేటీకరణ చేస్తారా ఇది కూడా క్లారిఫై చేయాలి·.......

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్):- అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఎన్నో విషయాలు చెప్పాలని ఉంది, రెండు మూడు రోజులయినా మాట్లాడగలను అనే మాట చెప్పినా, మేము క్లారిఫికేషన్ అడగాలని అనుకున్నా మాకు కొంత స్వేచ్ఛ వుంటే ముఖ్య మంత్రిగారు చెప్పడానికి సిద్ధంగా వున్నారు. కాబట్టి మీరు ఈ విధంగా అనడం భావ్యం కాదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఒక్కరు ఒక్క క్లారిఫికేషన్ మాత్రమే అడగడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- మెడికల్ గ్రౌండ్స్‌లో లోన్ ఇవ్వడం జరుగుతుందనే విషయం ప్రస్తావించడం జరిగింది. ఇందులో పేదప్రజలకు ఏదయినా రాయితీ ఇస్తారా? లేకపోతే లోయర్ కార్మ్ములున్నవారికి ఫ్రీగా ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నారా? ఇక రెండవది హుస్సేన్ సాగర్ విషయం. దీని విషయంలో మీ ప్రభుత్వం ఏమి చేయదలచుకుందో ముఖ్యమంత్రిగారు చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం 18 కోట్లు ఖర్చుపెట్టి హుస్సేన్‌సాగర్ కాలుష్యాన్ని నివారించ డానికి పనులు మొదలుపెట్టింది. అది చాలావరకు పూర్తి అయింది. అది కాక ఏమి చేస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. మెగాసిటీ నిర్మాణం గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు.

(Bell)

Sir, please give some freedom. Hon'ble Chief Minister is prepared to answer....

Mr. Speaker:- I am giving lot of time to the Hon'ble Members. There are other Members who want clarifications.

Sri M. Sashidhar Reddy:- This is not fair, Speaker Sir....

Mr. Speaker:- No, this is fair.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని ఒక చిన్న 10.10 ఉ.
విషయం అడుగుతున్నాను. ఇది క్వశ్చన్ రూపేణా ఉంది. కాబట్టి తేలికగా ఉంటుంది ఆన్సర్ చెప్పడానికి. మిత్రా కమిటీ రిపోర్టు ప్రకారం కొల్లేరు ఛానలైజేషన్ చేయాలని ఖచ్చితంగా చెప్పి ఉంది, దానిని అమలుచేయమని కోరుతున్నాము, ఎందుకంటే, దానివల్ల ఎంత స్వల్ప వర్షం పడినా, ఎన్నో ఎకరాల భూములు ముంపుకు గురి కాకుండా ఉంటాయి కాబట్టి ఛానలైజేషన్ ఈ 5 సంవత్సరాలలో చేపట్టడానికి ఏమైనా అవకాశం ఇస్తారా? ఇంక రెండో విషయం, మా హెడ్‌స్లూయిస్‌కు కాలం చెల్లిందని చెప్పడం జరిగింది. ఆ స్ట్రక్చరల్ రీకన్‌స్ట్రక్షన్ రేపు రాబోయే 5 సంవత్సరాలలో టేకప్ చేయాలని, ఫైనల్‌గా మా బేసిన్‌ను వరల్డ్ బ్యాంకులో చాలా వదిలేసారు కాబట్టి అది కూడా ఈ 5 సంవత్సరాలలో తీసుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి ప్రసంగంలో వ్యవసాయానికి రైతులకు విద్యుత్ రూ. 50/- కే ఇస్తామన్నారు. చాలా సంతోషం. అదే సందర్భంలో 18 గంటలు వ్యవసాయానికి కరెంటు ఇవ్వాలనే విషయంలో క్లారిఫికేషన్ కోరుతున్నాను. అదే విధంగా వ్యవసాయానికి గత ప్రభుత్వం క్రొత్త కనెక్షన్లు ఒక్కటి కూడా ఇవ్వలేదు. అనేక వేల వ్యవసాయ కనెక్షన్లు పెండింగులో ఉన్నాయి. వాటి మీద కూడా సమాధానం ఇవ్వాల్సిందిగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

**Sri K.R. Suresh Reddy (Balkonda):-** Speaker Sir, my first clarification from the Government is; Will the Government take up filling up of all the vacancies which at present exist in various departments of the Government? Sir, my second clarification is: Sriram Sagar Project happens to be a major irrigation source for Telengana people. But unfortunately, the Government has not mentioned much about it. We have a major problem regarding the canal system where the problem starts from Distribution No. 1 and goes on for the next three districts. What is the Government's stand on taking up of repairs for the main canal? And what is the Government's position on taking up of the Flood Flow Canal which also happens to be one of the major sources of irrigation for Telengana people. Finally, a very categorical assurance is needed from this Government whether they will take up or continue the work undertaken by the previous Congress regime.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):- అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో 1980వ సంవత్సరానికి పూర్వము అటవీ భూములలో హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారు సాగుచేస్తున్న భూములకు యాజమాన్య హక్కు ఇవ్వకపోవడంతో ఎన్నో సమస్యలు ఎదురౌతున్నాయి. 1980వ సంవత్సరానికి పూర్వం సాగు చేస్తున్న అటవీ భూములకు యాజమాన్య హక్కు కల్పిస్తారా అనేది ఒక విషయం. రెండవ విషయమేమిటంటే, ఏజన్సీ ప్రాంతంలో గిరిజనులకు 5 లీటర్ల సారా కాచుకునే హక్కు ఎన్నో సంవత్సరాలనుంచి కల్పించబడింది. మరి ఆ హక్కు ఇప్పుడు కల్పిస్తున్నామో లేక నిషేధిస్తున్నామా అనేది క్లారిఫికేషను ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే, గ్రామాలలో ఇది పెద్ద ఇస్యూ అయిపోయింది. గిరిజన ప్రాంతాలలోని గ్రామాలలో నక్సలైట్ల సమస్య కంట్రోల్ చేయాలంటే వారికి కొంత స్వయం పరిపాలనా హక్కు ఇవ్వవలసిన అవసరం ఉంది. అందుకని, దానిని కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. 'టాడా' కేసులు ఎత్తివేయవలసిందిగా కోరుతున్నాను. బోగస్ ఎన్‌కౌంటర్లను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు దేవాదాయ ధర్మాదాయ చట్టం గురించి, భూముల సమస్య గురించి మనవిచేశారు. దేవాదాయ ధర్మాదాయ కౌలు రైతుల పేర్లు చాలా దశాబ్దాల క్రింద నమోదయ్యాయి. వారి బిడ్డలు పంచుకున్నారు. వాస్తవ కౌలుదారుల పేర్లు నమోదుచేయించి, ప్రతి కౌలు రైతుకు

రెండున్నర ఎకరాల మేరకు అయినా భూమి వారు కొనుగోలు చేసుకోవడానికి అవకాశం కల్పించి – దేవాదాయ ధర్మాదాయ శాఖకు డబ్బు చాలా వస్తుంది. అట్టి సొమ్మును ఈ మూడు లక్షల మంది కౌలు రైతుల సమస్యలు పరిష్కరించడానికి ఉపయోగిస్తారా? రెండవ విషయం, 'టాడా' శాంతిభద్రతల సమస్య పరిష్కరించే మార్గంలో చాలా న్యాయమైనది, యావద్భారత దేశంలో ఆమోదించబడ్డది. అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ సంఘం కూడా కోరుతూ ఉన్నది, మన ప్రభుత్వంలో చాలా మంది ఎక్స్‌పర్ట్స్ చేస్తూ ఉన్నది. టాడా చట్టాన్ని అమలుచేయడానికి మేము పూనుకోమని ఒక ప్రకటన చేయాలని మేము కోరాము. దాని గురించి కూడా ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు వచ్చిన క్లారిఫికేషన్స్ అన్నిటికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు. అది అయిన తరువాత ఇంకా ఏమైనా మీరు శాటిస్ఫై కాకపోతే అప్పుడు అడగవచ్చు. I request the Hon'ble Chief Minister....

(అంతరాయం)

45 నిముషాలు ఇచ్చాను క్లారిఫికేషన్స్‌కు. ఫ్లోర్ లీడర్స్‌కు ఇచ్చాము, బ్యాక్ బెంచెస్‌కు కూడా ఇచ్చాము. ఇంకా ఏమైనా మిగిలితే, వారికి తరువాత ఇస్తాను. Please take your seats. I will give you. Let the clarification be given by the Hon'ble Chief Minister. Then I will look into the matter. Please take your seats.

(Interruptions)

When the Leader of the House is on his legs you are not supposed to stand up. Please respect the House. Please take your seats. రామస్వామిగారూ, రెడ్యానాయక్‌గారూ, మీరంతా కూర్చోండి.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, గౌరవనీయులైన జనార్ధనరెడ్డిగారు అడిగారు, పన్నుల విషయాన్ని గురించి మొదటగా. కిలో రెండు రూపాయలకే బియ్యం ఇస్తున్నారు అంటే ఇన్ని కోట్ల రూపాయలు అవుతాయి, దీనివల్ల పన్నులు ఏమైనా పెంచుతారా అని అడిగారు. ఈ విషయం గురించి నేను ముందే చెప్పాను, ఇప్పుడు వేరే ఏమీ చెప్పక్కరలేదు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడానికి పన్నులు పెంచనక్కరలేదు. మార్గాలు వేరుగా ఉన్నాయి. మార్గాలు ఆలోచించే ఆ నిర్ణయం చేశాము. కాని ప్రభుత్వం విషయానికి వచ్చినపుడు, ప్రభుత్వం యొక్క ఖర్చులు ఏ విధంగా రాబట్టుకుంటామంటే, పన్నుల వల్ల అని చెప్పక్కరలేదు. రెండు రూపాయలకు కిలో బియ్యం అనే మాట మీరు మాట్లాడనక్కరలేదు. పన్నులు దాని కోసం ప్రత్యేకంగా విధించడం జరుగదు. రెండు

రూపాయలకు కిలో బియ్యానికి గాను మీరు ఇవ్వండి అని ప్రభుత్వం చెప్పడం జరగదని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. టాడీ విషయంలో, మద్యనిషేధం విషయంలో కూడా వారు మనవిచేశారు, టాడీ ఆల్కహాలిక్ డ్రింక్ కాదనేది అందరికీ తెలిసిన విషయమే. ముఖ్యంగా ఎన్నో శతాబ్దాల నుంచి, యుగాల నుంచి అది ఉంది, అది మత్తు పదార్థం కాదని అందరూ అంటున్నారు, కొందరు వైద్యానికి కూడా వాడుకుంటున్నారు. గీత కార్మికులు....

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

గీత కార్మికులు వారు, వారి జీవితం కోసమని చెప్పి వారు ప్రభుత్వం దగ్గరకు వచ్చారు. కల్లు విషయంలో మీకు తెలుసు, చారిత్రాత్మకంగా ఇది మద్యపానం కాదని ఎంతోమంది తేల్చారు కాబట్టి మా వృత్తిని మీరేమో భంగం చేయవద్దని కోరడం చేత దానిని మినహాయించడం జరిగిందని మనవిచేస్తున్నాను.

పువ్వాడ వారు అడిగారు, మంచినీటి విషయం గురించి. దానిని మేము గమనిస్తామని చెప్పాము. దీనిమీద మేము అశ్రద్ధ చేయము. ఇంతకు ముందు మా ప్రభుత్వ హయాంలో ఏ విధంగా చేశామో కూడా మీకు తెలుసు. మంచి నీటి విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టడం జరగదని కూడా మీకు సవినయంగా మనవిచేస్తున్నాను

ఇక హౌసింగ్ : ఇప్పుడు ప్రభుత్వంవచ్చి నెల రోజులు కూడాకాలేదు. అయితే గత ప్రభుత్వం ఏ విధంగా చేసింది, ఏ విధంగా ఉంది, వెళుతూ వెళుతూ వారు ఆదుర్దాతో ఎన్ని కోట్ల రూపాయల నిర్ణయాలు చేసి వెళ్లారు, ఆ నిర్ణయాలలో ఏమి ఉంది, ఆలోచన లేకుండా ఏ విధంగా వ్యవహరించారు, అవి అన్నీ చూడడం అవసరం. అంతే తప్ప ఇళ్లు ఇవ్వడం విషయంలో వేరే ఉద్దేశ్యం లేదని, అర్హులైన వారందరికి ఇవ్వడమే మా ప్రభుత్వ విధానం, తెలుగుదేశం సిద్ధాంతం అని ఈ సందర్భంగా వారికి మనవిచేస్తున్నాను. వచ్చే మార్చినెలలో వేసవిలో బడ్జెట్ సమావేశాలు ఉంటాయి, ఆ బడ్జెట్ సమావేశాలలో మీకు ఆ వివరాలు అన్నీ తెలియజేయడం జరుగుతుంది, ఏ విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది మొదలైన వివరాలన్నీ కూడా ఆనాడు మీకు అందజేయబడుతాయి.

ఎవరినీ ఇబ్బంది పెట్టడం జరగదు. ఇంతకుముందు ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను సహించడం జరగదని మనవిచేస్తున్నాను. బోడేపూడి వారు నిధుల విషయం గురించి అడిగారు. నిధుల విషయం తరువాత చూస్తాము. ప్రభుత్వానికి ప్రజలకు కావలసినవి ఏమిటో చూడవలసిన అవసరం ఉన్నది. నిధులు ఏ విధంగా తెచ్చుకుందామనేది తరువాత ఆలోచిస్తాం. ముందు ప్రజల సంక్షేమం ఏ విధంగా జరగాలి అనేది చూడడం
10.20 అవసరమని మనవిచేస్తున్నాను. రూ. 150 కోట్ల పన్నును నేను ప్రత్యేకంగా తీయించానన్న
ఉ. సంగతి గుర్తు చేస్తున్నాను. ప్రజలకు ఒత్తిడితెచ్చే విధానాలతోకూడిన పన్నులు ఏ విధంగానూ వేయడం జరగదని తమకు సవినయంగా మనవిచేస్తున్నాను. ఇళ్ల స్థలాల

విషయం కూడా పూర్తిగా గమనించడం జరిగింది. ఇవన్నీ కూడా తెలుగుదేశం ఇదివరకు అధికారంలో ఉన్నప్పుడే చేసిన కార్యక్రమాలు. దీని విషయంలో ఏమీ నిర్లక్ష్యం చేయడం జరగదని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇది సమగ్రమయిన వ్యవసాయ కార్మికుల విషయం. పూర్తిగా దానికి తగిన రికార్డు ఉంది. అది అంతా ఇప్పుడు సిద్ధం చేయబడు తుంది. ఏ కార్మికుడయినా కానివ్వండి – వ్యవసాయ కార్మికుడే కానివ్వండి, కర్మాగార కార్మికుడే కానివ్వండి, వారిని ఏ మాత్రమూ నిర్లక్ష్యం చేయడం జరగదు. ఏదయినా ఫ్యాక్టరీ కావాలని ఫోన్ చేసినట్లయితే వెంటనే అక్కడ ఉండే వర్కర్స్‌కి ఇవ్వాలనేది ప్రభుత్వ ధ్యేయం కాబట్టి వర్కర్సుయొక్క హక్కులను పరిరక్షించడం తప్పకుండా జరుగుతుందని, దానిగురించి ఏమయినా చెప్పాలనితోస్తే చెబితే ఆ విషయం గురించి నేను పరిశీలిస్తానని సవినయంగా మనవిచేస్తున్నాను. విద్యాసాగరరావుగారు జంటనగరాలకు నీటి విషయం గురించి చెప్పారు. ఇదివరకే పరిశీలించాము. ఇదివరకు ఏ విధంగా గమనించామో అలాగే చేస్తామని, ఈనాడు విస్మరించమని, జంటనగరాల అభివృద్ధిని కోరుతున్నామని, మన హైదరాబాదు పూర్తిగా సరయిన సంక్షేమంతో, ఆరోగ్యవంతమయిన విధానాలతో సరిగ్గా అభివృద్ధి చెందాలనేదే మా పార్టీ విధానం, ప్రభుత్వ విధానమని సవినయముగా మనవి చేస్తున్నాను. ఎస్.ఎల్.బి.సి. గురించి ఇందాకే మనవిచేశాను. 30 టి.ఎం.సి. వాటర్ అక్కడ రైతాంగానికి ఇవ్వడం జరుగుతుంది. పట్టణానికి నీరు అందించాలనే విధానం కూడా ఆనాడే నిర్ణయించబడింది. దాని ప్రకారం 30 టి.ఎం.సి. వాటర్ వ్యవసాయానికి, సుమారు 15 టి.ఎం.సి. వాటర్ త్రాగడానికి నగరానికి ఇవ్వాలని ఆనాడు అన్నట్లు గుర్తు కాబట్టి ప్రత్యేకంగా ఆ విషయం విస్మరించము. ఆ విధంగా తీర్మానించడం కూడా జరిగిందని సవినయ ముగా మనవిచేస్తున్నాను. సరళీకృత విధానంలో విద్యుత్ విధానం తమకు పూర్తిగా తెలుసు. ఈనాడు మాకు అవసరమని పరిశ్రమలు ఏ విధంగా వస్తున్నవో, వారికి విద్యుచ్ఛక్తి పూర్తిగా ఇచ్చినట్లయితే ఏ విధంగా వారు ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారో, ఆ విధంగా రాష్ట్రం ముందుకు పోవడం కూడా అందరూ చూస్తున్న విషయం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యంగా ఈ విధానంగా అభివృద్ధి చెందాలని తమకు మనవిచేస్తున్నాను. ప్రభుత్వ విధానంగా అన్నీ ప్రభుత్వం కట్టాలంటే అది సాధ్యం కాదు. వారు విద్యాధికులు. ప్రభుత్వానికి ఎంత ఆదాయం ఉంది, ఏవిధంగా అన్నది కూడా తాము స్వంతంగా తీసుకొని కట్టడానికి సాధ్యమవుతుందా అనే విషయాలన్నీ తమకు తెలిసినవే, కాబట్టి పూర్తిగా సరళీకృత విధాన విషయంలో ఈనాడు ఉన్న ఆధునిక సాంఘిక అభివృద్ధి విధానాలు తీసుకొని కేవలం వ్యాపారం చేసే వారికి మాత్రమే రాష్ట్రాన్ని కట్టిపెట్టడం కాదు. ప్రజా సంక్షేమానికి వారిని ఉపయోగించుకోవడం జరుగుతుంది. అదే విధంగా అభివృద్ధి కోసం విద్యుచ్ఛక్తిని పూర్తిగా వినియోగించుకోవడానికి దానిని ఏ విధంగా అభివృద్ధి చేయాలన్నది కూడా ఆలోచించడం జరుగుతుందని తమకు సవినయంగా మనవిచేస్తున్నాను. నీతివంతమయిన ఆలోచన వారు చెప్పారు. We in the Party are dedicated to the service of the people of Andhra Pradesh. ఆ విషయం వేరుగా చెప్పనక్కరలేదు. ఇంకా ఏదయినా ఉంటే చెప్పమనండి. ఏదయినా అవినీతి జరిగితే చెప్పమనండి. తెలుగుదేశం నీతిగా

పుట్టింది. నీతిగా పని చేస్తుందని తమకు హామీ ఇస్తున్నాను. ఏ విషయంలో అయినా సరే.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఈనాడు తమకు తెలుసు. గతంలో 7 సంవత్సరాలు మేము పరిపాలన సాగించాము. ఏ విధంగా అయినా తమ దృష్టికి వస్తే చెప్పండి. ఏదయినా అవినీతి జరిగిందని అసలు అవినీతి కార్యక్రమాలు ఎప్పుడూ మేము దృష్టిలో పెట్టుకోము. అలా జరగదు అని సోదరుడిగా నేను హామీ ఇస్తున్నాను. అమానుల్లాఖాన్‌గారు మునిసిపాలిటీల గురించి, కార్పొరేషన్ల గురించి మనవిచేశారు. ఈ విషయమై మేము ఉన్నప్పుడు ఏ విధంగా అభివృద్ధి జరిగిందో, గత ప్రభుత్వ హయాంలో ఏ విధంగా ఆగిపోయిందోకూడా తెలుసు. కాబట్టి హామీ ఇస్తున్నాను, పూర్తిగా మన పాత బస్తీ అభివృద్ధి విషయంలో ధ్యాస వహిస్తాను. అదంతా పూర్తిగా అభివృద్ధి చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. త్రాగునీరు గురించి ఇప్పుడే చెప్పాను. ప్రత్యేకంగా మన నగరానికి త్రాగునీరు తేవాలనేదే ప్రభుత్వ కార్యక్రమం. అందుకోసం అక్కంపల్లి రిజర్వాయరును వెంటనే ప్రారంభించాలి. మూడు అంచెలలో మద్రాసు పట్నానికి నీరు అందించే విధంగా, మొదటిసారి నీరు అందించాలి, రెండవ సంవత్సరం ఇంకోవిడత అందించాలి, మూడవ సంవత్సరం మూడవ విడత నీరు అందించాలన్నది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కొరత తీర్చాలనేదే ప్రభుత్వ ప్రయత్నం. ఏమయినా వేసవి కాలంలో కొరతవస్తే తప్పకుండా దానిని పరిశీలించడం జరుగుతుందని, తప్పకుండా ప్రజల ఇబ్బందులను చూడడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఒవైసీగారు ముస్లింలమీద ఉన్న టాడా కేసుల గురించి చెప్పారు. దానిని తప్పకుండా పరిశీలిస్తాము. ఏ విధమయిన నేరం చేయకుంటే ఎందుకు వారిని అరెస్టు చేశారనేది పరిశీలిస్తాము. అటు వంటివి ఏమయినా జరిగి ఉంటే తప్పకుండా నివారించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఎన్‌కౌంటర్ విషయంలోకూడా చెప్పారు. దాని గురించి ఇదివరకు ఓరల్‌గా చెప్పడం జరిగింది. ఆదేశించడం కూడా జరిగింది. నో ఎన్‌కౌంటర్స్. ఎన్‌కౌంటర్స్ ఏమీ ఉండకూడదు అని చెప్పడం జరిగింది. మనిషిని తీసుకెళ్ళి ఏ చెట్టుచాటునో షూట్ చేయడం, ప్రాణం తీయడం మంచిది కాదు అని ఆ విధానాన్ని నేను పబ్లిక్‌గా, పార్టీ తరఫున, ప్రభుత్వం తరఫున చెప్పడం జరిగింది. దేర్ షల్ బి నో ఎన్‌కౌంటర్స్. ఏదయినా వస్తే చెప్పమనండి, ఆ విధంగా ఉద్యోగస్తుల మీద వచ్చినా చర్యతీసుకోవడం జరుగుతుంది. మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ని తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ప్రారంభించాము. ఆనాడు కోటి రూపాయలతో ప్రారంభించాము. తరువాత అది అభివృద్ధి చెందింది. పేదవారయిన ముస్లిం సోదరులయిన మైనారిటీ వర్గాలను ఆదుకోవడం జరిగింది. ఇంకా ఏమయినా వనరులు కావాలంటే ప్రభుత్వ అవసరాలు చూసుకొని పూర్తిగా మైనారిటీ కార్పొరేషన్ విషయం చూడడం జరుగు తుందని సవినయంగా మనవిచేస్తున్నాను. పాఠశాలల గురించి చూస్తే, సిటీలో మైనారిటీలకు కొన్ని స్కూల్స్ ఇవ్వడం జరిగింది. ఇంకా ఏమయినా కావాలంటే చెప్పమనండి. We are for the advancement of minorities. వారి అభివృద్ధి కోసం పాటు పడేవి ఏమయినా కోర్కెలు ఉంటే అవి చెబితే తప్పకుండా వాటి గురించి పరిశీలించడం

జరుగుతుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా సీతాదేవిగారు కొల్లేరు విషయం గురించి చెప్పారు. మేము ఉన్నప్పటినుండి ఇది సమస్యగా ఉండిపోయింది. అప్పుడు 5 అడుగుల నీరు ఉండాలన్నారు. మనమే కొల్లేరుని పాడుచేశామని నా అనుమానం. ఈనాడు కొల్లేరు లేదు. అక్కడ కేవలం కొల్లేరు భూములే మిగిలాయి. కాబట్టి కొల్లేరు అంతా పోయింది. దానిని ఉద్ధరించాలనుకుంటే వారు ఆ ప్రాంతానికి చెందినవారు కాబట్టి వాటి వివరాలు సేకరించండి. ఏ విధంగా కొల్లేరుని తిరిగి కొల్లేరు చేయాలో ఆలోచిస్తే, ఈ విషయం పూర్తిగా ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆచరణలో పెడుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను. వారిని ఆ బాధ్యతవహించమనండి. ఇదివరకు కొల్లేరు ఎలా ఉండేదో ఈనాడు కొల్లేరు ఎలా ఉందో వారికి తెలుసు. ఏ విధంగా స్వార్థ ప్రయోజనాలకు డబ్బు ఉన్నవారు తమ అధికారాన్ని చేతుల్లో పెట్టుకొని ఏ విధంగా కొల్లేరుని దిగమింగారో వారికి తెలుసు కూడా. నిజంగా కొల్లేరు శోభ కావాలనే ఉద్దేశం ఉంటే కొల్లేరుని ఏ విధంగా కొల్లేరు చేయాలో వారినే ఆలోచించమనీ, వారు ఆ విధానాన్ని చబితే సంతోషిస్తామనీ, ఆలోచిస్తామనీ, వారికే ఆ పెత్తనం ఇస్తామని తమద్వారా సవినయంగా మనవిచేస్తున్నాను. నరసింహారెడ్డి సోదరుడు వ్యవసాయ కనెక్షన్స్ విషయం గురించి చెప్పారు. ఆ విషయంలో ప్రభుత్వం ఉన్నంతలో ఏమీ వెనకాడదు. వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయలనేదే మా ధ్యేయం. ఈనాడు మన దేశంలో 91 శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. తిండి, తీర్థం కావాలంటే దీనిద్వారానే సాధ్యమవుతుంది. కాబట్టి వారికి ఏ విధమయిన అవసరాలు కలిగినా పూర్తిగా పరీక్షించడం జరుగుతుందనీ ఏమయినా ఉంటే పర్సనల్‌గా చెప్పవచ్చు అని సవినయముగా మనవిచేస్తున్నాను. సురేష్‌రెడ్డిగారు కాంగ్రెస్ వారు మంచిపనులు చేశారని చెప్పారు. మంచి పనులు చేసినట్లయితే నివారించేది ఏమీ లేదు. మాకూ పట్టింపు ఏమీ లేదు. కాంగ్రెస్ అయినా ఒకటే, మరి ఎవరయినా ఒకటే. ప్రజలకు మంచి పనులు జరగాలి. నీతివంతమయిన రాజకీయం కావాలి. ప్రజాపాలన జరగాలి. పేదరికము నిర్మూలించబడాలి. పేదవారు ఉద్ధరించబడాలి. ఆదర్శవంతమయిన పనులు వారు చేసినా మేము చేసినా ఒక్కటే కాబట్టి అవి ఆదర్శవంతమయినవని తీసివేయడం ఏమీ జరగదు. ఏమైనా 10·30
అక్రమంగా ప్రజాస్వామ్యానికి ద్రోహం జరిగేవి ఉంటే వాటి విషయం ఆలోచిస్తాం కానీ, ఉ.
ప్రత్యేకంగా ప్రజాక్షేమం కోసం చేసి ఉంటే అభినందనముతో ఆదరిస్తామని కూడా తెలియచేస్తున్నాను. శ్రీ పురుషోత్తమరావుగారు చెప్పారు, విదేశాల నుండి విదేశీయులు మన దేశానికి సందర్శనా నిమిత్తమై వచ్చినప్పుడు వాతావరణపరంగా వారికి ఉన్న అలవాట్లను వదులుకోవాలంటే వారిని రావద్దు అన్నట్టు జరుగుతుందని, ఒకసారి ఆలోచించండి అని విజ్ఞప్తి చేశారు, కాబట్టి వారికి ప్రత్యేకమైన వసతులు కల్పించబడ్డాయని వారికి మద్యం అందుబాటులో ఉంటుందని తెలియజేస్తున్నాను. కానీ త్రాగుడు మన భారతదేశానికి ఎంత మాత్రమూ పనికిరాదు. కాబట్టి మద్యాన్ని విదేశాల నుండి వచ్చే వారికి, కొంతమంది జబ్బుతో బాధపడుతున్న వారికి డాక్టర్ సలహాల మేరకు త్రాగడానికి అనుమతినిస్తామని

చెబుతున్నాను. ప్రత్యేకంగా తాగుడుని ఏమాత్రం ఎంకరేజ్ చేయడం జరగదని మనవి చేస్తున్నాను. వైద్య విధమైన ప్రయోగం కానీయండి, విదేశాలనుండి వస్తే కానీయండి అటువంటివి అవసరమైనప్పుడు ప్రత్యేకంగా పర్మిట్లు ఇవ్వాలన్న విధంగానే ఉపయోగపడుతుంది కానీ తాగుబోతుతనాన్ని ప్రోత్సహించడం కాదని సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ట్రైబల్స్ గురించి....

శ్రీ ఎన్.టి. రామారావు:- తమ్ముడు, గిరిజనులు కూడా భారతీయులే, వారి ఆచారం, ధర్మం ఒకటే కాబట్టి అందరికి ఇది వర్తిస్తుంది. కాబట్టి వారికి రాయితీ ఇవ్వడం జరగదు.

(సభలో హర్షధ్వానాలు)

ఇక శాంతి భద్రతల విషయం గురించి శ్రీ రాజేశ్వరరావుగారు చెప్పారు. శాంతి భద్రతలను పూర్తిగా పరిరక్షిస్తాం. దీని విషయంలో ఎటువంటి అనుమానాలు అక్కరలేదు. శాంతి భద్రతల పరిస్థితి సరిగా లేనప్పుడు సమాజ శ్రేయస్సుకి అవమానకరంగా ఉంటుంది. కాబట్టి ఆడబిడ్డలను కానీయండి, బలహీనులను కానీయండి, రక్షించడం, శాంతి భద్రతలను పరిరక్షించడం ప్రభుత్వ ధ్యేయంగా భావించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఎంతోమంది సభ్యులు తమతమ అనుమానాలు వ్యక్తం చేశారు. అందరూ ఒకసారే అడిగారు కాబట్టి ఒకొక్కసారి అయితే చెప్పగలిగి ఉండేవాడిని. అందరూ చెప్పింది. గుర్తు చేసుకొని నేను చెప్పగలిగినవన్నీ చెప్పాను. ఇంకా ఏదైనా ఉంటే ప్రత్యేకంగా మీరు నాకు తెలియ చేస్తే నేను చెబుతాను. నేను అందరికి న్యాయం చేస్తాను.

(When some Members rose to have some clarifications)

Mr. Speaker:- I request all members to resume their seats.

Sri Ch. Vidyasagar Rao:- Point of order.

Mr. Speaker:- What is your point of order? Quote me the rule.

Sri Ch. Vidyasagar Rao:- That is rule 302.

Mr. Speaker:- There is no point of order.

Now the question is:

**MOTION OF THANKS TO THE GOVERNOR'S ADDRESS:**

"That the members of the Tenth Andhra Pradesh Legislative Assembly assembled in the First Session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to the Legislative Assembly on 12th January, 1995."

(Pause)

The motion was adopted.

Adopted.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):– అధ్యక్షా, తమరిద్వారా నేను క్లారిఫికేషన్ ఇందాకనే అడిగాను. అది రికార్డ్సులో ఉంది. అందరూ ఇలా ఒక్కసారి చెప్పుకొంటూ వెళితే ముఖ్య మంత్రిగారు సమాధానం చెప్పడం కష్టమౌతుందని, ఒక్కొక్క సారికి .అయితే వివరంగా ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారని అంటే అప్పుడు మీరు అనుమతి యివ్వలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక్కొక్కరూ అడిగినట్లయితే నేను వివరంగా చెప్పగలిగే వాడిని అన్నారు. ఇప్పుడు ఏమైంది చెప్పండి....

Mr. Speaker:- I will give you opportunity next time. I will give you time next time.

Sri K. Bapiraju:- ....

(Interruption)

Mr. Speaker:- Whatever Speaker has decided is final. I have decided accordingly. I will give you time next time. The allotted time is over. We have allotted two hours for this. The time is over. I request all members to take their seats please.

(At this stage the Hon'ble Speaker requested the members who are not in their seats to resume to their seats and brought the house to order)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు శ్రీ బాపిరాజుగారు అన్నట్లు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి మీరు మళ్ళ చదవాలని.... సభా నాయకుడు ధన్యవాదాలు తెలపాలి కద సార్....

Mr. Speaker:- That is over. The motion was adopted. Where is the question to go back again? The majority is enough to carry the motion. We will now go to the next subject.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

134064

### REPORT OF THE COMPTROLLER & AUDITOR GENERAL OF INDIA FOR THE YEAR ENDED 31ST MARCH, 1993, FINANCE ACCOUNTS FOR 1992-93 & APPROPRIATION ACOUNTS FOR 1992-93

Sri P. Ashok Gajapathi Raju:- Deputising the Minister for Finance Revenue:

"A copy of the Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 1993, No. 3 (Civil), "Finance Accounts for 1992-93 and Appropriation Accounts for 1992-93, as required under Clause (2) of Article 151 of the Constitution of India."

Mr. Speaker:- Paper laid.

13406S

## ప్రభుత్వ తీర్మానము

### విద్యుచ్ఛక్తి సరఫరా చట్టమునుసరించి

ఎం. నర్సింహులు:– అధ్యక్షా, తమరి అనుమతితో ముఖ్యమంత్రిగారి తరఫున ఈ క్రింది తీర్మానమును సభ ఆమోదము కొరకు ప్రతిపాదిస్తున్నాను.

1948, విద్యుచ్ఛక్తి (సరఫరా) చట్టం (1948 లో 54వ కేంద్ర చట్టం), 5వ విభాగం క్రింద ఏర్పాటయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ, రాష్ట్ర శాసనసభ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం, అధిక గరిష్ఠ మొత్తాన్ని నిర్ణయిస్తేనే తప్ప, గరిష్ఠతమంగా పది కోట్ల రూపాయలకు లోబడి, సదరు చట్టం కార్యాల నిమిత్తం అవసరమయిన ఏదైనా పైకాన్ని అప్పు తీసుకోవడానికి, సదరు చట్టంలో 65వ విభాగంలోని (1)వ ఉప విభాగంతో పాటు (3)వ ఉప విభాగం క్రింద సమర్థ అధికారం కలిగి ఉన్నందున;

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సదరు చట్టం 65వ విభాగంలోని (3)వ ఉప విభాగం క్రింద, రాష్ట్ర విద్యుత్ సంస్థ, వివిధ సందర్భాలల్లో 1962, డిసెంబరు నుంచి ప్రారంభిస్తూ గరిష్ఠతమంగా ఎంత మొత్తాన్ని అప్పు తీసుకో గలుగుతుందో, అట్టి గరిష్ఠ వివిధ మొత్తాలను నిర్ణయించినందున;

రాష్ట్ర శాసనసభ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం, సదరు గరిష్ఠ మొత్తాన్ని రెండు వేల ఆరు వందల కోట్ల రూపాయలుగా, 1992, సెప్టెంబరు 2వ తేదీన కడసారిగా నిర్ణ యించినందున;

పైన పేర్కొన్న రెండు వేల ఆరు వందల కోట్ల రూపాయల అప్పు పరిమితిని నాలుగు వేల ఆరు వందల కోట్ల రూపాయలకు పెంచవలసిన అవసరం వుందని రాష్ట్ర ప్రభుత్వం భావించినందున;

రాష్ట్ర శాసనసభ గరిష్ఠ అప్పు పరిమితిగా నాలుగు వేల ఆరు వందల కోట్ల రూపాయల అధిక గరిష్ఠ మొత్తాన్ని నిర్ణయించడం వాంఛనీయంగా కనపడుతున్నందున;

అందువల్ల, 1948, విద్యుచ్ఛక్తి (సరఫరా) చట్టము (1948 లో 54వ కేంద్ర చట్టం), 65వ విభాగంలో (3)వ ఉప విభాగాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ, సదరు చట్టంలోని 65వ విభాగంలో (1)వ ఉప విభాగంతో పాటు (3)వ ఉప విభాగం క్రింద, సదరు చట్టంలోని కార్యాల నిమిత్తం ఎప్పుడైనా అప్పుతీసుకునే గరిష్ఠ మొత్తాన్ని నాలుగు వేల ఆరు వందల కోట్ల రూపాయలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించవచ్చునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఇందుమూలంగా ఆమోదిస్తున్నది.

సభాపతి:– తీర్మానము ప్రవేశపెట్టబడినది.

సభాపతి:- ప్రతిపాదన ఏమనగా:

1948, విద్యుచ్ఛక్తి (సరఫరా) చట్టం (1948లో 54వ కేంద్ర చట్టం), 5వ విభాగం క్రింద ఏర్పాటయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ, రాష్ట్ర శాసనసభ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం, అధిక గరిష్ఠ మొత్తాన్ని నిర్ణయిస్తేనే తప్ప, గరిష్ఠతమంగా పది కోట్ల రూపాయలకు లోబడి, సదరు చట్టం కార్యాల నిమిత్తం అవసరమయిన ఏదైనా మొత్తాన్ని అప్పుతీసుకోవడానికి, సదరు చట్టంలో 65వ విభాగంలోని (1)వ ఉప విభాగంతో పాటు (3)వ ఉప విభాగం క్రింద సమర్థ అధికారం కలిగి ఉన్నందున;

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సదరు చట్టం 65వ విభాగంలోని (3)వ ఉప విభాగం క్రింద, రాష్ట్ర విద్యుత్ సంస్థ, వివిధ సందర్భాలలో 1962, డిసెంబరు నుంచి ప్రారంభిస్తూ, గరిష్ఠతమంగా ఎంత మొత్తాన్ని అప్పు తీసుకోగలుగుతుందో, అట్టి గరిష్ఠ వివిధ మొత్తాలను నిర్ణయించినందున;

రాష్ట్ర శాసనసభ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం, సదరు గరిష్ఠ మొత్తాన్ని రెండు వేల ఆరు వందల కోట్ల రూపాయలుగా, 1992, సెప్టెంబరు 2వ తేదీన కడసారిగా నిర్ణయించినందున;

పైన పేర్కొన్న రెండు వేల ఆరు వందల కోట్ల రూపాయల అప్పు పరిమితిని నాలుగు వేల ఆరు వందల కోట్ల రూపాయలకు పెంచవలసిన అవసరం వుందని రాష్ట్ర ప్రభుత్వం భావించినందున;

రాష్ట్ర శాసనసభ గరిష్ఠ అప్పు పరిమితిగా నాలుగు వేల ఆరు వందల కోట్ల రూపాయల అధిక గరిష్ఠ మొత్తాన్ని నిర్ణయించడం వాంఛనీయంగా కనపడుతున్నందున;

అందువల్ల, 1948, విద్యుచ్ఛక్తి (సరఫరా) చట్టం (1948లో 54వ కేంద్ర చట్టం), 65వ విభాగంలో (3)వ ఉప విభాగాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ, సదరు చట్టంలోని 65 వ విభాగంలో (1)వ ఉప విభాగంతో పాటు (3)వ ఉప విభాగం క్రింద, సదరు చట్టంలోని కార్యాల నిమిత్తం ఎప్పుడైనా అప్పుతీసుకునే గరిష్ఠ మొత్తాన్ని నాలుగు వేల ఆరు వందల కోట్ల రూపాయలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించ వచ్చునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఇందుమూలంగా ఆమోదిస్తున్నది·

పై తీర్మానము సభ యొక్క ఆమోదం పొందినది·

134066

## ప్రకటనలు

### (1) సభా కార్యక్రమాల సలహా సమితి ఏర్పాటు

Mr. Speaker:- I am to announce to the House that under Rule 209 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I nominate the following members to be on the Business Advisory Committee:

1. Speaker
2. Sri N.T. Rama Rao, Chief Minister
3. Sri N. Chandrababu Naidu, Minister for Revenue & Finance.
4. Sri P. Ashok Gajapathi Raju, Minister for Commercial Taxes, and Legislative Affairs.
5. Sri K. Yerrannaidu, Government Chief Whip
6. Sri E. Peddi Reddy
7. Sri K. Vijaya Bhaskara Reddy
8. Sri P. Nageswara Rao
9. Sri B. Venkateswara Rao
10. Sri Ch. Vidyasagar Rao
11. Sri Mohd. Amanulla Khan

<u>SPECIAL INVITEES :</u>

1. Sri Asaduddin Owaisi
2. Sri P. Purushotham Rao

134067

### (2) సదుపాయముల సమితి ఏర్పాటు

Mr. Speaker:- I am to announce to the House that under Rule 241 of the Rules of Procedure and Conduct of Business in thhe Andhra Pradesh Legislative Assembly, I have nominated the following Members to be on the Committee on Amenities.

1. Speaker
2. Sri N. Chandrababu Naidu, Minister for Revenue & Finance.
3. Sri P. Ashok Gajapathi Raju, Minister for Commercial Taxes and Legislative Affairs.
4. Sri P. Indra Reddy, Minister for Home.
5. Sri Ch. Ayyanna Patradu, Minister for Roads & Buildings
6. Sri M. Kodanda Reddy
7. Sri P. Nageswara Rao
8. Sri B. Venkateswara Rao

<u>SPECIAL INVITEES:</u>

1. Sri K. Yerrannaidu, Government Chief Whip.
2. Sri Ch. Vidyasagar Rao
3. Sri Mohd. Amanullah Khan
4. Sri Asaduddin Owaisi.

### (3) బిల్లులకు సవరణలు అందజేయుటకు నిర్దేశించిన వ్యవధి గురించి

Mr. Speaker:- I am to announce to the House, that under Rule 311 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, amendments to the following Bills will be received upto 5.00 p.m. on 20.1.1995:

1. Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1995.

2. The Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1995.

3. The Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1995.

## ప్రభుత్వ బిల్లులు

### 1995 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) బిల్లు 10.40 ఉ.

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Temporary Provisions) Bill, 1995."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Soceities (Temporary Provisions) Bill, 1995."

The Motion was adopted and the Bill was introduced.

INTRODUCED.

### (2) THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (AMENDMENT) BILL, 1995

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1995."

Mr. Speaker:- Motion moved.

(Pause)

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1995."

The Motion was adopted and the Bill was introduced.

INTRODUCED.

Mr. Speaker:- The House is adjourned for 15 minutes for tea break.

(The House then adjourned at 10.45 a.m.)

(The House re-assembled at 11.00 a.m.)

(సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## (3) THE ANDHRA PRADESH PROHIBITION BILL, 1995
## (L.A. BILL No. 2 OF 1995)

Sri T. Devender Goud (Minister for B.C. Welfare, Co-operation and Total Prohibition) Sir,

I beg to move:

"That the Andhra Pradesh Prohibition Bill, 1995 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

Now, the Minister will explain the salient features of the Bill.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, రాష్ట్రములో సంపూర్ణ మద్యనిషేధం ప్రవేశ పెట్టాలనే లక్ష్యముతో ఈ యొక్క బిల్లును సభ ముందు పరిశీలనకు పెట్టడం జరిగింది. దీనిలో ప్రధానంగా మద్యనిషేధం ప్రవేశపెట్టిన తరువాత మద్యం సేవించిన వారిని చట్టములో నేరంగా తీసుకోవడం జరుగుతుంది. దానికి సంబంధించి ఎవరయినా సేవించడం జరిగితే శిక్ష విధించడం జరుగుతుంది. ఈ విధంగా కొన్ని ప్రధానమైన పరిస్థితులలో ముఖ్యంగా ఫారినర్స్ గాని, ఎన్.ఆర్.ఐ.లు కానీ, టూరిస్టులకు కానీ, అదే విధంగా మన రాష్ట్రములో కంపెనీలకు, ఇన్స్టిట్యూట్స్‌కు కానీ వారికి కొన్ని మినహాయింపులు ఇవ్వడం జరిగింది. ఆ మినహాయింపులు కూడా ముఖ్యంగా విదేశీయులకు, అదే విధంగా ఫారినర్స్‌కు ఇవ్వడం జరిగింది అన్న రెగులేషన్స్‌కు కట్టుబడివున్నటువంటి విదేశస్థులకు, ఆంధ్ర రాష్ట్రములోని విదేశస్థులకు, అదే విధంగా ఎన్.ఆర్.ఐ.లకు ఇక్కడున్న రోజులలో పర్మిట్ తీసుకొని ఆ పర్మిట్ కూడా వారు 3 లేక 5 స్టార్ హోటళ్లలో మాత్రమే సేవించడానికి అనుమతించడం జరుగుతుంది. 3-5 స్టార్ హోటల్స్‌లో ఈనాడు ప్రభుత్వము అనుమతించడం జరుగుతున్నది. అంతేగానీ, ఎవరు పడితే వారు అక్కడికి వెళ్లి మద్యం సేవించడానికి వీలులేదు. పర్మిట్ వున్నవారు మాత్రమే సేవించడానికి అవకాశముంది. సివిల్ సర్జన్స్ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఎవరికైతే మద్యం సేవించడానికి పర్మిట్ ఇస్తారో, వారు ఆయా స్టార్ హోటల్స్‌లో పర్మిటెడ్ రూమ్స్‌లో త్రాగడానికి అవకాశముంటుంది. స్టార్

హోటల్స్ వారే ఎలా చేయడం జరుగుతుంది. బయటినుండి వచ్చిన టూరిస్టులు మాత్రమే ట్రావెల్ పర్మిట్‌ను షూప్ చేసుకొని పర్మిటెడ్ 3-5 స్టార్ హోటల్స్‌లో త్రాగటానికి అనుమతి ఇవ్వడం జరిగింది. చట్టములో కొన్ని శిక్షాస్మృతులు పొందుపరచబడినవి. మద్యం పూర్తిగా నిషేధింపబడిన తరువాత ఎవరయితే చట్టాన్ని ఉల్లంఘిస్తారో, వాళ్లకు 6 నెలలు కారాగార శిక్ష, రూ. 1000 లు ఫైన్ లేదా రెండూ వేయడం చట్టములో పొందుపరచడం జరిగింది. అదే విధంగా పాత ఎక్సయిజ్ చట్టి ప్రకారం వున్నటువంటి నేరాలను, అదే విధంగా అమ్మడం జరుగుతున్నదో, వారికి శిక్ష కూడా బిల్లులో పొందుపరచడం జరిగింది.

ఈ విధంగా మద్యపానాన్ని పగడ్బందీగా అమలుచేయాలనే లక్ష్యముతో ప్రభుత్వము ఈ బిల్లును సభ ముందు పరిశీలనకు పెట్టడం జరిగిందని మీద్వారా సభ్యులకు తెలియ చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, 1995 సంవత్సరములో తెలుగుదేశం ప్రభుత్వము సంపూర్ణ మద్య నిషేధాన్ని....

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా ఒక అఫీషియల్ అమెండ్‌మెంట్ కూడా మూవ్ చేశాము. అవి కూడా పరిగణలోకి తీసుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ప్రపోజ్ చేసిన అమెండ్‌మెంట్స్ రాలేదు. సర్కులేట్ చేయలేదు.

మిస్టర్ స్పీకర్:- సర్క్యులేషన్‌లో వున్నాయి. వస్తాయి.

శ్రీ గాదె వెంకటరెడ్డి (దుగ్గిరాల):- అధ్యక్షా, సంపూర్ణ మద్య నిషేధాన్ని ఈ రాష్ట్రములో ప్రవేశపెట్టాలనే నిర్ణయం ప్రభుత్వము చేసింది. సంపూర్ణ మద్య నిషేధం విషయం గురించి పూర్వ చరిత్ర కూడా మనం చూస్తే, ఈ రాష్ట్రములో ఈ దేశములో సంపూర్ణ మద్యనిషేధం కావాలనే ఆందోళన లేకపోతే కోరిక ప్రజలలో ఎందుకు వచ్చిందనేది కూడా మనమొకసారి అర్థం చేసుకోవలెననేది నా యొక్క ముఖ్యమైన అభిప్రాయం. స్వాతంత్ర్య పోరాటములో గాంధీజీగారి నాయకత్వములో, ఒక ప్రక్కన భారతదేశానికి స్వాతంత్ర్యము కావాలంటూనే భారతదేశములో స్వాతంత్ర్యము సంపాదించిన తరువాత కల్లు దుకాణాలు ఏవైతే వున్నాయో పేద ప్రజానీకం మద్యం వల్ల ఏ విధంగా నాశనం అవుతున్నదో అందుకు కారణమైన సారా దుకాణాలు, కల్లు దుకాణాలు మూసివేయాలని తలంచి, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యము వచ్చిన తరువాత మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టాలనే సూత్రాన్ని లేకపోతే ఒక నినాదాన్ని ఆనాడు పూజ్య బాపూజీగారు ప్రవేశ పెట్టారు. దీన్ని మీకు తెలియజేయవలసిన అవసరముందని నేను అనుకొంటున్నాను.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

11.10 ఉ. దానిని ఆధారం వేసుకొని సంపూర్ణ స్వాతంత్ర్యం రాకముందు మద్రాసు ప్రభుత్వం 1937లో ఒక ఎక్స్‌పెరిమెంటుగా సేలమ్ జిల్లాలో మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయం చేసిన విషయం మీ అందరికి మనవిచేస్తున్నాను. రానురాను, క్రమేణా భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, రాజాజీ నాయకత్వములో 1949లో, ఆనాడు రాయలసీమ, కోస్తా ప్రాంతాలు మద్రాసు రాష్ట్రములో ఉన్నాయి, సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టారు. 1949లో తెలంగాణా అప్పుడు విలీనం కాలేదు. కోస్తాలో కానివ్వండి, రాయలసీమలో కానివ్వండి సంపూర్ణ మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టారని తమరికి జ్ఞాపకం చేస్తున్నాను. తరువాత రానురాను ఏ విధంగా పరిణామం చెందింది అన్న అభిప్రాయం అన్ని రాజకీయ పార్టీలలో వచ్చినప్పుడు కాంగ్రెస్ కమిట్‌మెంట్ ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత దేశములో ప్రజానీకానికి ఇది సరిపోయేది కాదు అనే పద్ధతిలో మద్యపాన నిషేధాన్ని ప్రవేశ పెట్టాలని కాంగ్రెస్ కమిట్‌మెంట్ ఉంది, సిద్ధాంతము ఉందని ఈ సందర్భముగా మీకు గుర్తుచేస్తున్నాను: ఆ విధంగానే 1949లో మద్రాసు రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టారన్న విషయం మీకు మనవిచేస్తున్నాను. అయితే సంపూర్ణ మద్యనిషేధం ఏవిధంగా అమలుజరిగింది, ఏ విధంగా ఆ కార్యక్రమాలు 20 సంవత్సరాలు సాగాయి, అలాగే 1969లో సంపూర్ణ మద్య నిషేధాన్ని రద్దు చేయవలసిన పరిస్థితులు వచ్చాయి, రాయలసీమలో కాని కోస్తా ప్రాంతములో కాని ప్రజల యొక్క సహకారం లేక ప్రభుత్వం విఫలమ్యేంది, సంపూర్ణ మద్యపాన నిషేధం విఫలమ్యేందన్న విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏ గ్రామం వెళ్లినా, ఎక్కడికి వెళ్లినా కుటీర పరిశ్రమగా కాపుసారా, దొంగసారా వచ్చాయి అన్న పద్ధతి మీకు మనవిచేస్తున్నాను. ఏ బజారుకి వెళ్లినప్పటికి కుటీర పరిశ్రమగా తయారైపోయింది. ఆనాడు 1967లో నేను శాసనసభలో ఉన్నాను. అటు కమ్యూనిస్టు పార్టీ వారు ఉన్నారు. సి.పి.ఎమ్. వారు ఉన్నారు. అన్ని రాజకీయ పక్షాలు ఉన్నాయి. అయ్యా, ఈ రాష్ట్రములో సంపూర్ణ మద్య నిషేధం విఫలమయింది, ఎక్కడికి వెళ్లినా కాపుసారా, దొంగసారా, నాటుసారా వస్తోంది, దీనిని తొలగించవలసిన అవసరం ఉంది, దీనిని తీసివేయవలసిన అవసరం ఉంది అని వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడారు. రామమూర్తి కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. అయిన తరువాత ఈ సంపూర్ణ మద్యనిషేధాన్ని నవంబరు 1, 1969 నుంచి రాష్ట్రములో ఎత్తివేయడం జరిగింది. అప్పటికి మనము కంబైన్డ్ అయిపోయాము, విశాలాంధ్ర రాష్ట్రం వచ్చేసింది.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I just wanted to know as I am a bit confused. I wanted the Hon'ble Member to say whether he is for or against prohibition. I want the Hon'ble Member, just to clarify onething. Is he for or against the prohibition?

Sri Gade Venkata Reddy:- I am coming to that why do you bother?

Sri P. Ashok Gajapathi Raju:- Because, of all these arguments I wanted to know, as to where are we. While trying

to follow the debates, I am requesting the Hon'ble Member to tell us, through you - is he for or against the prohibition.

Sri Gade Venkata Reddy:- I have already said. Don't come in my way. That is the policy of the Congress Government. Policy of the Congress is to introduce probibition.

Sri P. Ashok Gajapathi Raju:- For or against?

Sri Gade Venkata Reddy:- For prohibition. "For" means, what?

Sri P. Ashok Gajapathi Raju:- You are for it. Thank you.

Sri Gade Venkata Reddy:- Yes definitely - you could not understand. You are expert in English. Probably you might not have understood Telugu very well. Probably you do not understand what I spoke in Telugu. Please find out from other friends.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I am weak in Telugu. There is no doubt about it. I never claimed to be a Pandit in Telugu. But, when the Hon'ble Member is talking about the things I got confused.... Has suddenly the Congress Party changed its policy? Because Sir, sometimes the Congress Party announces something and they say something. So, we are very much confused. I don't want to interrupt the Hon'ble Member. He is free to say what he wanted. I just wanted to understand what it is.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అందువల్ల మీకు ఎందుకు మనవిచేస్తున్నాను అంటే ఈ విధంగా ఆనాడు ఉన్న పరిస్థితిలో ఏ విధంగా విఫలమైంది· 20 సంవత్సరాల అనుభవం దృష్టిలో పెట్టుకొని ఎందుకు మేము వేయవలసిన కార్యక్రమం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సారా నిషేధం వరకే కట్టుబడి ఉంది, ఆనాడే ఎందుకు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు పరచలేదు అంటే ఒక సిద్ధాంతం కోసం, పద్ధతి కోసమని మనవిచేస్తున్నాను· మీరు కొంచెము ఆలోచించండి· దీనిని విచారించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· ఈ విధంగా ఉన్నటువంటి పరిస్థితులలో సంపూర్ణ మద్యనిషేధం ఎత్తివేయడం జరిగింది· అన్ని రాజకీయ పక్షాల సహకారముతో, అన్ని రాజకీయ పక్షాలను సంప్రదించి, అన్ని రాజకీయ పక్షాలు కోరిన మీదటనే సంపూర్ణ మద్యనిషేధాన్ని రాష్ట్రములో తొలగించడం జరిగిందన్న విషయం మీకు జ్ఞాపకం చేస్తున్నాను· మరి సారా వచ్చింది - ఏరక్· 1969లో ఎన్ని షాపులు ఉన్నాయి అన్నది మీకు ఒకసారి మనవిచేస్తున్నాను· నేను ఎక్సయిజ్ మినిస్టరుగా పిచేశాను కాబట్టి· when we were there - there were 694 arrack shops- I got the information. But, after 1983, more than 11,000 shops were there. క్రమేణా రానురాను పెరిగిపోయింది ఈ రాష్ట్రములో ఈ ఏరక్ అన్నది· 1983 వచ్చేటప్పటికి రాష్ట్రములో 13 వేల [illegible]

చేస్తున్నాను. 1983లో కొత్త ప్రభుత్వం వచ్చింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత 1986–87 కల్లా 22 వేలు, 23 వేలు దుకాణాలు దాదాపు వచ్చాయి. ఎందుకు ఇన్ని దుకాణాలు వచ్చాయి అన్నది మనవిచేస్తున్నాను. దీనికి వారుణి వాహిని అని కొత్తపేరు పెట్టారు. 1982–83లో ఈ రాష్ట్రానికి ఎక్సయిజ్ మీద ఆదాయం రూ. 192 కోట్లు. 1986–87 వచ్చేటప్పటికి రూ. 600 కోట్లు, రూ. 650 కోట్లకు పెరిగిందన్న విషయం మనవి చేస్తున్నాను. సారాయి దుకాణాలు పెరిగాయి, ఆదాయం పెరిగింది. ఈ విషయం మనము దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇందాక ముఖ్య మంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు ఆ సందర్భములో క్లారిఫికేషన్ అడిగి ఉండేవాడినని అనుకుంటున్నాను. ఆనాడు ఎవరూ కూడా మమ్మల్ని సారాయి లేకపోతే మద్యపాన నిషేధం కోరలేదనే మాట చెప్పారు. ఆయన. నేను అంటాను – మీ పార్టీకి సంపూర్ణ మద్యపాన నిషేధం – ఏదో రాష్ట్రములో ఆడవారందరు అల్లరి చేశారు కాబట్టి మేము సంపూర్ణ మద్య నిషేధం పెట్టాము అంటున్నారు. అసలు మీ పార్టీ సిద్ధాంతము ఏమిటి? ఏదో రాజకీయ లబ్ధి పొందడం కోసం ఈ మద్యపాన నిషేధం పెట్టారు కాని మీ పార్టీ సిద్ధాంతము కాని ముఖ్యమంత్రిగారు కాని ఈ సంపూర్ణ మద్యనిషేధం అంటే నమ్మకం లేదన్న మాట తెలియ జేయడానికే ఈ కార్యక్రమం అంతా – 7 సంవత్సరాల పరిపాలనలో ఎప్పుడూ కూడా సారా నిషేధాన్ని, మద్యపాన నిషేధం చేస్తామని చెప్పలేదన్న విషయం మనవిచేస్తున్నాను. అదే కాదు. ఒకసారి ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రిగారు అన్నారు. బంగారు గుడ్లు పెట్టే బాతును ఎవరైనా చంపుకుంటారా అన్నారు. ఈ రాష్ట్రములో మద్యపాన నిషేధం పెడతారా అంటే. నేను ఏమీ అభ్యంతరం చెప్పడం లేదు, పాపం, రాజకీయాలు దృష్టిలో పెట్టుకొన్నారు, రాజకీయ లబ్ధి కోసం దేశములో సపోర్టు చేశారు మద్యపాన నిషేధాన్ని. ఆఖరుకు నమ్మకం ఉన్నా లేకపోయినా సంపూర్ణ మద్యనిషేధాన్ని ఈ రాష్ట్రములో ప్రవేశపెట్టారు. దానికి మేము అభినందించవలసిన అవసరం ఉందని కూడా మీకు మనవిచేస్తున్నాను. అందువల్ల ఒక ప్రక్క సారా దుకాణాలు పెరిగాయి, ఆదాయం పెరిగింది. ఇంకోటి కూడా మనవిచేస్తున్నాను. బాటిల్స్‌లో సారాను సప్లయి చేయాలని ప్రయత్నం చేశారు. దానికి రూ. 12 కోట్లు పెట్టి బాటిల్స్ కొన్నారు. అయ్యా, సాచెట్ మెషీన్స్ అని ఈ రాష్ట్రములో 23 బాటిలింగ్ యూనిట్స్ పెట్టారు. ఈ మొత్తం సాచెట్ మెషీన్స్ అయితేనేమి బాటిల్స్ అయితేనేమి మొత్తం రూ. 37.86 కోట్లు ఈ రాష్ట్రములో ఖర్చుపెట్టారు అన్న విషయం మరచిపో కూడదని ఎక్సయిజ్ మినిస్టర్‌గారికి మనవిచేస్తున్నాను. మరి ఈనాడు ఇంకా బాటిల్స్ ఉన్నాయి, సాచెట్స్ మెషీన్స్ వున్నాయి. నేను ఎక్సయిజ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు కర్నాటక రాష్ట్రముతో సంప్రదించాను. మిల్క్ ఫెడరేషన్ వారిని బాటిల్స్ తీసుకోండని అన్నాను. అప్పటికి కూడా ఏడెనిమిది కోట్ల రూపాయలు నష్టమని మీకు మనవిచేస్తున్నాను. ఏవిధంగా అయితే సారా దుకాణాలు పెంచి, ఆదాయాన్ని పెంచి వారుణి వాహిని అనే పేరుతో ఈ రాష్ట్రములో సారా దుకాణాలు పెంచారో, త్రాగడానికి అలవాటు చేశారో, వారి దురదృష్టవశాత్తు అనండి, అదృష్టవశాత్తు అనండి మన రాష్ట్రం యొక్క అదృష్టం అనుకోండి, ఆనాడు నెల్లూరు జిల్లాలో మహిళలు అందరూ కూడా సారా రేట్లు పెరిగిపోయాయి, రూ. 8, రూ. 10 అయింది కష్టపడి పనిచేసే పేద కార్మికుడు

కష్టపడినా కూలి రూ. 20, రూ. 30 ఇంటికి వచ్చేటప్పటికి మిగలడం లేదు, పిల్లల
యొక్క చదువు విషయం అయితేనేమి, వారి కుటుంబ పోషణ అయితేనేమి, బయటకు వెళ్ళి
డబ్బు సారాయి దుకాణాలలోనే ఖర్చుపెడుతున్నారు, ఇంటికి వచ్చేటప్పటికి డబ్బు మిగలడం
లేదన్న అభిప్రాయముతో ఆనాడు దూబగుంటలో ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమం రాష్ట్ర
మంతటా, జిల్లాల్లో బ్రహ్మాండముగా పాకింది. స్త్రీలలో చైతన్యం వచ్చింది. ఆడవారు
అంతా కూడా చేతులుముడుచుకొని కూర్చోలేదు. వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉన్నాయి.
వారికి హృదయం ఉంది. వారికి కూడా మనస్సు ఉంది. వారికి కూడా రాజకీయ చైతన్యం
ఉంది అనే అభిప్రాయంతోటి ఆనాడు బ్రహ్మాండమైన ఉద్యమం ఈ రాష్ట్రములో వచ్చిందన్న
విషయం మీకు మనవిచేస్తున్నాను. అప్పుడే 1992లో నెల్లూరు జిల్లాలో ప్రప్రథముగా
సారాయి వేలంపాటలను ఆపడం జరిగిందని మనవిచేస్తున్నాను. ప్రజాస్పందన ఉంది.
సమాజములో 50 శాతం ఉన్న ఆడవారి మన్ననను, వారి కోరికను అర్థం చేసుకొని ఆనాడు
ముఖ్యమంత్రిగా ఉన్న విజయభాస్కరరెడ్డిగారి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రప్రథమంగా 20
సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని మరి గతంలోలా సంపూర్ణ మద్య నిషేధం
విఫలం కాకూడదని, ఎవరైతే బ్రాందీలు, విస్కీలు, ఫారిన్ విస్కీలు త్రాగుతున్నారో పెద్ద
పెద్ద వారంతా 10 శాతం కంటె ఉండరని, 80 శాతం బీద ప్రజానీకం సారాయి త్రాగు
తున్నారని ఈ సారా నిషేధించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని మీ అందరి దృష్టికి
తీసుకువస్తున్నాను. పేద ప్రజలను, వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొన, 20 సంవత్స 11·20
రాలపాత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని సారా నిషేధాన్ని విధించడం జరిగిందని మనవి ఉ·
చేస్తున్నాను. అందువల్ల మద్యపానాన్ని అంచలంచలుగా మేము నిషేధించాలని నిర్ణయం
చేసిన మాటను మనవిచేస్తున్నాను. కాబట్టి సంపూర్ణ మద్య నిషేధం మీద ఎవరికి కమిట్
మెంట్ వుందో ఎవరికి లేదో అనే విషయం కూడా నేను చెప్పవలసిన అవసరముంది.
ఆనాడు, అప్పటివరకు మాట్లాడని – ఈనాడు గౌరవనీయ ముఖ్యమంత్రి ఎన్.టి. రామా
రావు రాష్ట్రములో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, పార్టీ నాయకుడుగా వుండగా, పార్టీ
పోయిన తరువాత, ఎప్పుడు కూడా మాట్లాడని వ్యక్తి, ఈనాడు మాట్లాడారు. ఈనాడు
మద్రాసు మొదలుకొని రైళ్లను ఆపివేసి, మద్యపాన నిషేధము కావలెనని, ఆడవాళ్ళు
కోరుతున్నారనే నినాదాన్ని ఎందుకు ఉపయోగించుకొన్నారు? ఎవరికి చిత్తశుద్ధి వుందో, ఏ
పార్టీకి మద్యపాన నిషేధం మీద చిత్తశుద్ధి వుందో తెలుసుకోవలసిన అవసరముంది. ఈ
రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని లేకపోతే, మహిళలు కోరే విషయాన్ని, వారి
మనో భావాలను దృస్టిలో పెట్టుకొని ఈ సంపూర్ణ మద్య నిషేధాన్ని ప్రవేశపెట్టాలనే
నిర్ణయం మేము అధికారంలో వుండగా జనవరి ఒకటవ తేదీ 1995 నుండి ప్రవేశపెడతామనే
మాట మనవిచేశాము. ఇది ఎందుకు మనవిచేస్తున్నానంటే, మీరు మీ మ్యానిఫెస్టోలో
చెప్పారు. మా పార్టీ కూడా మ్యానిఫెస్టోలో చెప్పడం జరిగింది. ఇది మా పార్టీ సిద్ధాంతం
ఎప్పటినుండో వుంది. ఇది కొత్తది కాదు. రాజకీయ లబ్ధికొరకు పెట్టిన సిద్ధాంతం కాదు.
1937 నుండి ఈనాటివరకు ఈ మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టాలనేది కాంగ్రెస్ పార్టీ

యొక్క సిద్ధాంతము. అందువల్ల మా రాజ్యాంగ నిర్మేతలు, స్వాతంత్ర్య పోరాటములో పోరాడిన మహానాయకులు, మేధావులు అందరు కూడా, రాజ్యాంగములోని 47 అధికరణ లోని ఈ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టామని ఇది మీరు పెట్టింది కాదనే విషయం మనవి చేస్తున్నాను. కాలము జరిగి పోయింది. మద్యపాన నిషేధాన్ని మేము పెట్టలేకపోయినందుకు మేము ఓడిపోయామనే దాని విషయంలోకి పోవడం లేదు....

(ఇంటరప్షన్స్)

అమ్మా, చెప్పే విషయాన్ని చెప్పనీయండి సీతాదేవిగారూ. అమ్మా మీరు కొంత కంట్రోల్‌లో వుండాలి. తరువాత మీరు కూడా మాట్లాడండి. తప్పు ఏమీ లేదు. We know better than you. We know the rules and procedures and all those things better than you. We know. Please keep quiet. Let the Speaker control her. In every matter she is interfering. If she is speaking on behalf of the Government let her become the Minister. We have no objection for that. You have to give respect to the rules and regulations, whatever it might be. ఇంటాక్సికేటింగ్ డ్రింక్ అన్న తరువాత, First of all I would like to bring to the notice of the Hon'ble Minister - what is meant by intoxicating drink? I feel that toddy is also intoxicating drink. Because, 5.2 శాతం కల్లు కూడా ఇంటాక్సికేటింగ్ డ్రింక్‌నే అయితే మనము చెబుతున్న సిద్ధాంత మేమిటి? కల్లు ఆధారము చేసుకొని బ్రతికే కులం వారున్నారు. వేలాది మంది దీనిపై జీవిస్తున్నారు. నిజమే. ఈ సప్లయి అవుతున్న కల్లులో కిక్ రావటానికి క్లోరోహైడ్రేట్ కలుపుతున్నారు. సక్రమమైన కల్లు రావడం లేదు. ఎప్పుడయితే ఇంటాక్సికేటింగ్ డ్రింక్‌గా కల్లును రికగ్నయిజ్ చేశారో అది నిషేధములో లేదా అనేది ప్రధాన సమస్యగా మీ దృష్టికి తెస్తున్నాను. సంపూర్ణ మద్య నిషేధం అన్నప్పుడు, మత్తును కలిగించే కల్లును కూడా ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ తరువాత దానిపై ఆధారపడిన లక్షలాది ప్రజానీకం యొక్క సంగతేమిటో ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఆల్టర్‌నేటివ్‌గా పామ్ ట్రీస్ లేకపోతే టెక్నికల్‌గా జీవనోపాధికి వారికి అవకాశం కల్పించాలి. మిత్రులు సత్యనారాయణగారు అనుకుంటాను. వారంటున్నారు. కల్లుకు బదులుగా 'నీరా' బాగుంటుందని సలహా ఇస్తున్నారు. ఆల్‌రైట్. ఆ నీరాను ప్రోత్సహించి, అది కూడా నిషా రూపంలోకి రాకుండా, సక్రమమైన పద్ధతిలో చెకింగ్ డిటెక్షన్ పెట్టించి, ఇన్వెస్టిగేషన్ పెట్టించి టెస్టులు పెట్టి ఈ నీరాను డెవలప్ చేయండి. మాకేమీ అభ్యంతరం లేదు. ఈవాళ పేపరు - ఆంధ్ర జ్యోతిలో మందు బాబులకు శుభవార్త అని వచ్చింది. మంత్రిగారు చూసే

వుంటారుని అనుకుంటాను. కల్లును రకరకాలుగా ఉపయోగించి ఏ విధంగా ప్రవేశపెడుతున్నారో, మందు బాబులు ఏవిధంగా లిక్కర్ తయారుచేయాలని ఆలోచన చేస్తున్నారో మీరొకసారి దాన్నిమూడండి. దీన్ని రానియ్యకుండా మీరు చూడండని మనవిచేస్తున్నాను.

ఈనాడు డిస్టిల్లరీస్ 19 వున్నాయి. ఐ.ఎం.ఎఫ్.ఎల్. వేసిన యూనిట్స్ 37 వున్నాయి. కార్మికుల విషయం ఏమిటి? పరిశ్రమలు ఈ రాష్ట్రములో డెవలప్ కావాలనే దాన్ని ప్రభుత్వము ఏమి చేస్తున్నది? దీన్ని రద్దు చేస్తుందా లేక తయారుచేయటాన్ని అపుతుందా? ప్రభుత్వము యొక్క పాలసీ డెసిషన్ తెలుసుకోవలసిన అవసరముంది. డిస్టిలరీస్‌కు సంబంధించినంతవరకు ఇది నేషనల్ పాలసీ. A firm policy decision should be taken by the Government — what is the opinion of the Government? We would like to know about this matter. Government of India with some reasons have established these industries. How are you going to solve the problem. When a conflict of opinion is there between the State Government and Central Government, what is the policy they are going to adopt in this respect? అని కూడా మనవిచేస్తున్నాను. ఈనాడు బార్స్‌ను మూసి వేస్తున్నారు. వైన్ షాప్స్ తెస్తున్నారు. లక్షలాది కార్మికులంటున్నారు. 50–60 వేలని అంటున్నారు. వారందరి జీవనోపాధికి సంబంధించి ప్రభుత్వము ఏ విధంగా బ్రతుకుతెరువు చూపుతారో, ప్రభుత్వ విధానమేమో తెలపాలని కోరుతున్నాను. ఇది ప్రభుత్వ బాధ్యతగా వుందని మనవిచేస్తున్నాను. ప్రధానమైన నిర్ణయాలు చట్టములో వచ్చినప్పుడు, మనము కొన్ని ఆలోచన చేయవలసిన అవసరముంది. So far as this chapter-I is concerned we have definitions for establishing controls. We have created new circles. About 64 new circles have been created in this State. 46 ranges we have opened similarly. ప్రభుత్వము సారా నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలుచేయటానికి 46 ranges have been created. రాష్ట్రములోని మొత్తం ఈ సర్కిల్స్‌ని ఏమి చేయబోతున్నారు? క్లోజ్ చేస్తున్నారా? ఎక్కడో వున్న ఎస్.ఐ.లను తీసివేసి ఒకచోట పెట్టి, జిల్లాను హెడ్–క్వార్టర్‌గా పెట్టి దాన్ని కంట్రోల్ చేయలంటే It is impossible task. I would like you to reconsider that issue. Keeping in view all the Sub-Inspectors and keeping all the police constables and all these people in the headquarters and control this prohibition is an uphill task for the Government. I would like you to reconsider the issue so far as this fact is concerned. లాస్ట్ టైం కూడా కొంత మంది పోలీసు అఫీషియల్స్ – పెద్ద పెద్ద ఆఫీసర్లను ఎపాయింట్ చేశారు. రాష్ట్రం మొత్తం మీద నాలుగు డి.ఐ.జి.లను పెట్టారు. క్రింది లెవెల్‌లో కూడా సంపూర్ణంగా నాటు సారా నిషేధించాలని అంటే పోలీసు అధికారులే అధికారం చేయాలనే అభిప్రాయం మూలంగా

ఎస్.ఐ.లను ఇవ్వడం జరిగింది. ఈ విధంగా డ్యూయల్ ఫంక్షన్స్ జరిగాయి. ఈ లెవల్ ఫంక్షన్స్ వల్ల ఒక వైపు ప్రొహిబిషన్, మరోవైపు పోలీసు వారికి మొహమాటం ఏర్పడింది. This also has to be necessarily rectified. The Powers that are to be vested - that are to be given to the Police - should be specified and the powers vested in the Excise officers should be specified. There must be clear demarcation of the powers so far as Police Officers and the Prohibition-officers
11.30 అని చెప్పి తమరి దృష్టికి తెస్తున్నాను. - రెండవది, ఎగ్జంప్షన్స్ చూద్దాము. కల్లు
ఉ. విషయం కూడా మనవిచేస్తున్నాను. How are you going to solve the problem? how are you going to protect the interests of down-trodden Gowda community? What is the policy of theGovernment అనేది తెలుసు కోవాలి? ఎగ్జంప్షన్ విషయంలో కూడా చాలావున్నాయి. నేను హిందూ పేపరులో చూసాను. ఈ ప్రభుత్వం పైగా, అందరూ - సభ్యులు కూడా ప్రజల్లో నిలబడిచెబుతున్నారు; మా పార్టీ, మా సిద్ధాంతం అని చట్టాన్ని పెట్టినప్పుడు మనం వర్తింపుకోవాలి; మా సలహాలు వినండి. 10 నిముషాలు సమయం అయితే పోయింది ఏమీ లేదు. లెట్ అజ్ గో యిన్‌టు డిటేల్. పేద ప్రజలకు ఉద్రేకమైన ఉపన్యాసాలు చేయడం లేదు అసెంబ్లీలో నేను.

(ఇంటరప్షన్)

I would like to bring it to the notice of the Hon'ble Minister through you, Sir. In today's Hindu, a news item has appeared under the caption "Three jailed for consuming liquor". I would like to read one or two sentences: "In what might be the first conviction under the provisions of the A.P. Prohibition Ordinance, three persons were sentenced to undergo rigorous imprisonment for one month for consuming alcohol. The judgement was delivered by the Third Additional Magistrate, Mr. T. Sreerama Murthy at Kakinada, on Wednesday." This is the first case. I request the Hon. Minister to examine these things.

Now, I would like to refer to Chapter IV of the Bill which pertains to exemptions. Sub-clause (vi) of Clause 15 mentions that companies, corporations, institutions, industrialists, exporters, importers and similar such functionaries as may notified, who normally entertain foreigners, non-resident Indians and guests coming from outside the State in pursuance of their business activity or the activity connected with their institutions can also be given exemptions.

దీంట్లో స్పష్టంగా ఏమి చేయాలి, ఏమి చేయబోతున్నారో చెప్పలేదు. అంటే, ఇన్‌స్టిట్యూషన్స్‌కు, కంపెనీలకు గెస్టు పేరుతో, ఇండస్ట్రీస్ పేరుతో, సన్మానం చేసే సందర్భాలలో పార్టీలు ఏర్పాటుచేసే అవకాశం వున్నది దీంట్లో. ఇష్టం వచ్చిన ఇద్దరికి,

ముగ్గురికి వ్యాపారస్తులుగాని, ఇండస్ట్రియలిస్టులు గాని, కంపెనీవారు గాని అందరిని గదిలో కూర్చోబెట్టి త్రాగించి బయటకు పంపించే పద్ధతికి ఇప్పుడు కూడా పర్మిషన్ యిస్తారా? ఎలా చేస్తారు ఏమిటి అనేది చెప్పలేదు. Unless otherwise you come out with your decision, you cannot do it. This goes a long way. You cannot implement this by having such a large scope for exemptions. అది కూడా తమరు కంట్రోలు చేయవలసి వున్నదని మనవిచేస్తున్నాను. మా మిత్రులు అందరూ కూడా - జనార్ధనరెడ్డిగారు పర్మనెంటు సిస్టమ్ చెప్పారు. శ్రీ శశిధర్‌రెడ్డిగారు చెప్పారు. ఐదు వేల రూపాయలు యిస్తే పర్మిట్ ఇస్తారన్నారు. ఆరోగ్య సూత్రాల రీత్యా డాక్టర్ల దగ్గర సర్టిఫికేట్ తీసుకువస్తే పర్మిట్ యిస్తారు. పేదవారున్నారు; పేదవారికి, కార్మికులకు, 20 రూపాయలు సంపాదించుకునే కార్మికుడు వారికి ఆరోగ్య రీత్యా డాక్టరు దగ్గరికి వెళ్ళి 200, 300 రూపాయలు ముడుపులు చెల్లిస్తేనేగాని సర్టిఫికేట్ యివ్వడు. ప్రభుత్వానికి రూ. 5000 కట్టాలి అంటున్నారు. ఏ విధంగా, మీరు ఆరోగ్య సూత్రాలపై పేదవారికి, సామాన్య ప్రజానీకానికి ఎగ్జంప్షన్ యిస్తారు, ఆరోగ్య సూత్ర రీత్యా వారికి సౌకర్యాలు కలుగచేస్తున్నారు? భాగ్యవంతునికి ఒక సూత్రం, పేదవారికి ఒక సూత్రం అనే ఆలోచన కూడా మీరు చెప్పవలసివున్నది. దీనికి కూడా క్లియర్‌గా క్లారిఫికేషన్ యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నదని కూడా మీకు సవినయంగా మనవిచేస్తున్నాను.

So far as the detection, investigation and trial of offences are concerned, quite contradictory clauses are there. Clause 18 is with regard to powers of entry without search warrant: It is as follows:

"Whenver a Collector, any Prohibition Officer or any Police Officer, not below the rank of Inspector, any Officer in charge of a Police Station, has reason to believe that an offence under section 8 has been committed and that the delay occasioned by obtaining search warrant under section 17 will prevent the execution thereof, he may, after recording his reasons and the grounds of his belief, at any time by day or night enter and search any place and may seize anything found therein which he has reason to believe to be liable to confiscation under this Act; and may detain and search and, if he thinks proper, arrest any person found in such place whom he has reason to believe to be guilty of any offence under this Act." There is every possibility of misuse of this provision. అధికారులు యిష్టం వచ్చినట్లు ప్రైవేటు డీలర్ల దగ్గరికి పోయి సర్చి వారంటు లేకుండా

సోదా చేస్తారు. కానిస్టిట్యూషన్ ప్రకారం పబ్లిక్‌కు ఫండమెంటల్ రైట్స్ యిచ్చారు. ఐ.పి.సి., సి.పి.సి.లలో కూడా పోలీసు ఆఫీసర్లు సర్చి వారంట్ లేకుండా సెర్చి చేసే అవకాశం లేని పరిస్థితులో, డైరెక్టుగా ఆ పోలీసు ఆఫీసరు ఎవరినైనా సరే ఇంటిలోనికి పోయి సోదా చేసి, కక్ష సాధించడానికి, డ్రింకు చేశారని, బుడ్లువున్నాయని, సీసాలు వున్నాయని, కేసు రిజిస్టరు చేసుకోవడం జరుగుతుంది. This will go against the Fundamental Rights adumbrated in the Constitution and it will be struck down by the courts. We have to think over the matter. రాజమండ్రిలో ఒక లెక్చరరు ఏదో బారులోకి పోయాడు; వ్యాపారానికి సంబంధించిన వారు వున్నారు. పెన్షనులో వున్నారు; ప్రొహిబిషన్ వచ్చింది కాబట్టి, యిల్లు సర్చి చేసే పరిస్థితి, బాటిల్స్ ఉన్నాయి అని కక్ష సాధించే చర్యలు తీసుకోవడం – In Rajamundry, a Lectuter and his son were arrested for having in their possession liquor. The D.S.P. Mr. Kantha Rao raided the house of the Lecturer and recovered four bottles of liquor. This is another example, which I would like to bring to the notice of the Hon. Minister. యివన్నీ కూడా తమరు ఒకసారి చదువుకోవలసిందిగా మినిస్టరుగారిని కోరుతున్నాను. The powers of entry without search warrant, powers of entry and inspection, power to use force in case of resistance to entry and arrest of offenders and seizure of contraband liquor and articles without warrant are all contradictory. You are giving lot of powers to the police and prohibition officers and again you are providing for punishment of officers. How do you reconcile this? The powers vested in the police and prohibition officers should be clearly specified. You cannot have an arbitrary way of dealing with things. I request the Hon. Minister through you to reconsider all these provisions which are very very important and which infringe the Fundamental Rights guaranteed to the citizens. We have to control this social evil without interfering with the Fundamental Rights of the citizens and without going against the provisions of the Constitution. ఇంకొకటి కూడా మనం ఆలోచించవలసి వున్నది. వెన్ యు సే ఏ మాన్ యీజ్ ఇంటాక్సికేటెడ్ – బయటకు తీసుకువచ్చి సారా తాగాడో, నాటుసారా తాగాడో, లేక స్కాచ్, బ్లాక్‌లేబిల్ విస్కి తాగాడో, కల్లు తాగాడో ఎలా నిర్ణయిస్తారు? కల్లు తాగు తున్న వారి వాసన ఏవిధంగా ఉంటుంది, అనే పాయింటు మీద – దేర్ యీజ్ నో డిఫరెన్సు.

11·40 ఉ· హౌ యు ఆర్ గోయింగ్ టు కంట్రోల్? .... How are you going to deal with this type of cases? There is a possibility of every police

officer, every constable misusing this power and harassing those who are opposed to the ruling party, enter into their houses, register cases and thus increase litigation. These are the points to be considered so far as this issue is concerned.

Now, I will come to the other things. We have appointed a Coordination Committee at that time with the Collector, Joint Collector, Superintendent of Police and other people to watch the implementation of ban on arrack. Now, I request the Hon. Minister to constitute such a Coordination Committee, which will meet once in a week or a fortnight so as to consider the complaints that might come and implement the programme. If you have really faith in this, I request you to constitute such a Committee consisting high officials.

(Interruptions)

This is meant for all of us. The common man has to face the consequences. Even the M.L.As have to face the consequences. I am not abusing anybody. I am pointing out the lacunae inthe provisions of the Bill. Why do you laugh and interrupt? What-every you feel just and reasonable, you can take and the remaining you can reject. I am requesting the Hon. Minister to take into consideration all tese things before passing this very important Bill. మన ముఖ్యమంత్రి చెబుతున్నారు, గుజరాత్ రాష్ట్రంలో ప్రొహిబిషన్ పెడితే కేంద్రం సహాయం అందించనట్లుగా – కేంద్ర ప్రభుత్వం మీదదుమ్మెత్తి పోస్తున్నారు – కొన్ని వందల కోట్ల రూపాయల నష్టం వస్తుంది కాబట్టి యివ్వండని చెప్పి మాట్లాడుతున్నారు. మేము కూడా అడిగాము – శ్రీ విజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు. Nowhere it is given so far, either as subsidy or grant or loan by the Central Government to any State Government for the implementation of prohibition. డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో వున్నది. The State Government has to take advantage of the situation. We cannot seek any financial assistance from the Central Government so far this aspect is concerned. ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారికి ఎవరు చెప్పారో తెలీదు. మొరార్జీదేశాయ్ ఏ రాష్ట్రంలో ప్రవేశపెడితే ఎయిడ్, గ్రాంట్ యిచ్చారో తెలియవలసిన అవసరం వుంది.

Our Chief Minister has already requested. మొరార్జీదేశాయ్ సబ్సిడీ, లోన్ గ్రాంట్, ఎయిడ్ whatever you call it was given to any State to implement this prohibition. నేను కూడా అడిగాను. ప్రొహిబిషన్ పెట్టాము. సారా నిషేధించాము. రూ. 620 కోట్లు నష్టం వచ్చింది అని అడిగినప్పుడు The reply that we received was that so far the Government of India did not give any grant or assistance or loan or aid to any State Government regarding this prohibition policy. The Hon. Minister should clarify this issue. Already the Hon. Chief Minister has said that Sri Morarji Desai has given to some State Government. It is a very important issue which you cannot ignore. They are throwing the blame on the Government of India after taking advantage of prohibition. This is a social programme. That is why the Government of India is cooperation and you are not able to implement. అనేది కూడా తెలుసు కోవలసిన అవసరం వున్నది. నాకు తెలిసిన విషయాలు మనవిచేశాను. కమిటీలను కాన్స్టి ట్యూట్ చేయవలసిన అవసరం వుంది. మరో విషయం కూడా మనవిచేస్తున్నాను. 766 కేసులు – సుమారు 800 కేసులు సారా నిషేధం మూవ్‌మెంట్ సందర్భంగా మహిళల మీద కేసులు పెట్టడం జరిగింది. నాకు తెలిసినంతవరకు నేను మంత్రిని అయిన తరువాత, విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత 25 కేసులు తప్ప మిగతా 736 కేసులను మేము ఆనాడే రద్దుచేయడం జరిగింది. విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఆడువారి మీద కేసులను మేమే విత్‌డ్రా చేశామని చెప్పుకోవడం భావ్యం కాదు. గ్రేవ్ అఫెన్సెస్ ఉన్న చోట్ల తప్ప, మిగతా కేసులు మేము రద్దు చేశామనే మాట తమకు మనవిచేస్తున్నాను. ఇక్కడకు వచ్చిన తరువాత మా ప్రభుత్వం రద్దు చేసింది అని వారు అనడం, I don't like. At that time I did not interfere. The Hon'ble Speaker has not given me permission to intervene and point out all these things. అందువల్ల మేము మనవిచేసేది ఏమంటే వారు వచ్చిన తరువాత కేసులను విత్‌డ్రా చేసామని చెప్పడం అనేది శుద్ధ అబద్ధం. మేము రద్దు చేశామనే విషయం మరొకసారి మనవిచేస్తున్నాను. ప్రాపగాండా కమిటీలు వేశారు. ఆనాడు ప్రొహిబిషన్ పెట్టినప్పుడే చెప్పాను. We are prepared to include the political parties who have faith in the policy of ban on arrack and we have included. These are the fundamental points which you have to keep in mind. అందువల్ల నేను మనవిచేస్తున్నాను. ఇది చాలా ప్రధానమైన సమస్య. మద్య నిషేధం కోసం జరిగిన మహిళా ఉద్యమం, తద్వారా ప్రొహిబిషన్ రావడం, ఇది ఎలా సజావుగా అమలుజరుగుతుందనేది ప్రజలు గమనిస్తున్నారు. It is not the Bill, that is going to be passed, that will help. We require the cooperation of all sections of the society. యువత సహకారం, మహిళల సహకారం, విద్యావంతుల సహకారం, ఉద్యోగస్థుల సహకారం,

ప్రజల సహకారం కావాలి. ఎన్నో రకాల సహకారం వుంటేనే ప్రొహిబిషన్ అనే మహోన్నత ఆశయం నెరవేరుతుంది. ఈ సందర్భంగా మరొక విషయం కూడా మనవిచేస్తున్నాను. మేము సారాను నిషేధించినప్పుడు యింప్లిమెంటేషన్ విషయంలో కొన్ని రాజకీయపక్షాలు సహకరించలేదు. We are not that type. We are prepared to cooperate with the Government in this aspect. The Congress Party is committed to the policy and programme of prohibition since times immemorial - not only after Independence but even prior to Independence.

I request the Hon. Minister to take into consideration all the points which I have raised as they are reasonable. I hope he will definitely consider all these aspects. Thank you, very much.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా మహాశయా, ఈయొక్క 11.40 సంపూర్ణ సారా నిషేధ బిల్లును నేను బలపరుస్తున్నాను. అయితే ఈ సందర్భంలో ఇది ఉ. ఎఫెక్టివ్‌గా అమలుజరగాలన్నప్పుడు కొన్ని ప్రికాషన్స్ తీసుకోవడం, గతంలోని కొన్ని అనుభవాలు మీ దృష్టికి వస్తూ వుంటే, వాటిని సీరియస్‌గా తీసుకొని, అమలుజరపడం కోసం ప్రయత్నం చేయడం, అది ప్రభుత్వ విధి అని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు వెంకటరెడ్డిగారు చెప్పినట్లుగా కాంపోజిట్ మద్రాస్ స్టేట్‌లో వుండగా ఆంధ్ర ఏరియాలో నిషేధం వుండేది. ఆ నిషేధం తొలగించాలని అప్పట్లో పెద్ద ఆందోళన జరిగింది. ఒక రకంగా చెప్పాలంటే ఈ సమస్య మీదనే ప్రకాశంగారి మినిస్ట్రీ కర్నూల్‌లో పడిపోయింది. ఆనాడు ఈనాటు సారా ఉత్పత్తిని గ్రామీణ పరిశ్రమగా నడపడంవల్లనే దాని మీద శొంఠి రామమూర్తి కమిటీ నివేదిక ఆధారంగా రద్దుపరచడం జరిగింది. అధ్యక్షా మహాశయా, ఈ సమస్య చాలా జటిలమైన సమస్య. మన దేశంలోనే కాదు, ప్రపంచంలోని అన్ని దేశాలు ప్రయత్నం చేశాయి. ముందుగా ప్రయత్నం చేసింది రష్యా వారు. రష్యాలో విప్లవం వచ్చినప్పుడు కామ్రేడ్ లెనిన్ అమలుజరిపారు. తరువాత అది ఫెయిల్ అయింది. అమెరికాలో కూడా అమలుజరుపగా ఫెయిల్ అయింది. మొన్ననే గోర్బచేవ్‌గారు అమలు జరుపబోయారు. సోవియట్ యూనియన్ అంతటా పంచదార మాయం అయింది. ఇవన్నీ అనుభవాలు. ఈ అనుభవాలన్నింటినీ చెబుతున్నామంటే అర్థం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామని కాదు. ఎఫెక్టివ్‌గా అమలు జరపడంకోసం, ఈ అనుభవాలనుబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అంతదాకా ఎందుకు, అధ్యక్షా మహాశయా, మొన్న ఎన్నికల్లో ప్రభుత్వ సారా లేకపోయినప్పటికీ, ఛీప్ లిక్కర్ ఎప్పుడైతే ఎలా చేశామో, ప్రతి నియోజకవర్గంలో కూడా లక్షల విలువ గల ఛీప్ లిక్కర్ - శేషన్ మహాశయుడు ఉన్నప్పటికీ, ఆయన అనేక ఆంక్షలు పెట్టినప్పటికీ - ప్రవాహం లాగా ప్రవహించిన సంగతి వాస్తవం. ఇది అందరికి తెలిసిన విషయమే. ఎలక్షన్ రూల్స్‌లో పొందుపరచడమే కాకుండా, శేషన్ మహాశయుడు అనేక నిర్బంధాలు విధించినప్పటికీ దాన్ని ఎవరూ ఆపువేయలేకపోయారు.

డబ్బును ఆపు చేయలేకపోయారు. లిక్కర్‌ను ఆపుచేయలేకపోయారు. అది కూడా ఒక అనుభవం. పైగా ఈ సారాను డిస్ట్రిబ్యూట్ చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినా ఏమీ చర్యలు తీసుకోలేదు. భవిష్యత్తులో దీన్ని అమలు జరిపేది ఎప్పుడు? ముఖ్యంగా ప్రభుత్వం చట్టం మీద, పోలీసుల మీద, డిపార్ట్‌మెంట్ మీద ఆధారపడినట్లుగా కనబడుతోంది దీని డైరెక్షన్ అంతా. ఇది చాలా నష్టదాయకమైన డైరెక్షన్ అని నేను అనుకుంటున్నాను. ఇది అమలు జరపాలంటే ప్రజల మీద ప్రధానంగా ఆధారపడవలసి వుంటుంది. ప్రజల మీద, ముఖ్యంగా గ్రామీణ ప్రజలమీద ఆధారపడవలసి వుంటుంది. యాక్టులో కొన్ని కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లుగా చెప్పారు. జిల్లా కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం, మండల కమిటీలను జిల్లా కలెక్టర్ ఏర్పాటుచేస్తారని చెబుతూ మండల కమిటీల దగ్గర ఆగారు. మండల లెవెల్‌లో దొంగసారా ఉత్పత్తి కాదు. గ్రామాల్లో ఉత్పత్తి అవుతుంది. సముద్రం ఒడ్డున, అడవుల్లో ఉత్పత్తి అవుతుంది. అందువల్ల నేను మనవి చేసేది ఏమంటే ఉత్పత్తి అయ్యే దగ్గర తగు ప్రికాషన్స్ తీసుకోవడం, ఉత్పత్తిని ఆపు చేయడంవల్ల మాత్రమే ఈ నిషేధాన్ని పూర్తిగా అమలు జరపగలుగుతాము.

11.50 ఉ. గత అనుభవం ఏమిటి? దొంగసారా ఆ రోజులలో కృష్ణ లంకల్లో, గోదావరి లంకల్లో, అడవులలో ప్రతి చోట బట్టీలు పెట్టి సారా కాసి మొత్తం రాష్ట్రం అంతా నింపేశారు. ప్రభుత్వ తరం కాకుండా పోయింది. ఇప్పుడు మండలాల్లో కమిటీలు వేస్తామన్నారు. అందులో గ్రామ కమిటీలు వేయండి, వార్డు కమిటీలు వేయండి, వాటిలో స్త్రీలను మెంబర్లుగా వేయండి, వారికి కాన్‌స్టిట్యూషనల్ అధికారాలు ఇవ్వండి. అప్పుడు మాత్రమే దొంగసారా ఉత్పత్తిని అరికట్టగలుగుతాము. అలాగే చట్టాలలో ఉన్న అన్ని సెక్షన్లను అమలుపరచండి. మీరు కేవలం పోలీసు యంత్రాంగం మీద, డిపార్టుమెంటు అధికారుల మీద ఆధారపడితే చరిత్ర చర్విత చరణం అవుతుంది. ఇది కేవలం చట్టాల మీద ఆధారపడేది కాదు. ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. మారుమూల గ్రామాలలో కూడా ప్రచారం చేయడం ద్వారా దానివల్ల ఎంత నష్టమో చెప్పడం ద్వారా మాత్రమే గ్రామీణ ప్రజానీకం దానికి దూరం అవుతారు. గ్రామాలలో చీప్ లిక్కర్ కల్లు, సారా త్రాగేది రిక్షా కార్మికులు, కష్ట జీవులు, మట్టి పనిచేసేవాళ్ళు కాబట్టి కష్టపడి పనిచేసినందున వళ్ళు నొప్పులు ఉండి అవి తీసుకుంటే నొప్పులు తగ్గుతాయనే భావం ఉంది. అందుకని మెయినగా ఆర్టికల్ 47 క్రింద డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఆధారం చేసుకొని చట్టం ప్రవేశపెడుతున్నాము. సోషల్ ఈవిల్స్‌ను తొలగించాలి. పై తరగతి వాళ్ళు త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటల్స్‌లో త్రాగవచ్చు కానీ బడుగువర్గాల వారిని రక్షించాలంటే గ్రామీణ కమిటీలు, వార్డ్ కమిటీలు వేసి స్టాట్యూటరీ అధికారాలు ఇస్తే తప్ప కంట్రోలు చేయలేము. పోలీసు డిపార్టుమెంటు, రెవిన్యూ ఇతర డిపార్టుమెంటులవారు చేసేది కేవలం త్రాగేవాడికి 6 నెలల జైలు శిక్ష, లేక పోతే వెయ్యి రూపాయల దాకా జరిమానా వేయవచ్చు అని అన్నారు. వారి మీద వీరి ద్వారా ఈ చట్టం ఉపయోగిస్తున్నారు. అలాంటప్పుడు పోలీసు అధికారులు, రెవిన్యూ అధికారుల ద్వారా అమలుజరపడం అంటే మా మిత్రులు చెప్పినట్లు ఇవన్నీ కూడా గతంలో అమలులో

ఉన్నాయి. కాని బాధపడేది ఎవరు? ఫ్యాక్టరీ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రిక్షా కార్మికులు – వీరిని తీసుకువస్తారు – తప్పుడు కేసులు పెట్టి రికార్డులు చూపించడానికి. ఇది పేద వారికి వ్యతిరేకంగా కనిపిస్తున్నది. పేద వారికి వ్యతిరేకంగా అయ్యే చట్టంగా ఉంది. దీనిని సాల్వ్ చేయాలి. 6 నెలల పాటు ఒక కార్మికుడిని జైలులో పెడితే పెళ్ళాం బిడ్డలు ఏం కావాలి? శిక్ష తగ్గించడానికి, ఫైన్ తగ్గించడానికి ప్రయత్నం చేయండి. ముఖ్యంగా ప్రచారం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావడం ద్వారా మీరు సంపూర్ణ మద్య నిషేధాన్ని సంపూర్ణంగా అమలుజరపగలుగుతారు. ఆ రకంగా సమస్యలను చూడాలి. ఈ చట్టంలో వున్న కఠినమైన విషయాలను సవరించాలని మాత్రం మనవిచేస్తున్నాను. ముఖ్యంగా కొన్ని ఎగ్జంప్షన్స్ ఇచ్చారు. అవి కొంపముంచుతాయి. దెబ్బ తీస్తాయి. ఇతర రాష్ట్రాలనుండి వస్తే తాగాలని ఉందా? ఇతర దేశస్థులు మన దేశానికి వస్తే ఫారిన్ లిక్కర్ హోటల్స్‌లో పెట్టమంటే ఆ వంకతో చాలా సారా బయటకు వస్తుంది. మన చట్టంలో కొన్ని లోపాలున్నాయి. అందుచేత దానిని ఖాయంగా అమలుజరపాలి. ప్రజా కమిటీల ద్వారా ప్రజలకు హక్కులు ఇవ్వడం ద్వారా, చైతన్యాన్ని సృష్టించడం ద్వారా మాత్రమే అమలు జరుగుతుంది. ప్రపంచంలోని అన్ని దేశాల అనుభవాలు తీసుకోండి. ఇతర రాష్ట్రాలలో ఉన్న అనుభవం తీసుకోండి. ఇది కొద్దిగా సీరియస్‌గా ఆలోచించండి. పేద ప్రజలకు శిక్ష వేయడం, జైలులో పెట్టి హింసించే కార్యక్రమం చేయకుండా ప్రికాషన్స్ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక పాయింట్ కన్సిడర్ చెయాలి. విత్‌అవుట్ వారెంటు చెక్ చేయవచ్చు, ఇళ్ళ మీద దాడి చేయవచ్చు అన్నారు. ఫండమెంటల్ రూల్స్‌లో కానిస్టిట్యూషనల్‌గా నిలవదు. ఫ్యాక్షన్స్ ఉన్న, లిటిగేషన్స్ ఉన్న ఏరియాలలో దీనిని ఆధారం చేసుకుని ఇన్‌ఫ్లుయన్స్ చేసి ఇళ్ళ మీద దాడిచేయడం జరుగుతుంది. వారెంటు లేకుండా రాత్రిళ్ళు కూడా దాడి చేయవచ్చునంటే రాత్రిళ్ళు దాడి చేస్తే ఎన్నెన్ని ప్రమాదాలు జరుగుతాయో మీకు తెలుసు. రాత్రిళ్ళు దాడి చేయకూడదు. ఎట్ ఎనీ టైం అన్నారు. అందుచేత ఆ ప్రొవిజన్ మార్పు చేయాలి. ప్రధానంగా దీనిని అమలుపరచడం కోసం అన్ని రాజకీయ పార్టీలు మద్యనిషేధాన్ని ఒప్పుకుంటున్నాయి. అందరినీ ఇన్వాల్వ్ చేయాలి. జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో గుర్తించిన అన్ని రాజకీయ పార్టీలు, సోషల్ ఆర్గనైజేషన్స్, వుమన్ ఆర్గనైజేషన్స్ – అందరినీ ఇన్వాల్వ్ చేయడం ద్వారా ఎరాడికేషన్ ఈవిల్స్‌ను తొలగించి ఈ చట్టాన్ని అమలు చేయగలుగుతామని మనవిచేస్తున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:– అధ్యక్షా, ఈ చట్టం అమలుజరపడానికి ఆర్థిక వివరణ ఇవ్వలేదు. అది లేకుండా ఇది ఎట్లా ప్రవేశపెట్టారు. మీరు పరిశీలించండి. 1200 కోట్లు నష్టం వస్తుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టాన్ని చేయడానికి ఎంతో ఖర్చు అవుతుంది. ఇంత పెద్ద ముఖ్యమైన చట్టానికి ఆర్థిక వివరణ ఇవ్వకుండా ఈ బిల్లును ప్రవేశపెట్టడం బాగా లేదు. ఈ లోపాన్ని సవరించాలి. దానికి వివరణ చెప్పండి. మంత్రిగారితో జవాబు ఇప్పించండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– ఇస్తాము. వుయ్ విల్ గివ్.

శ్రీ జక్కా వెంకయ్య:– బిల్లు ప్రవేశపెట్టేటప్పుడే ఇవ్వాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆర్థిక వివరణ ఇవ్వకుండా బిల్లు వెల్లదు.

శ్రీ జక్కా వెంకయ్య:- ముందు మెమోరాండం ఇప్పించండి. తరువాత మాట్లాడతాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆర్థిక వివరణ ఇవ్వకుండా బిల్లును సభలో చర్చించడానికి లేదు. మీరు దానికి ఫర్వాలేదు అంటే ఇబ్బందులలో పడుతుంది. సభలో రూల్స్‌ను ధిక్కరించి చేస్తాము అంటే ఎట్లా? ఆర్థికంగా ఇన్వాల్వ్ అయినప్పుడు ఆర్థిక వివరణ ఇచ్చి తీరాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- దీనిని కన్సాలిడేటెడ్ ఫండ్స్‌తో చేస్తాము. ఎలాంటి ఖర్చు లేదు. కనుక దీనిలో వివరణ ఇవ్వలేదు.

శ్రీ జక్కా వెంకయ్య:- ఖర్చు లేదంటున్నారు. కన్సాలిడేటెడ్ ఫండ్స్ నుంచి ఇంత పెద్ద మొత్తం ఖర్చులు పెడతారా? బడ్జెటులో వార్చకుండా చేస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు. 3, 4 డి.ఐ.జి. లను నియమించబోతున్నామన్నారు. దానిమీద ఖర్చు లేదూ అంటూ ఎలా? ఎఫెక్టివ్‌గా చేయడానికి డి.ఐ.జి. లను నియమిస్తామన్నారు. ఎగ్జిస్టింగ్ స్టాఫ్‌ని తీసి వేస్తామన్నారు. అసలు మొదలే ఏమీ లేదంటే ఎట్లా? పోయేది ఏది? వచ్చేది ఏది?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఈ యొక్క ఇంప్లిమెంటేషన్ కోసం ఎగ్జిస్టింగ్ స్టాఫ్‌ని రీ స్ట్రక్చర్ చేయడం జరిగింది. అందుకని కొత్తగా ఫైనాన్సియల్ కమిట్‌మెంట్ లేదు. ఉన్న స్టాఫ్‌ని రీ స్ట్రక్చర్ చేసి చేయాలని చూస్తున్నాము.

12.00 ఉ. శ్రీ జక్కా వెంకయ్య:- ఆ వివరణ అయినా వ్రాయాలి కదా.

Sri Gade Venkata Reddy:- Sir, this is a Bill involving financial implications. Unless and until the financial implications are explained there is no use of discussing this Bill. Details of the total expenditure you are going to incur are not there in this Bill. What is the total loss we are going to sustain? It is better to give figures and the financial position also with regard to the loss sustained so as to know the real implications. Our Hon'ble Member Sri N. Raghava Reddy raised a point and it is valid. Unless and until financial commitment is given how to offer suggestions? If you circulate it even now it is better. The amendment also has not been circulated. Sir, both papers may be circulated.

అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యత గల విషయం. ఆర్థిక వివరణ లేకుండా చర్చించడం మంచిది కాదు. సోమవారానికి వాయిదా వేయండి.

Sri P. Ashoka Gajapathi Raju:- What is the problem? The Bill was introduced in the Assembly. How can you expect financial commitment for a non-revenue Bill? This is Prohibition Bill. It is moving from Excise to Prohibition. It is a matter of common sense. Where is the question of revenue? Prohibition does not yield any revenue.

Sri Gade Venkata Reddy:- Every Bill involving expenditure shall be accompained by a financial memorandum about the losses involved and the expenditure. They have to give an estimate of recurring and non-recurring expenditure involved in the Bill.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రొహిబిషన్ యాక్టు పకడ్బందీగా లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అప్పల సూర్యనారాయణగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు మా ప్రభుత్వంవస్తే టోటల్ ప్రొహిబిషన ప్రవేశపెడతాము అనే విషయం చెప్పిన తరువాత ఆంధ్రప్రజానీకం, ముఖ్యంగా స్త్రీలు ముందుకు వచ్చి....

(ఇంటరప్షన్స్)

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, తమరు రూలింగ్ యివ్వాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, మేము ఈ బిల్లు విషయంలో సంపూర్ణంగా సహకరిస్తాము. బిల్లు పాస్‌చేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మా మనవి ఒకటే. సరి అయిన పద్ధతిలో యింట్రడ్యూస్ చేసినట్లయితే, రేపు కోర్టుకు ఎవరయినా వెళ్ళినా స్టే రాదు. లేదా ప్రభుత్వానికి మరొక ఉద్దేశం వుంటే, అవకతవకలతో యింట్రడ్యూస్ చేస్తే, బలం వుంది కాబట్టి పాస్ చేసుకుంటామని అంటే మాకు అభ్యంతరం లేదు. కానీ మీ ఆశయం సిద్ధించదు. దీనిని పోస్టు పోన్ చేసి సోమవారం రియింటర్‌డ్యూస్ చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఒకసారి ఆలోచన చేయండి. రియింట్రడ్యూస్ చేయండి.

Sri Gade Venkata Reddy:- There are financial implications in the Bill. The financial memorandum has also not been circulated to the Memebrs. Procedure has to be adopted and if there is financial commitment it is necessary to give it. In so far as the consequences are concerned let the Minister clarify.

Sri P. Ashoka Gajapathi Raju:- What is the financial commitment? It is no more a revenue yielding department. It is Prohibition Department.

Sri Gade Venkata Reddy:- They are creating a large number of posts. Administration is there. They have created Police Officers' posts. Let the Minister clarify about it.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, మేము క్లియర్‌గా చెప్పాము. ఉన్న వారితోనే పేట్రన్ ఛేంజ్ చేస్తాము తప్ప ఎడిషనల్‌గా ఫైనాన్షియల్ యిన్‌వాల్వ్‌మెంట్ యిందులో ఏమీ లేదు. అందువల్లనే స్టేట్‌మెంట్ యివ్వడం జరగలేదు.

Sri Gade Venkata Reddy:- Can wetake it as an assurance that there will not be any financial commitment in implementing the Prohibition Policy?

Sri P. Ashoka Gajapathi Raju:- What exactly the Member wants, Sir? We are not able to understand.

Sri Gade Venkata Reddy:- We want clarity.

Sri P. Ashok Gajapathi Raju:- If you want to know as to how many certificates under medical grounds are issued we will tell. About revenue we cannot estimate because it is no longer a revenue Department. It is a Prohibition Department. We want to circulate it.

Sri Gade Venkata Reddy:- Let there be an assurance that ther will not be any financial commitment.

Sri P. Ashoka Gajapathi Raju:- It is a Prohibition Bill.

Sri Gade Venkata Reddy:- No. This is not way. This is very bad.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ ఎన్.టి. రామారావు తమకు రాష్ట్రంలో పరిపాలనకు అవకాశం యిస్తే తాము టోటల్ ప్రొహిబిషన్ యింప్లిమెంట్ చేస్తామని తెలియజేయడం జరిగింది. అత్యధిక మెజారిటీతో ప్రజలు పార్టీని గెలిపించిన తరువాత ప్రజాస్వామ్య దేశంలో సాధారణంగా ప్రజల యొక్క అభిప్రాయాలను ప్రతిబింబిస్తూ, ఎనాక్ట్‌మెంట్ పాస్‌చేసే గురుతర బాధ్యత ప్రభుత్వంపైన వుంటుందని తమద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా ప్రొహిబిషన్ విషయంలో ఆనాడు స్త్రీలు ఎలా స్పందించారో తమకు కూడా తెలుసు. గాంధీజీ స్వరాజ్య సముపార్జన సందర్భంలో అనేకసార్లు, అనేక సందర్భాలలో మద్య నిషేధం అమలుచేయాలనేది ఒక సిద్ధాంతంగా పాటించారనేది ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే ఆర్డినెన్స్ ఇష్యూ చేసింది. ఈనాడు ఆ ఆర్డినెన్స్‌కు సంబంధించి బిల్లు ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషం. ఇప్పటివరకు మాట్లాడిన సభ్యులు ప్రొహిబిషన్ విషయంలో తమతమ అభిప్రాయాలను చెప్పడమే కాకుండా, తమ పూర్తి సహకారం వుంటుందని చెప్పినందుకు చాలా సంతోషం. ఈ సందర్భంగా ఒక విషయం మనవిచేస్తున్నాను. గవర్నర్‌గారి స్పీచ్ మీద కూడా ఎమెండ్‌మెంట్స్ మూవ్ చేయలేదు. ప్రొహిబిషన్ బిల్లుకు సంబంధించి కూడా ఎమెండ్‌మెంట్స్ మూవ్ చేయలేదు కాబట్టి నేను అనుకుంటున్నాను, ఈ యాక్టు చక్కటి యాక్టు, సోదరులంతా ఒప్పుకున్నారనే అభిప్రాయం మా పార్టీకి కలుగుతుందని సభ్యులకు మనవిచేస్తున్నాను. మీ అందరికీ తెలుసు. Everybody isdemanding Prohibition.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎమెండ్‌మెంట్స్ యిచ్చాము.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అన్ని రాజకీయ పార్టీల వారు. ఈయొక్క ప్రొహిబిషన్ పూర్తిగా అమలుజరగాలనే విషయంలో తమ సహకారం తెలియజేసినందుకు సంతోషంగా వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా తమ దృష్టికి రెండు విషయాలు తీసుకువస్తున్నాను. సూచనలో ఒక విషయం తెలియచెప్పడం జరిగింది. Duty of the State is to raise the level of nutrition and the standard of living and to improve public health: The State shall regard the raising of the level of nutrition and standard of living of its people and the improvement of public health as its primary duties and, in particular, the State shall endeavour to bring about prohibition of the consumption, except for medicinal purposes, of intoxicating drinks and all drugs which are injurious to health. అని చెప్పి వ్రాయడం జరిగింది. అదే సందర్భంలో పెట్టుకుని ఈరోజు న్యూట్రిషన్ కోసం అని రెండు రూపాయల కిలో బియ్యం కార్యక్రమం ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈ ప్రొహిబిషన్ అన్నది డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో స్టేట్ పాలసీలో ఉంది కాబట్టి ఇవ్వాళ ఈ ప్రొహిబిషన్ అన్నది కూడా ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సోదరులను కోరేది సుమారు రూ. 2400 కోట్లు కాన్స్టిట్యూషనల్ డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో ఉన్న డ్యూటీ ఇవ్వాళ స్టేట్ గవర్నమెంట్ టేకప్ చేస్తున్నారు కాబట్టి It is the duty of the Central Government to cooperate with the State Government. That is why I am requesting them to share the burden. అన్నటు వంటిది నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందుకోసం నేను కాంగ్రెస్ పీపుల్‌కి ఈ

12.10 ఉ.

సందర్భంగా తెలియచెప్పేది ఏమంటే ఈ యొక్క న్యూట్రిషన్, టోటల్ ప్రొహిబిషన్ అన్నది మన మ్యాన్‌డెటరీగా ప్రజలకు తెలియచెప్పాలి. ఆరోజే ఈ ఇస్యూస్ బలపరిచారు కాబట్టి డెమక్రటిక్ పార్టీగా డెమక్రటిక్‌గా ఎన్.టి. రామారావుగారు ప్రజల తాలూకు అభిప్రాయాలను యాస్పిరేషన్స్‌ను ట్రాన్స్‌లేట్ చేస్తూ ఈ రోజు చట్టం తీసుకురావడం జరిగింది. ఇంతకు ముందు అనేక విషయాలలో పొలిటికల్ పార్టీ వాళ్ళు వారి మ్యానిఫెస్టో తెలియజేసేటప్పుడు చేయడం, ఎలక్షన్సులో గెలిచిన తరువాత వారి మ్యానిఫెస్టోను ఇంప్లిమెంట్ చేయకపోవడం జరిగేది. సుస్థిరత లేని పరిస్థితులలో ఇవ్వాళ ఎన్.టి. రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ మాతాలూకు పాలసీ – అందుచేత ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దీనివల్ల స్టేట్ ఎక్స్‌చెకర్‌లో డబ్బులు ఖర్చు పెట్టవలసిన అవసరం ఉన్నా కూడా మేము చేస్తామని ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయం. అందుకోసం స్టేట్ పాలసీలో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో ఉన్నటువంటి బాధ్యతా నిర్వహణలో ఈరోజు సెంట్రల్ గవర్నమెంటు ముందుకు వచ్చి కొంతవరకు డబ్బు ఇవ్వవలసిన అవసరం ఉంది. We are in the transition period now. ఇవ్వాళ చట్టంలో అనేకమైన మార్పులు తెచ్చి రూ. 2400 కోట్లు స్టేట్ వనరులు ఇవ్వాలంటే చాలా కష్టమయిన విషయం. మధ్యతరగతి కుటుంబాల వారి మీద టాక్సెస్ ఉండకుండా ఉండాలన్నప్పుడు ఖచ్చితంగా సెంట్రల్ గవర్నమెంట్ షేర్ చేసుకోవాలన్నది నేను కోరుకుంటున్నాను. గతంలో కూడా మొరార్జీ దేశాయ్‌గారు కూడా – అప్పుడు నేను స్టూడెంటుగా ఉన్నాను. ఆ రోజున నేను పేపర్లలో చదివాను. ఆ రోజు ఖచ్చితంగా ఏ గవర్నమెంటయినా సరే డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ కోసం స్టేట్ గవర్నమెంటు ముందుకు వస్తే మేము బర్డెన్ షేర్ చేస్తామని మొరార్జీ దేశాయ్‌గారు చెప్పడం నేను చూశాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అలా ఎప్పుడూ జరగలేదు.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:– నేను చదివాను. ఆవాళ పేపర్లలో వచ్చింది అని ఈ సందర్భంగా మనవిచేసుకుంటున్నాను. I have seen it as a student of Law at that time.... అందుకోసం ఇటువంటి చక్కనైన కార్యక్రమం చేసేటప్పుడు ఖచ్చితంగా సెంటర్ షేర్ చేసుకోవాలని నేను తెలియచేసుకుంటున్నాను. అదే విధంగా కొంత మంది చెప్పారు. వారెంటు లేకుండా కేసులు పోలీస్ ఆఫీసర్స్ బుక్ చేయవచ్చంటే పరిస్థితులు బాగోవు అన్నారు. దీనిమీద క్లియర్‌గా 4 సెక్షన్స్ ఉన్నాయి. ఒక సెక్షన్‌లో కలెక్టరు కాని లేక ప్రొహిబిషన్ ఆఫీసరు కానీ, నాట్ లెస్ దేన్ ఇన్ ది ర్యాంక్ ఆఫ్ సి.ఐ. – ఎక్కడయినా సరే ఇన్‌స్పెక్టర్ వెళ్లి వారెంటు ద్వారా వెళ్లి రాయవచ్చు. ఎక్కడయినా ఎమర్జన్సీ వచ్చినా, ఆ ఎమర్జన్సీలో అఫెన్సు కూడా జరిగితే పట్టుకోవలసిన గురుతర బాధ్యత ఉంటుంది కాబట్టి ఎస్కేప్ కావడానికి ఎటువంటి ఛాన్స్ లేకుండా వెనువెంటనే వెళ్లి పట్టుకోవచ్చు. ఎక్కడయినా సరే వెంటనే వెళ్లి పట్టుకోవలసి వచ్చినప్పుడు ఖచ్చితంగా రీజన్స్ రికార్డు చేయమని ఇందులో వ్రాసి ఉంది. అందుకోసం That Inspector or any officer who participated in the search should record the

reasons -అన్నది ఇందులో ఉందని చెప్పి నేను మనవిచేస్తున్నాను॥ దొంగలు పడి వెళ్లిపోయిన తరువాత పట్టుకోవడం చాలా కష్టం అని మీకు తెలుసు॥ అందుకని ఎమర్జన్సీ ఎమర్జెన్సీ ఉన్నప్పుడు వారెంటు లేకుండా వెళ్లి ఎవరయినా ఉంటే ఆ పరిస్థితులను రికార్డు చేయాలి॥ మళ్లీ ఈ సెక్షన్ కూడా పెట్టారు॥ ఎవరయినా సరే అతిక్రమించి ఎక్కడయినా తప్పు చేస్తే అటువంటి వాళ్ల మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది॥ ఇక్కడ Punishment for vexatious search or arrest - ఎక్కడయినా సరే ఆఫీసర్ తన డ్యూటీస్‌ను అతిక్రమించి మిస్చీఫ్ చేస్తే, వారెంటు లేకుండా ఎక్కడయినా సరే సెర్చ్ చేసి అధికార దుర్వినియోగం చేస్తే అటువంటి అధికారి మీద యాక్షన్ తీసుకుంటామన్నది కూడా ఈ చట్టంలో ఉంది కాబట్టి భయపడవలసిన అవసరం లేదు॥ ఇటువంటి విషయాలలో గతంలో కూడా అనేక ఇలస్ట్రేషన్స్ తీసుకువచ్చినప్పుడు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని వారెంటు లేకుండా వెళ్లే పరిస్థితుల్లో రికార్డు చేశారు॥ రీజనబుల్‌గా రికార్డు చేసే విధానం కూడా మన చట్ట సభలో అనేకసార్లు చేయడం జరిగింది॥ ఇవ్వాళ కూడా ఎగ్జంప్షన్స్ ఇవ్వడానికి కారణం ఏమంటే ఈరోజు అన్ని రాష్ట్రాలలో ఈ ప్రొహిబిషన్ కార్యక్రమం అన్నది చేయడం లేదు॥ సోషల్ ఈవిల్స్ ఉన్నటువంటి రాష్ట్రంలోనే ఈ ప్రొహిబిషన్ టేకప్ చేస్తున్నారు॥ సోషల్ కమిట్‌మెంట్ లేనటువంటి రాష్ట్రాలలో ప్రొహిబిషన్ లేకుంటే దానిమ్మీన ఆదాయం ఎక్కువ వస్తుంది॥ ఇటువంటి పరిస్థితులలో ఈ ఆదాయానికి సంబంధించినటువంటి బంగారు గుడ్లు పెట్టే దాని మ్మీన ప్రొహిబిషన్ పెట్టి ఈ సారాను నిషేధించడం అంటే ఎవరూ ముందుకు రారు॥ స్టేట్ రెవిన్యూ ఎక్కువ వస్తుందన్న ఉద్దేశ్యంతో వారు కూడా ఈ విధానం పెట్టడం లేదు॥ అటువంటి పరిస్థితుల్లో మనం ఈవాళ ఈ విధానాన్ని ఈ రాష్ట్రంలో పెట్టడం జరిగింది॥ ఎన్॥టి॥ రామారావుగారు నమ్మకంగా చెప్పారు॥ ప్రొహిబిషన్ మీద చెప్పింది చేస్తారన్న నమ్మకం ప్రజలకు ఉంది॥ ఈ సందర్భంలో ఇంకో విషయం మనవిచేయదలచుకున్నాను॥ వివేకానందగారు ఒక మాట చెప్పారు॥ ఎవ్రీ పెయిన్ విల్ గివ్ ప్లెజర్॥ ఏదయినా పెయిన్‌లో ఖచ్చితంగా ఆనందం ఉంటుంది కాబట్టి ఆ ఆనందం నుంచే బయట పడాలన్నప్పుడు There should be some pressure on that individual. ఈ యొక్క ప్లేజర్ నుంచి బయటపడడానికి ఈ పనిష్‌మెంట్ పెట్టడం సరయిన విధానం అని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను॥ చాలా వరకూ ఇల్లిటరసీ ఎక్కువగా ఉంది॥ చట్టంలో వ్రాసారు॥ కమిటీలు వేయాలని అన్నారు॥ ఈ కమిటీలు వేసి ప్రజానీకంలో చైతన్యం కలిగించాలంటే ముఖ్యంగా స్త్రీలు ముందుకు రావాలి॥ ఆరోజు స్త్రీలు ఈ ప్రొహిబిషన్ కావాలన్నారు॥ యాజిటేషన్స్ చేశారు॥ ముఖ్యంగా ప్రొహిబిషన్ ఇంప్లిమెంట్ అయ్యేటువంటి పరిస్థితులలో స్త్రీలను ముఖ్యంగా కోరుకునేది వారు ముందుకు రావాలి, ఈ కమిటీలలో పని చేయాలి॥ ఈ ప్రొహిబిషన్ ఇంప్లిమెంట్ చేయడానికి ముందు రావాలి॥ చాలా మంది ఇల్లిటరేట్స్ ఉన్నారు కాబట్టి చట్టంలో వుండే డిఫికల్టీస్ తెలియవు కాబట్టి వారికి తెలియ చేయవలసిన విధానం మన అందరి మీద ఉందని మనవిచేస్తున్నాను॥ దానిలో అన్ని పొలిటికల్ పార్టీలు పాల్గొని ఈ టోటల్ ప్రొహిబిషన్ కోసం ఒక చక్కని అవగాహన స్టేట్‌లో కలుగ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది॥ ముఖ్యంగా యువకులలో ఇన్‌టాక్సికేషన్ ఎక్కువ॥ డ్రగ్స్ ఎక్కువ వాడుతున్నారు॥ మేము ప్రొహిబిషన్ ఉన్న రోజులలో పుట్టాము॥

యువకులుగా ఉండి కూడా నేను ధైర్యంగా చెబుతున్నాను. సారా కానీ, బ్రాందీ కాని ఏమాత్రం అలవాటు కాకుండా ఉన్నాము. ఆరోజు స్టూడెంటుగా ఉన్నప్పుడు సారా మీద, ఆల్కహాల్‌మీద ప్రొహిబిషన్ ఉంది. ఆరోజు మేము టెంప్ట్ కాలేదు. ఎందుకంటే ఆవేళ ఒక విధమైన సోషల్ స్టిగ్మా అన్న భావన ఉండడం వల్ల మేమంతా ఖచ్చితంగా ఎస్కేప్ అయ్యాము. ఇటువంటి పరిస్థితిలో యువకులు టెంప్ట్ కాకుండా ఉండాలంటే తప్పనిసరిగా ప్రొహిబిషన్ ఇంప్లిమెంట్ చేయాలి. ఇంప్లిమెంట్ చేసేటప్పుడు షార్ట్ టైంలో కాదు. ఎందుకంటే ఆనాడు ప్రొహిబిషన్ ఉన్న తరువాత ప్రొహిబిషన్‌లో ఉన్న జనరేషన్ మళ్ళీ త్రాగుడు నేర్చుకోవడానికి ఎన్నో సంవత్సరాలు పట్టింది. ఒకసారి అలవాటు పడిన తరువాత దానినుంచి బయటపడడం చాలా కష్టం. ఈ విధానాలు చాలా కష్టం. కాబట్టి మనం ఇంప్లిమెంట్ చేసి వాళ్ళలో చైతన్యం తీసుకువచ్చి దానిలో ఉండే కష్టనష్టాలు తెలియచెప్పి మనం ఇంప్లిమెంట్ చేస్తే తప్ప ఇటువంటి చట్టాలు ఇంప్లిమెంట్ కావడం కష్టం. కాబట్టి అందరమూ కలసికట్టుగా దీనివల్ల వచ్చే కష్టాలను ప్రజానీకానికి తెలియచెప్పాలి. ఖచ్చితంగా స్త్రీలు ముందుకు వచ్చి ఈ ఎనాక్ట్‌మెంట్ చక్కగా ప్రజానీకానికి తెలియచెప్పే ప్రయత్నం చేయాలని చెబుతున్నాను. దీనిమీద ఎవరికీ భేదాభిప్రాయం లేదని మనవిచేస్తున్నాను. చక్కని బిల్లును చట్ట రూపంలో తీసుకువచ్చారు. ఎన్. టి. రామారావుగారు ఏదయినా చెబితే చేస్తారనే నమ్మకంతో ఆవేళ అందరికీ ఉంది. ఈనాడు ఎన్నికల ప్రణాళికలో చెప్పిన దానిని చేశారని రాజుగారికి కూడా తెలియజేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, 1995 జనవరి 16న పూర్తి మద్యపాన నిషేధం జరిగినందున ఈ బిల్లును నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. 1994 డిసెంబరు 29న గవర్నరుగారు ఆర్డినెన్సును జారీచేశారు. ఈ బిల్లు ఎందుకు వచ్చింది దానికి కారణం ఏమిటన్నది ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చాలా చక్కగా చెప్పారు. ఈ బిల్లు రావడానికి కారణం గాదె వెంకటరెడ్డిగారు చెప్పారు. 1937 లోనే మద్రాసు రాష్ట్రం ఉన్నప్పుడే ఈ మద్యపాన నిషేధం జరగాలని మా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది అందుచేత ఇవ్వాళ 30 సంవత్సరాల తరువాత మళ్ళీ పెట్టుకుని
12-20 ఇవ్వాళ మీరు పెట్టేది ఏమిటని చెప్పినట్లుగా నాకు అర్థం అయింది. అధ్యక్షా, కాంగ్రెస్
మ. వారు ఒక మాట అన్నారు. 1967లో, 1968లో, 1969లో కోస్తా జిల్లాల్లో మేము మద్యపాన నిషేధం పెట్టామన్నారు. అయితే అప్పుడు అది అమలుకాలేదు కాబట్టి, మేము విచ్చలవిడిగా వదిలివేశామని చెప్పారు. దాదాపు 37 సంవత్సరాలపాటు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ వారు పాలించారు. 7 సంవత్సరాలు మేము పాలించాం. అయితే వారు ఒక మాట అన్నారు "ఈ ఏడు సంవత్సరాల్లో మీరు ఎందుకు మద్యపానాన్ని నిషేధించలేదు" అని. మేము కూడ అదే అడుగుతున్నాము-1937లో ఈ దేశంలో విదేశీ వస్త్రాలు ఉండకూడదు, స్వదేశీ వస్త్రాలే కావాలి, స్వదేశీ వస్తువులే కావాలని చెపుతూ గాంధీమహాత్ముడు ఉద్యమాలు లేవదీస్తే, మీరు ఏమి చేశారని ప్రశ్నిస్తున్నాను. మీరు ఏమి వేయలేదే. వాటిని అమలుపరచలేదు. మరి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఏవి

చేశారు. రాష్ట్రాన్ని బాగుచేసింది ఏమిటి? మహిళలకు చేసింది ఏమిటి? ఆనాడూ మహిళలు సంపూర్ణ మద్య నిషేధం కావాలని గృహిణులుగా ఉన్న మహిళలు ఇళ్ళ నుండి బయటికి వచ్చి ఉద్యమాలు చేశారే, పిల్లా పాపలను ఎత్తుకొని ఉద్యమాలు చేశారే, ఎందుకు వారంతా వచ్చినట్లు అని ప్రశ్నిస్తున్నాను. సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలుచేస్తామని ఆనాడు గాంధీగారు అన్నారు. అంటే ఆ రోజు అన్న మాటను ఈ రోజు మీరు మరచిపోయారా అని అడుగుతున్నాను. బహుశా నాకు 6, 7 సంవత్సరాల వయస్సు ఉంటుంది. ఆనాడు మహిళలంతా కూడ ఎన్నో ఉద్యమాలు చేశారు. ఆనాడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని మీరు మద్యపాన నిషేధపు బిల్లు గురించి మాట్లాడే హక్కు మీకు లేదని అంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మీకు కూడ ఆ హక్కు లేదు. ఏడు సంవత్సరాలు మీరు ఏమి చేశారు? ఈ రోజే కళ్ళు తెరిచారా?

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

శ్రీ ఇ. సీతారామమ్మ:- ఈ రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం కావాలంటూ ప్రజలు పిలుపు ఇస్తే, మీరు ఏమి చేశారని అడుగుతున్నాను. మీరు ఏమి చేయలేకపోయారే. సారాను నిషేధిస్తామని చీప్ లిక్కర్ ప్రవేశపెట్టారు. అదీ వారు చేసింది అధ్యక్షా. కాంగ్రెస్ సంస్కృతిని, కాంగ్రెస్ సభ్యతను, కాంగ్రెస్ ఆచారాలను ఈ చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టి తెలియచేసుకొన్నారు అధ్యక్షా.

శ్రీమతి వి. రత్నకుమారి:- సారా ప్యాకెట్లను ప్రవేశపెట్టి, సినిమా హాళ్ళకి కూడ తీసుకొని వెళ్ళి తాగడాన్ని ప్రోత్సహించింది ఎవరమ్మా? అదేనా మహిళల మీద మీ ప్రేమ.

(గౌరవసభ్యురాళ్ళు శ్రీమతి వై. సీతాదేవి, శ్రీమతి వి. అరుణమ్మల నుండి అభ్యంతరం)

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- నేను మనవి చేసేది ఏమిటంటే, నేను 1989 వరకు గృహిణిగా ఉండి బయటకు వచ్చాను. ఆనాడు ఉన్న పరిస్థితులు నాకు కొంచెం జ్ఞాపకం ఉన్నాయి. వారు ఏమి చెప్పారంటే మేము ఢిల్లీ వెళ్ళి అక్కడ ఏ విధంగా మద్యపాన నిషేధం అమలు జరుగుతుంది పరిశీలిస్తామన్నారు. ఢిల్లీకి ఎందుకో నాకు అర్థం కాలేదు. అక్కడ ఉన్న పరిస్థితులన్నింటిని ఆలోచించి మన రాష్ట్రంలో కూడ పెడతాం అన్నారు. ఈ రాష్ట్రంలోని మహిళలు అడిగితే, ఢిల్లీకి ఎందుకు వెళ్ళవలసి వచ్చింది? ఇతర రాష్ట్రాలలో ఎందుకు తిరగవలసి వచ్చింది? మన రాష్ట్రం వాళ్ళు వేరే రాష్ట్రాలకు ఎందుకు వెళ్ళవలసి వచ్చిందని నేను అడుగుతున్నాను. ఇది తెలుగు రాష్ట్రం. ఇది ఆంధ్రప్రదేశ్. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న మహిళలు ఉద్యమిస్తే, మేము ఢిల్లీకి వెళ్ళి చూసి వస్తామంటూ కాలయాపన చేశారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఢిల్లీ చూడటానికి వెళ్ళలేదు, ఢిల్లీలో ఏ విధంగా ఇంప్లిమెంటు చేస్తున్నారో చూద్దామని వెళ్ళాం.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- సబ్-కమిటీలో రోశయ్యగారు కూడ సభ్యులుగా ఉన్నారు. సారా తీసేస్తామని వారు చెప్పారు. అయితే ఆయన కొన్ని నిబంధనలు పెట్టారు 20 ఏళ్ల వయస్సు వాళ్ళు త్రాగకుండా చేద్దామా,- లేకపోతే అంతకు పైబడిన వార త్రాగకుండా చేద్దామా లేక ఎవరిని త్రాగనిద్దామంటూ చాలా నిబంధనలు పెట్టారు అధ్యక్షా, అదే సందర్భంలో ఒక మాట అన్నారు - పోన్ రేషన్ కార్డులమీద ఇద్దామా అని కూడ అన్నారు. ఏ యే వారాల్లో పెడదామని కూడ ఆలోచించారు. శనివారం పెడదామా, లేకపోతే మంగళవారం నిషేధిద్దామా అని చాల చాల ఆలోచించారు. మాకు సారా వద్దు, మద్యం వద్దు అంటూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉద్యమం లేవదీస్తే ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా? ఈ రకంగా మమ్మల్ని బాధపెట్టారు అధ్యక్షా. వారు చెప్పింది ఏమీ లేదు కాని మూడు నెలలు దేశమంతా తిరిగి తిరిగి వచ్చారు తప్ప. మరి వారు మహిళలకు ఇచ్చిన బహుమానం ఇదా? అంచెల వారీగా తీసేస్తామన్నారు-గాదె వెంకటరెడ్డిగారు. అలా అని చెప్పి ఎలక్షన్స్‌దాకా గడపనిచ్చారు. మాకు అప్పుడే అనుమానం కల్గింది వీరు చేయలేరని. మేము చెప్పాం - ఇప్పటికైనా ఈ సంప్రదాయాన్ని మరచిపోండి, ఈ సంస్కృతిని మరిచిపోండని. కాని వారు వినలేదు. బాపిరాజుగారు ఇక్కడే ఉన్నారు. ఆయన 12 డిస్టిలరీలకు, 12 బ్రూవరీలకు లైసెన్సులు ఇచ్చారు.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, లెట్ మీ క్లారిఫై. నేను 24 డిస్టిలరీలకు బ్రూవరీలకు ఆనాడు లైసెన్సులు ఇచ్చానని చెప్పారు...

(స్పోర్టివ్‌గా తీసుకోమని తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ కె. బాపిరాజుకు సూచించగా)

నేను చాల స్పోర్టివ్‌గానే తీసుకొంటాను. నాకు ఆటల పోటీల్లో 500 సర్టిఫికేట్లున్నాయి. అలాగే ఆటల్లో 500 సార్లు ఓడిపోయాను కూడ. అప్పుడు ఇప్పుడు కూడ నవ్వుతూ పోయే వాడినే. ఆనాడు బాధతో పోయినా మళ్లీ హాయిగా నవ్వుతూ ఇక్కడకు వచ్చాను. కాబట్టి నేను అనే మాటను కూడ మీరు స్పోర్టివ్‌గానే తీసుకోవాలి. లైసెన్సులకు సంబంధించిన ఫైలు చాల కాలం పెండింగ్‌లో ఉన్నది. అప్పుడు కూడ నేను వివరాలు చెప్పాను. ఆ ఫైలు
12-30 నేను డీల్ చేసింది కాదు. ప్రస్తుతం ఆ వివరాల్లోకి వెళ్లను కాని... అప్పుడు నేను
మ. ఎక్సైజు మినిస్టరుగా ప్రతి రూపాయి రాష్ట్రానికి కావాలనే బాధ్యతతో నేను చేశాను. నాకు అందులో యింకో దురుద్దేశం లేదని కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీస్‌లో తేలిపోయింది. దయచేసి పదే పదే ఆ విషయం ఎత్తవద్దని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, I intend to intervene in thhe matter. My request to Hon'ble Members, particularly my good friend Sri Bapi Raju garu that what all he spoke on the Floor of the House at that time as a Minister in the Government has been reproduced by the Hon'ble Member. He resigned in a dramatic way and he said it was his personal decision; if I remember subject to correction.

**Sri K. Bapi Raju:-** Even Now, I am telling that there is no question of drama in it.

**Sri P. Ashoka Gajapathi Raju:-** She is just quoting, she is not going beyond that. Actually, to my mind, the discussion on this Bill itself has gone haywire. The first Speaker, the Hon'ble Ex-Minister for Excise himself did not confine to the clauses of the Bill. He went into the history and geography, So similar history and geography the House has gone into. I request all Members cutting across the party lines to kindly come back to the clauses of the Bill so that the discussion would be more meaningful.

**Sri K. Bapi Raju:-** I request the Hon'ble Minister also to be more wise.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- అధ్యక్షా, నేను ఏ సోదరులకూ బాధ కలిగించే విధంగా మాట్లాడలేదు. కాని తర్వాత జరిగే విషయాలు కూడా మాట్లాడదలచుకోలేదు. మాకున్న బాధను వ్యక్తం చేశాను. వారు తర్వాత ఏం చేశారు, ఎక్కడ వున్నారు, మళ్ళీ ఈ హౌస్‌కు ఎలా వచ్చారు అని నేను చెప్పను. మాకున్న బాధను మేము చెప్పాము. మహిళా శాసన సభ్యురాలిగా రాష్ట్రంలో మహిళల తరఫున చెప్పాననని మనవిచేస్తున్నాను. ఇకపోతే అధ్యక్షా, గాదె వెంకటరెడ్డిగారు చెప్పారు. మేము బాగానే పరిపాలించామని, సారాను నిషేధించామని యింకా ఏమో చేశామని ఇంకేమి కావాలని అన్నారు. వారు 1993 అక్టోబరు 28న రిటైలు వ్యాపారస్థులకు లైసెన్సు పెంచింపుల వల్ల ప్రభుత్వానికి 68 కోట్ల రెవిన్యూ వస్తుందని, 28 బార్‌లకు లైసెన్సులు యిచ్చారు. ఒక పక్కన ప్రొహిబిషను పెట్టండి బాబో అని మేము ఏడుస్తూ వుంటే మీరు 28 బార్లకు లైసెన్సులు యిచ్చారు. ఇది ఎక్సైజు మినిస్టరుగా మీరిచ్చిన స్టేట్‌మెంట్. నేను ఎక్సైజు మినిస్టరును కాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మాకు అర్థంకావడం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- నేనప్పుడు ఎక్సైజు మినిస్టరును కాను. మీరే, పంచాయతీకి 2 చొప్పున 5,100 షాపులు ఇచ్చారు. పెద్ద పంచాయితీలకు లక్షా యాభై వేలు, చిన్న పంచాయతీలకు 75 వేలు చొప్పున ఫీజుతో లైసెన్సులు యిచ్చారు.

**Sri Gade Venkata Reddy:-** She is misleading the House. She cannot say things which are far from truth in the House.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మిస్టర్ స్పీకర్:- రెండు నిముషాలలో ముగించండమ్మా.

శ్రీ ఇ. సీతారామమ్మ:– నాకు ఏ శాసనసభ్యుని మీద బాధలేదు. బాధల్లా ఎందుకు అమలుజరగడం లేదనే. ఆబ్కారీకి 909 కోట్ల రూపాయల రెవిన్యూ వస్తుంది కాబట్టి మేము అన్ని షాపులకు యిచ్చామని అన్నారు. కోట్లు కోట్లు అంటున్నారు, మీ కోట్లు చల్లగుండ. సారా మీద తెచ్చుకుంటారా ఆదాయం? ఈ కోట్లు వద్దు పాడూ వద్దు. మా సంసారాలు బాగుపడాలి, మా బిడ్డలు బాగుపడాలి అని రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున దద్దరిల్లేలా చెప్పాం. మాకు 909 కోట్ల ఆదాయమని గాదె వెంకటరెడ్డిగారు చెబుతున్నారు. ఇదంతా కూడా వారి ప్రభుత్వంలో జరిగిన దుర్వినియోగమే. ఆ రోజు వారేం చేశారు? ఏం ఘనకార్యం చేశారు? మేమే బిల్లు తెచ్చాం, మేమే మద్యపాన నిషేధం చేశామని చెప్పుకునే మంత్రివర్యులు ఈ స్టేట్‌మెంట్ వారిచ్చిందే.

ఇకపోతే, కృష్ణారెడ్డిగారు గంజాయి పండించారు. రెండున్నర ఎకరాల్లో పండించారు. అసలు ఈ దేశంలో గంజాయి పెంచుతారన్న విషయమే అంతవరకూ తెలియదు నాకు. ఆనాడు సభలో 5 గంటల పాటు దీనిమీద చర్చ జరిగింది. గంజాయి గురించి అడిగితే, మమ్మల్ని బయటకు గెంటారు. సస్పెండు చేశారు. మమ్మల్ని 9 సార్లు సస్పెండు చేశారు. 52 డిమాండ్స్ వుంటే 46 డిమాండ్లను వారే ఆమోదించారు. ఈ శాసనసభలో అడుగుతున్నాను, ఖజానా నుంచి ఒక్క పైసా కూడా తీయకుండా మేము ప్రతిపక్షంగా వుంటే, 46 డిమాండ్లను చర్చ లేకుండా గిల్లిటిన్ చేశారు, అందుకే ప్రజలే మీకు ఈ శిక్ష విధించారని చెబుతున్నాను. నెల్లూరులో అక్కడ ఉన్న మహిళల మీద దౌర్జన్యాలు చేసి, లాఠీ చార్జి చేసి, జైళ్లలో పెట్టి, గర్భిణీ, స్త్రీలను కూడా కొడుతున్నారని మేము చెప్పి చర్చ తీసుకోమంటే····

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి. కన్‌క్లూడ్ చెయ్యండి.

12.40 శ్రీమతి ఇ. సీతారామమ్మ:– మద్యపాన నిషేధం గురించి రెండు రూపాయల కిలో మ. బియ్యం గురించి ఎగతాళి చేస్తూ, మీరు ఏవిధంగా చేస్తారో చెప్పండి, ఎట్లా చేస్తారో చెప్పండి అని అంటే ఏ విధంగా చేస్తున్నామో చూస్తున్నారు మీరంతా. మన రాష్ట్రంలో వున్న కొనుగోలు భూములన్నింటికి సక్రమంగా రిజిస్టరు చేసుకోవడం జరిగితే ఎంతో ఆదాయం వస్తుంది. మీరు ఈ 5 సంవత్సరాల కాలంలో ఆ భూముల గురించి ఎప్పుడయినా ఆలోచన చేశారో అని అడుగుతున్నాను. చేస్తే కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. చెక్‌పోస్టుల ద్వారా ఎక్కువ ఆదాయం రావడానికి అవకాశం ఉంది. వాటిని తీసుకువెళ్ళి 99 సంవత్సరాల లీజుకు ఇవ్వడం ఏమిటి అధ్యక్షా? మైనింగ్ సెస్ గానీ, పే టీల్ సెస్‌గానీ, రిజిస్ట్రేషన్ ఖర్చులు కానివ్వండి, అటవీ సంపద ఇవన్నీ మనం సక్రమంగా చూసుకుంటే కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య (ఆలూరు):– అధ్యక్షా, ఈ మత్తు పదార్థాల నిషేధబిల్లు ప్రవేశపెట్టడాన్ని మాపార్టీ పూర్తిగా సమర్థిస్తున్నది. ఆంధ్రదేశంలో 1992 సంవత్సరంలో సారా నిషేధించాలని కోరుతూ, నెల్లూరు జిల్లా దూబగుంటలో మహిళలు ఉద్యమాన్ని

చేర్చకుండా కాచే పాత్రలు, దానికి కావలసిన సరంజామా అనిచెప్పారే తప్ప దొంగసారా కాచడం గురించి ఎందుకు చెప్పలేదో మంత్రిగారు వివరించాలి. 1968 చట్టం సెక్షన్ 13లో సబ్ క్లాజ్ 'ఎ' నుండి 'ఎఫ్' వరకు, అదే విధంగా 14 సెక్షన్‌లో వున్న వాటిని ఈ బిల్లులో యధాతధంగా చేర్చాలని కోరుతున్నాను. ఆవిధంగా లేకపోతే, ఇప్పుడు కొత్తగా నియమించే ఎక్సయిజ్ ఆఫీషియల్స్‌కు దొంగసారా కాచేదాని మీద దాడిచేసే అధికారం ఈ కొత్త చట్టం ద్వారా సంక్రమించదు. దొంగసారా నిరాఘాటంగా కాచుకోవచ్చు. దొంగసారా కాచే వారికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ రోజు దొంగసారా కానీ, సారా కానీ ఏదయినా నిలువ ఉందని ఇన్ఫర్మేషన్ ఇచ్చేవారు ముందుగా ఈ కొత్త చట్టప్రకారం ప్రమాణం చేయవలసి ఉంటుంది. ఇన్ఫర్మేషన్ చెప్పేదే కష్టం అయితే, ఆఫీసర్ వద్దకు వచ్చి ప్రమాణంచేసి సమాచారం ఇవ్వాలని నిబంధన పెట్టడం అనేది వున్నందున ఎవరూ ముందుకు వచ్చి సమాచారం అందించరు. ఈ నిబంధన ప్రజలను ప్రోత్సహించేది కాదు. ప్రజలను ఇరకాటంలో పెట్టేదానికి, దొంగసారా కాచేవాళ్ళకు, దానిని చేసేవాళ్ళు, రౌడీలను పెట్టుకొని, మాఫియా గ్యాంగులను పెట్టుకొని, దౌర్జన్యం చేసి, ప్రజలను బెదరగొట్టేదానికి అవకాశం ఉంది. కాబట్టి ఈ విధంగా ప్రమాణం చేయాలని పెట్టిన నిబంధనను మంత్రిగారు
12.50 తొలగించాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఆఫీసరు ముందు ప్రమాణం వేసి ఇన్ఫర్మేషన్
మ. చెప్పాలి అనే క్లాజును తొలగించాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. త్రాగిన వారికి శిక్ష విధించాలి అనే నిబంధనను పెట్టారు. అందువల్ల ఇది వారి చేత త్రాగుడు మాన్పించడానికి కాకుండా, ప్రజలలో త్వరగా ఈ మద్య నిషేధ చట్టంపై వ్యతిరేక భావంకలగడానికి దారి తీస్తుందని మా అభిప్రాయం. ఇది నాలుగు దశలుగా అమలుజరగాలని మేము చెబు తున్నాము. మొట్టమొదటిది, తొలిసారి త్రాగిన వాడిని ఆసుపత్రికి పంపించి, త్రాగుడు మాన్పించేందుకు చికిత్స చేయించడం అనేది ప్రభుత్వం యొక్క విధ్యుక్తధర్మంగా నేను మనవిచేస్తున్నాను. అంతేకాని త్రాగిన వాళ్ళకు జైలు శిక్ష కాని, లేక రూ. 500/- జరిమానా కాని విధించవచ్చు అని చట్టం చేయడం వల్ల ఈ సామాజిక రుగ్మతను నిర్మూ లించలేము. పైగా ఇది త్వరగా విఫలం అయిపోవడానికి దారితీస్తుందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అందుకని మొదటిసారి త్రాగిన వారిని ఆసుపత్రికి పంపించి చికిత్స చేయించాలి అనేది బిల్లులో మొదటగా చేర్చాలి అని మనవిచేస్తున్నాను. రెండవ సారి అతను తిరిగి అదే నేరం చేస్తే ఒక నెల జైలు శిక్ష విధించాలని చెబుతున్నాను. అదే విధంగా మూడవసారి, నాల్గవసారి, రెగ్యులర్‌గా త్రాగుతూ వుంటే, వారికి మీరు చెప్పిన నిబంధనను అమలుపరచవచ్చునని మనవిచేస్తున్నాను. ఈ నాలుగు దశలను మంత్రిగారు బిల్లులో చేర్చి ఈ సామాజిక రుగ్మతను పారద్రోలడానికి ప్రభుత్వం ఒక 'ఫేజ్డ్ మేనర్' లో జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

అదే విధంగా, ఈ బిల్లులో ఉన్న ఇంకొక ముఖ్యమైన లోటు ఏమిటంటే, ఏ ఆఫీసరు అయినా సెర్చ్ చేయడానికి వెళ్ళినపుడు ఆ దొంగసారా కాని, అక్రమ నిల్వలు కాని అతనికి పట్టుబడినట్లయితే అరెస్టుచేసిన బెయిలు మీద ఒదిలిపెట్టవచ్చు, అని ఉంది. ఇది ఎక్కడకు దారితీస్తుంది? వెళ్ళడం, దాడిచేయడం, లంచం తీసుకుని ఒదిలిపెట్టడం అనే

దానికి దారితీస్తుంది. కరప్షన్ పెరుగుతుంది. ఆ రెండు క్లాజులలోని పాయింట్లను సవరించక పోయినట్లయితే, ఖచ్చితంగా ఇది అవినీతికి దారితీసి, ఏ ఉద్దేశ్యంతో అయితే ప్రభుత్వం ఈ మద్యపాన నిషేధ చట్టాన్ని అమలుపరచదలచుకుందో, అది త్వరగా విఫలం అయిపోవడానికి దారితీస్తుందని నేను మనవిచేస్తున్నాను. అందువల్ల ఏ ఆఫీసరు అయినా సరే, వారెంటుతో కాని, వారెంటు లేక కాని అరెస్టు చేసినపుడు సరియైన ఆధారం ఉంటే కోర్టులో పెట్టడం అనేది ముఖ్యమైనది. అందుకని, దానికి అనుగుణంగా కోర్టులో ప్రొడ్యూస్ చేయాలి అనే పద్ధతి ఉండాలి. ఎందుకంటే ఈ కాగ్నిజబుల్ అఫెన్స్ క్రిందకు వస్తుందని చెప్పడం జరిగింది కాబట్టి దీనిని తప్పకుండా కోర్టులో పెట్టాలి. కోర్టులో పెట్టకుండా అరెస్టింగ్ ఆఫీసరు బెయిల్ ఇవ్వడం అనేది అవినీతికి దారితీస్తుంది. దీనిని మంత్రిగారు లోతుగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

అదే విధంగా ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, సెక్షను-ఎ లో 'లిక్కర్ కంటెయిన్స్' అని చెప్పి ఉన్నారు. అది వేగ్‌గా ఉంది. టానిక్స్‌లో 10 శాతం లిక్కర్ వాడతారు. ఇది టానిక్స్‌కు కూడా వర్తిస్తుందా? దీనిని మంత్రిగారు క్లారిఫై చేయాలి. అందుకని ఒక చట్టాన్ని ప్రవేశపెట్టినపుడు దానిని సమగ్రంగా ఆలోచించి చేయడం మంచిది. టానిక్స్‌లో కూడా 10 శాతం ఆల్కహాల్ కలిసి ఉంటుంది కాబట్టి దానిని మినహాయిస్తారా, లేదంటే ఒక పోలీసు లేదా ఎక్సైజ్ అధికారి టానిక్స్ కలిగిన వారిని తీసుకుపోయి కేసులు పెడతారా విశదీకరించి చెప్పాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా, గాంధీగారు కల్లు మానండని పెద్ద ఉద్యమాన్ని నడిపారు, కల్లును నిషేధించారు. ఈ రోజు కల్లు లక్షలాది మంది గీత కార్మికుల జీవనోపాధితో ముడిపడిన సమస్య కాబట్టి కల్లును నిషేధించడం లేదనే మాట ప్రభుత్వం చెబుతున్నది, దానిని మా పార్టీ కూడా బలపరుస్తోంది. అయితే ఈ కల్లును గీత కార్మికుల వృత్తి సమస్యగా ప్రధానంగా ప్రభుత్వం తీసుకుని, దీనిని రెండు రకాలుగా పరిష్కరించవచ్చునని మా అభిప్రాయం. కల్లును మత్తు క్రింద కాకుండా నీరా క్రింద మార్చే అవకాశం ఉంది. నీరా క్రింద మార్చి, దానిని ప్రభుత్వమే ఇప్పుడు మిల్క్ సొసైటీలు పెట్టినట్లు జిల్లాకు ఒక చోట ఒక ఫ్యాక్టరీ పెట్టి, ఈ నీరా కలెక్టు చేసుకుని, దాని నుంచి చక్కెర కాని, బెల్లం కాని, మొలాసిస్ కాని, ఈ రకమైన బై ప్రొడక్ట్సు తయారుచేసి గీత కార్మికులకు వృత్తి నిలపవచ్చు. ఈ పాయింట్‌ను గౌరవ మంత్రిగారు గమనించి, ఒక కమిటీని వేసి, కల్లు ప్రమాదం గురించి లోతుగా అధ్యయనం చేసి, గీత కార్మికులకు వృత్తి కాపాడేటటువంటి విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇటువంటి గీత కార్మికులు కల్లు మానివేసేటపుడు, వారి వృత్తి పోయినపుడు, వారికి అదనంగా, ప్రత్యేకంగా భూములు పంచడం కాని, లేదా వారికి అప్పులు ఇచ్చి, వేరే విధాలుగా సహాయం చేయడం చేయవచ్చు. కల్లులో కల్తీ కల్లు ఉంది – 'ఎక్స్‌ప్లీ టాడీ' అని చెప్పారు కాని, ఈ కల్తీ కల్లు నిషేధించడానికి కఠినమైన చర్యలు తీసుకోవడానికి ఈ

చట్టంలో ఏ క్లాజు కూడా చేర్చలేదు. ఎందుకు చేర్చలేదని అడుగుతున్నాను. మంచి కల్లు అయితే త్రాగినా పరవాలేదు. ఈ హైడ్రోక్లోరైడ్ కలిపిన కల్లు త్రాగితే చచ్చిపోతారు. ప్రతి సంవత్సరం ఈ రకమైన కల్తీ కల్లు త్రాగిన రోగులు కనీసం వంద మంది, రెండు వందల మంది ఆసుపత్రులలో చేరుతున్నారు. కల్లు గ్రామీణ ప్రాంతాలలో ఉంటుంది. కల్లు గ్రామీణ ప్రాంతాలలో అమ్ముకోవచ్చు. హైదరాబాదులో కాని, మునిసిపాలిటీ ప్రాంతాలలో కాని కల్లు యొక్క అవసరం ఏముంది? అందుకని, ఇటువంటి కార్పొరేషన్లకు కల్లును తీసుకువచ్చి, కల్తీ కల్లు అమ్మే పెద్ద కాంట్రాక్టర్లు, ధనవంతులు ఉన్నారు. వారు కల్తీ కల్లు చేసి, ప్రజల ఆరోగ్యం పాడు చేస్తున్నారు. అందుకని, ఈ కల్లు విషయంలో మునిసిపాలిటీలను, కార్పొరేషన్లను మినహాయించాలని నేను చెబుతున్నాను.

చట్టాన్ని అయితే నేను బలపరుస్తున్నాను కాని, ఇది హడావిడిగా అసమగ్రంగా తెచ్చిన చట్టమని చెప్పక తప్పదు. ఇప్పుడైనా కాని, దీనిని సోమవారం నాటికి వాయిదా వేసి, అన్ని పార్టీల ప్రతినిధులతో మంత్రిగారు కూర్చుని, దీనికి మీరు సవరణలు తీసుకువస్తే బాగుంటుంది. సోమవారం సమగ్రమైన చర్చ జరిపి బిల్లును రూపొందిస్తే బాగుంటుంది; అని నా సలహాగా చెబుతున్నాను. ఇంక రెండో విషయం, ఇప్పుడు చాలా సవరణలు మంత్రిగారు ఇచ్చారు. వాటిమీద మాకు సవరణలు ప్రవేశ పెట్టడానికి అవకాశం ఉండాలి. అందుకని, మాకు మళ్లీ సవరణలు పెట్టడానికి అవకాశం కల్పించి, అన్ని పార్టీల ప్రతినిధులతో కూర్చుని చర్చ జరిపి 1968 చట్టాన్ని దీనిని కొంత సమన్వయ పరిచేలా బిల్లును రూపొందించవలసిందిగా ప్రార్థిస్తూ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

1.00 శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- అధ్యక్షా, ఈ బిల్లును, మా పార్టీ
మ. తరఫున మేమంతా ఈ ప్రభుత్వ ఆలోచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాము. కానీ బిల్లుకు సంబంధించిన వివిధ అంశాల గురించి రాష్ట్ర హైకోర్టులో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. 23వ తేదీన కోర్టులో తీర్పు దీనిమీద రావలసి ఉంది. కానీ ఈనాడే మనము చర్చ చేయడం సబ్‌జ్యుడిస్ కాకపోవచ్చు, కానీ బిల్లును ఈనాడు పాస్ చేయడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. కొంత సమయం తీసుకొని దీనిని సెలెక్టు కమిటీకి పంపించి దీనిలో ఉన్న అన్ని అంశాలను పరిశీలించిన తరువాతనే నిర్ణయాన్ని తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. దీనికి కారణం ఏమిటంటే, ఈ చట్టం ప్రకారం మన రాష్ట్రంలో అమలు చేసేది సంపూర్ణ మద్యపాన నిషేధమా? కాదు, కల్లును మినహాయించాము; పర్మిట్లు ఇచ్చినందువల్ల అన్ని ఇంటాక్సికేట్స్ పర్మిట్ చేశాము. కాబట్టి ఇది సంపూర్ణ మద్యపాన నిషేధం కాదు. అంతేకాకుండా పర్మిట్స్ ఇవ్వడంవల్ల మద్యపాన నిషేధాన్ని రాష్ట్రంలో అమలుపరచడంకోసం చేస్తున్న ప్రయత్నం మాత్రమే కాబట్టి ఈ బిల్లులో టైటిల్, అంశాలు మార్చవలసిన అవసరం ఉంది. వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉంది. మన హృదయం మీద చేయి వేసుకుని ఆలోచిస్తే ఇది నిజంగా మనం చేయగలుగుతామా అనే ఆలోచన ఈనాడు రావాలని మనవి చేస్తున్నాను. రెండవది మద్యపాన నిషేధం కోసం తీసుకువచ్చే చట్టంతోపాటు దీనికి సమాంతరంగా ఈ సాంఘిక దురాచారాన్ని అట్టడుగున ఉన్న ప్రజల ముందుకు తీసుకొనిపోయి మానసికంగా వారు దీనిని అమలుపరచే విధంగా

తయారుచేయవలసిన అవసరం ఉంది. కుటుంబ నియంత్రణ కానివ్వండి, చిన్న పొదుపు పథకం గురించి కానివ్వండి, గ్రామస్థాయి వరకూ చర్యలు తీసుకుపోతున్నాము. ముఖ్యంగా మహిళల వరకూ తీసుకుపోతున్నాము. డాక్రా మొదలయిన ఇతర పథకాలు అమలు చేస్తున్నాము. ఆ స్థాయిలో దీనిని సమాంతరంగా తీసుకుపోయిన నాడే ఈ సంపూర్ణ మద్య పాన నిషేధం అమలుపరచే అవకాశం వుంది. అంతవరకూ ఈ బిల్లు పాస్ కావడానికి వీలు లేదు. రెండవది ఆశోక గజపతిరాజు, మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇది ఇంగిత జ్ఞానం ఉన్నవారు ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనిలో ఆర్థికభారం ఈ రాష్ట్రంమీద పడే అవసరం లేదు. శ్రీమతి రేవతీ ఛటర్జీగారే అంతా చూసుకుంటారు. ఎందుకంటే వారికి ఈ యంత్రాంగం అప్పచెప్పారు. వారు దీనిని సక్రమంగా చూసుకుంటారు, అదనంగా ఏమీ లేదని చెప్పారు. గవర్నర్‌గారి ప్రసంగంలో అడుగడుగునా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే ప్రతీ విధానపరమయిన నిర్ణయానికి ముందు దీనికి స్పష్టంగా చెబుతున్నారు, రాష్ట్ర ఎక్స్‌చెకర్‌మీద భారం పడుతుంది, దీనివల్ల మొత్తం యంత్రాంగం పేరలైజ్ అయ్యే పరిస్థితి ఉందని చెబుతున్నారు. భయానక వాతావరణం ఆర్థిక సంక్షోభంలో వస్తుందని చెప్పడం జరిగింది. మంత్రిగారుకానీ, సంబంధిత అధికారి గానీ హోమ్‌వర్క్ ఈ విషయంలో చేస్తున్నారా? ఒకసారి రూ. 500 కోట్లు ఎక్సైజ్ డ్యూటీవల్ల ప్రభుత్వానికి నష్టం అంటున్నారు, సేల్స్‌టాక్స్ వల్ల రూ. 300 కోట్లు అని అంటున్నారు. మొత్తం రూ. 800 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి నష్టం అని అంటున్నారు. మరొక్కసారి రూ. 900 కోట్లకుపైగా అని అంటున్నారు. గవర్నర్ ప్రసంగంలో రూ. 1200 కోట్లు నష్టం అని అంటున్నారు. బిల్లులో ఏమీ చెప్పలేదు. రాష్ట్ర ఎక్స్‌చెకర్‌మీద ఎటువంటి భారం పడుతుందని సభలో ప్రశ్నించినప్పుడు కామన్‌సెన్స్ నుండి ఏమీకాదని తీసిపారేయడం మంచిది కాదు. ఈనాడు లక్షలాది కుటుంబాలు ఈ సంపూర్ణ మద్యపాన నిషేధంవల్ల ఉపాధి పూర్తిగా కోల్పోయారు. హైదరాబాదులో ధూల్‌పేట్‌లోనే కాదు, ఎన్నో ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఇందులో పనిచేసేవారి కుటుంబాలు బజారుపాలయ్యే ప్రమాదం ఉంది. వారిలో – ఏ ముప్పై వేలమందికో, యాభైవేల మందికో రిట్రెంచ్‌మెంట్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ మధ్యనే వారు ప్రభుత్వానికి మెమొరాండం ఇచ్చారు. వీరు లైసెన్స్ ఇచ్చినవి దాదాపు 5,000 రిటైల్ షాప్స్, ఇంకా ఎన్నో షాప్స్ వున్నాయి. ఎంత ప్రయత్నించినా ఆ లెక్కలు దొరకడం లేదు. ఆ షాప్ ఓనర్స్ ఎన్నో లక్షల రూపాయలు డిపాజిట్ చేశారు, దాదాపు రూ. 3,00,000/– ల వరకూ డిపాజిట్ చేశారు. 5,000 లకు సంబంధించి ప్రతీ షాప్ వారు రూ. 3,00,000/– ల డిపాజిట్ చేస్తే దానితోబాటు 2,500 బార్ షాప్స్‌కి లైసెన్సులు ఇచ్చారు. వారు కూడా రూ. 3,00,000/– లు డిపాజిట్ చేశారు. ఈ మొత్తం కోట్ల రూపాయలు వీరి దగ్గర ఉన్నాయి. అంటే కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. 5,000 లకు పైగా ఉన్న బార్ షాప్స్‌కి సంబంధించి ఎన్ని కోట్ల రూపాయలు ఉన్నాయి, 2,500 లకు పైగా ఉన్న బార్ అండ్ రెస్టారెంట్స్‌కి సంబంధించి ఎన్ని కోట్ల రూపాయలు ఉన్నాయి. అన్ని షాపులలో పనిచేసే ఉద్యోగస్తులు మొత్తం టేబుల్ తుడిచే లేబర్ నుండి మొదలుకొని ఎన్ని వేల మంది ఉన్నారు. వారు తమ పేర్లను లేబర్ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్టర్ చేయించుకునే ఉన్నారు. వారందరినీ రీహాబిలిటేట్ చేయడానికి ఏమి స్టెప్స్ తీసుకుంటున్నారో చెప్పలేదు.

వారి హక్కులు పరిరక్షించడం కోసం పి. ఎఫ్. ప్రతీ బార్, బార్ అండ్ రెస్టారెంట్‌లలో కట్ అవుతోంది. ఇది సెటిల్ కావడానికి నోటీసులు ఇచ్చారు. ఎన్. టి. రామారావుగారు మద్యపాన నిషేధం అమలుచేస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వచ్చారు. As on today, no-body is bothering about N.T.R. Everybody is scared of Smt. Rachel Chatterji today. బార్ షాపులలో ఉద్యోగులందరికీ నోటీసులు ఇచ్చారు. నష్టం వచ్చింది, టైం ఏమీ ఇవ్వకుండా మేము మూసేస్తున్నామని 8 రోజుల నోటీసు, 15 రోజుల నోటీసు కూడా ఇవ్వకుండా వేలాది మందిని తీసివేశారు. వారికి ప్రావిడెంట్ ఫండ్ సంగతి ఏమిటి? వారికి కావలసిన దానికి సెటిల్‌మెంట్ ఏమిటి? వారికి పునరావాసం ఏమిటి? ఈ లెక్కలు ఎవరిదగ్గరా లేవు. దీనివల్ల రాష్ట్రంలో ఎన్నో లక్షల కుటుంబాలు నష్టపోతున్నాయి. ప్రభుత్వం దగ్గర దీనికి సంబంధించి ఎన్నో కోట్ల రూపాయలు ఉన్నాయి. వారికి ఏ విధంగా పేమెంట్ చేయబోతున్నారు. వారికి ఈ రోజు ఏవిధంగా పునరావాసం కల్పించబోతున్నారు. సమాంతరంగా మీరు ఒక చట్టాన్ని, బిల్లుని ప్రతిపాదించండి. అది ఏమీ లేదు. ఇవన్నీ ఉన్నాయంటే ఏదో మేము చేస్తాం అంటే చిత్తశుద్ధితో చేసినది కాదు; అంతేకాదు, 15 రోజుల కోసం ఇండస్ట్రీస్‌కి లైసెన్స్ ఇచ్చారు. ఇండస్ట్రియల్ ఆల్కహాల్, మెడికల్ ఇండస్ట్రీస్‌కి పర్మిట్స్ ఇచ్చారు. ఈ విషయంలో కొన్ని కోట్ల రూపాయలు చేతులు మారాయన్న అనుమానం వస్తున్నది. ఎంతసేపూ మహిళలు ఉద్యమం చేశారు, మహిళలు ఉద్యమం చేశారు కాబట్టి మేము ఏదో చేస్తున్నాం అనేది కాదు. బిల్లులు పాస్ చేస్తూ ఉంటే ఇది అమలు అయ్యేది కాదు అని ఖచ్చితంగా మనవిచేస్తున్నాను. ఖచ్చితమైన మెజర్స్ తీసుకోకపోతే రాష్ట్రంలో ఇది అమలు అవదు. ఇందులో కాంట్రాక్టర్స్ ఉన్నారు, రాజకీయ నాయకులు ఉన్నారు, ఆ లూప్‌హోల్స్ అన్నీ ప్రభుత్వానికి తెలుసు. మొత్తం భారతదేశంలో చూస్తే 1983 నుంచి 1989 వరకు దారిద్ర్య రేఖకి క్రింద ఉన్న వారి సంఖ్య తగ్గించలేక పోతున్నాము. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామగ్రామంలోకి సాచెట్స్ ద్వారా వారుణీవాహిని అన్న పేరుతో బ్రహ్మాండముగా, గౌరవ ప్రదంగా ప్రవహింప చేశారు. మీరు చేసినటువంటి దానివల్ల దారిద్ర్య రేఖకు క్రింద ఉన్న వారు పైకి రాలేక పోయారు. ఈ బీదరికానికి మీరూ బాధ్యులేనని అర్థమౌతోంది. దీనిని రూపుమాపాలంటే ఈ చట్టాలను సెలక్ట్ కమిటీకి పంపించాలని కోరుతున్నాను. ఎన్నో చట్టాలు ఈ శాసనసభలో చోటుచేసుకున్నా ఎవరూ వాటి గురించి టెలిఫోన్ చేసి పట్టించుకోలేదు. కానీ ఈ చట్టం గురించి నాకుచాలా మంది ఫోన్ చేసినారు. ఏమనంటే అయ్యా, ఎప్పటినుంచీ త్రాగుడు మానాలి. 16వ తేదీన ఎన్ని గంటలవరకూ త్రాగాలి. మిగిలిన బాటిల్ తెల్లవారి త్రాగవచ్చా? అయినా త్రాగితే నేరం ఏమిటి? అని సవా లక్ష ప్రశ్నలు వేయడం జరిగింది. ప్రజలలో చాలామంది దీని గురించి ఆలోచిస్తున్న తరుణం ఇది. మారుమూల ప్రాంతాల నుంచి, పట్టణాల నుంచి వచ్చిన స్పందన ఇది. '17వ తేదీన బాటిల్స్ సరెండర్ చేయాలా? చేయాలని రేచల్ ఛటర్జీ, (కమీషనర్ ఎక్సైజ్) గారు అనౌన్స్ చేశారు. సహోత్ 17న త్రాగితే ఏమి చేయాలంటే You must surrender yourself along with liquor which is in your stmouch అని చెప్పారు. ఇలా ఒక పెద్ద కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేశారు.

ఎందుకంటే మారుమూల ప్రాంతాలలో ట్రైబల్స్ ఈ సారా కాముకొంటున్నారు. ముఖ్య మంత్రి రామారావుగారు గతంలో చెప్పారు. ఈ శాసనసభలో కూడా హామీ ఇచ్చారు. ఎక్సైజ్ అధికారులకు కూడా డైరెక్షన్స్ ఇచ్చారు - వారు రెయిడ్ చేయడానికి వీలు లేదని. మరి ఇప్పుడు కల్లుని త్రాగవచ్చు అంటున్నారు. హైదరాబాదులో కల్లు కాంపౌండ్స్ ముందు బారులు తీరి మద్యం సేవిస్తున్నారు. కానీ ఏ ఒక్క మహిళా ఆర్గనైజేషన్ ఆ కాంపౌండ్లను తీసివేయాలని ధర్నాలు నిర్వహించడం లేదు. మనం సెమినార్లను ఆర్గనైజ్ చేయడం, ఈ శాసనసభలలో మాట్లాడడం జరుగుతోంది. వేలాది మంది. స్త్రీలు హైదరాబాదులో త్రాగుతున్నారు. ఇక కాంపౌండు ముందు ఉన్న డాక్టర్‌గారు అంటున్నారు - అయ్యా నేను ఇచ్చే మందు ఒకటి అక్కడ దొరికే మందు మరొకటి ఏ నిషేధం పెట్టినా అధిగ మిస్తారని. గీత కార్మికులు ఉపాధి కోల్పోవడానికి వీలు లేదు. కానీ, హైదరాబాదు పరిసర ప్రాంతాలలో విచ్చలవిడిగా విక్రయం జరుగుతున్న పరిస్థితి ఉంది. మన లెజిస్లేచర్‌లో కూడా త్రాగే వారు చాలా మంది ఉండవచ్చు. డాక్టర్లు త్రాగుతున్నారు, సినిమా యాక్టర్లు త్రాగుతున్నారు. ఐ.ఎ.ఎస్. వారు, ఐ.పి.ఎస్. వారు మంత్రులు త్రాగు తున్నారు. ఎవరెవరు త్రాగుతున్నారో నేను వివరంగా చెప్పడం లేదు కానీ చాలా మంది త్రాగుతున్న పరిస్థితి ఉంది.

Sri P. Ashok Gajapathi Raju:- In N.T.R.'s regime, no Minister dare drink.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఎం.ఎల్.ఏ.లు త్రాగితే త్రాగవచ్చు కానీ, మంత్రులు త్రాగడం లేదు. I request Hon'ble Member to withdraw that statement.

Sri Ch. Vidyasagar Rao:- N.T. Rama Rao is going to supply drink అని నేను చెప్పడం లేదు. ఇది వ్యక్తిగత విషయం. ఇది సహజంగా ఆత్మ పరిశీలన చేసుకోండి.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, వారు మంత్రులు త్రాగుతున్నారు శాసన సభ్యులు త్రాగుతున్నారు, అధికారులు త్రాగుతున్నారని అందర్నీ చుట్టబెడుతున్నారు. అది స్వీపింగ్ రిమార్క్, అది మంచిది.కాదు. It will be decent for the Hon'ble Member, if he withdraws those words - Let him not make any allegation; but if he wants to do so, he may follow the Rules.

Sri Ch. Vidyasagar Rao:- As on today I did not say that, if I say that she (Smt. Rachel Chatterji) will take cognizance

of it. I am not telling that as on today, that is, after promulgation of prohibition. My friend Sri Vidyasagar Rao, might be apprehending that he may be produced by his wife in a Court of Law.

Mr. Speaker:- Please finish of; please cooperate.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ చట్టంలో ఉన్న పర్మిట్స్ కానీయండీ - Doctors may issue permits; we all know what is happening in Tamil Nadu and Gujarat - గుజరాత్‌లో ఏ హోటళ్ళకి పోయినా, రెస్టారెంట్స్‌కి పోయినా దాని ప్రక్కన డాక్టర్లు ఉన్నారు· Doctors are not practising in their Clinics but in hotels, bars and Restaurants. ఇవన్నీ అనుభ వించారు సార్· తమిళనాడులో కానీయండీ, గుజరాత్‌లో కానీయండీ, అన్ని రంగాలలో కాంప్రెహెన్సివ్‌గా ఆలోచించి పర్మిట్లు ఇవ్వాలన్న అంశం చట్టంలో పెట్టాలి· ఎయిర్ పోర్ట్సులో మీరు పర్మిట్ చేస్తే దుబాయి, మస్కట్ నుంచి వేలాది మంది సోదరులు బాటిల్స్ తెచ్చుకొని తాగుతారు· వారందరూ గతంలో ఇక్కడ నుండే కూలి పనికి దుబాయి వెళ్ళి అక్కడ నుంచి సంపాదించుకొని తెచ్చుకొంటారు· కాబట్టి ఆ ప్రొవిజన్‌ను తీసివేయాలని మనవిచేస్తున్నాను· అధ్యక్షా, సెక్షన్ 9 లో ఎవరైనా మద్యం సేవిస్తే అతనిని అరెస్టు చేయవచ్చు అనీ, ఆరు నెలలు శిక్ష, మరియు జరిమానా విధించవచ్చని తెలిపారు· అయితే సెక్షన్ 26లో ఎవరైతే పట్టుకొంటారో, అతను అధికార దుర్వినియోగం చేసిన పక్షంలో అతనికి కూడా ఆరు నెలల శిక్ష అన్నారు· అంటే మద్యం తాగే వారికి, తాగనీయకుండా పట్టుకొన్న వారు అధికార దుర్వినియోగానికి పాల్పడిన యెడల వారికి ఆరు నెలల శిక్ష· కొన్ని సందర్భాలలో విధి లేక ఇద్దరూ తాగే ప్రమాదం ఉంది· కాబట్టి దీనిని పూర్తిగా డిలీట్ చేయాల్సిన అవసరం ఉంది· ఎయిమ్స్ అండ్ అబ్జక్ట్స్‌లో ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధంగా నష్టమౌతున్నాయి, సేల్స్ టాక్స్, ఎక్సైజ్ డ్యూటీ కానీ ఎంత వరకు చేస్తున్నాము అనేవి చెప్పాలి· ఈ రోజు ప్రజలను ఎడ్యుకేట్ చేయవలసిన పని ఉంది· పదేపదే ప్రభుత్వానికి ఎనిమిది వందల కోట్లు, 12 వందల కోట్లు నష్టం వస్తోంది అంటే నిజంగానే నష్టం వస్తున్నదా అని ఎందరో ఆలోచన చేస్తున్నారు· న్యాయానికి నష్టం లేదు· 1200 కోట్ల రూపాయలు నష్టం జొతోందంటే అయిదు వేల కోట్ల రూపాయలు ప్రజలకు మిగులుతాయి· ఎంత మిగులుతోందనే లెక్కలు తరువాత చెప్పండి· కేవలం డైరెక్ట్‌గా కాకుండా టాక్స్ రూపములో బార్ షాపుల వల్ల వచ్చే కలెక్షన్ ఎంత? సేల్స్ టాక్స్ పైన ఎంత, ఎక్సైజ్ డ్యూటీ పైన ఎంత ఉంది· ఇవన్నీ లెక్కలు వేసి మీరు ప్రజలను ఒప్పించ
1·20 డానికి ఒక ఫిలాసఫి ప్రజలకు విడిచిపెట్టాలి· అయ్యా, ప్రభుత్వానికి నష్టం అయినప్పుడు
మ· ప్రజలకు 500 కోట్ల రూపాయలు మేలు జరుగుతుంది· వాళ్ళు తమకు మిగిలే ఈ డబ్బును వేరే అవసరాలకు ఖర్చుపెడతారు· సినిమాలకు ఖర్చు పెట్టవచ్చు· యితర వస్తువులకు పెట్టవచ్చు· లేకపోతే చిన్న వ్యాపారాలకు పెట్టుబడులు పెట్టవచ్చు· దీనివల్ల ప్రభుత్వానికి సేల్స్‌టాక్స్ రూపంలో 800, 1200 కోట్ల రూపాయలలో వస్తుంది· అంతేగానీ

దీనివల్ల 1200 కోట్ల రూపాయలు నష్టం అంటూ మద్యపాన నిషేధం యథేచ్ఛగా సాగించాలని ప్రభుత్వ దురుద్దేశమా? మీరు పాజిటివ్‌గా ఆర్గ్యుమెంట్ చేయండి. కేవలం దూబగుంటలో మహిళలు ఉద్యమం లేవదీయడం ఒక్కటే కాదు. అంతకు ముందు తెలంగాణాలో నక్సల్స్ దీనిని వ్యతిరేకించడం జరిగింది. గోదావరిఖని, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ప్రదేశాలలో కూడా దీనికి వ్యతిరేకంగా ఉద్యమం చెలరేగింది. దూబగుంట యివే అని కాదు, ఆంధ్రప్రదేశ్, మాట్లాడితే భారతదేశం అంతటికి ఈ విధానం వుండాలి. ఆ పద్ధతిలో ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి, భారతదేశం అంతటా యిది అమలుజరిపే పరిస్థితిని కల్పించేందుకు రాజకీయ పార్టీలే కాకుండా, సమాజంలోని అన్ని వర్గాలవారు, అన్ని రంగాలవారు, ప్రముఖులు, పత్రికా సంపాదకులు, మేధావులందరూ కలిసి దీనిని ఒక ఉద్యమంగా తీసుకుని కృషిచేయాల్సి వుంది. లేకపోతే మరో వర్గంవారు దీని గూర్చి ధర్నాలు, మరోటి అంటూ ప్రారంభిస్తారు. కోట్ల రుపాయలు పెడతారు. దానిలో మళ్లీ ప్రభుత్వం క్రిందకు దిగివస్తుంది. దీనిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కనుక దీనిని సత్వరం, సవివరంగా సెలక్టు కమిటీకి పంపండి, సమీక్షించండి, అప్పుడు పాస్ చేయవచ్చు. అంతేగాని ఏదో రెండు గంటలలో దీనిని పాస్ చేయాలని చూడకండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:— అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు బిల్లుపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ చాలా విషయాలు మాట్లాడడం జరిగింది. వారందరికీ నా ధన్యవాదాలు. చాలా సజెషన్స్ యిచ్చారు. ముఖ్యంగా ఈ మద్యపాన నిషేధం రాష్ట్రంలో పకడ్బందీగా అమలుచేయాలని ఈనాడు ప్రభుత్వం, పూజ్యులు ముఖ్యమంత్రిగారు ఎప్పటి కప్పుడు ఈ విషయాన్ని గూర్చి తెలుసుకుంటూ అందుకు అవసరమైన సూచనలు చేయడం జరిగింది. ఈ విషయమై చాలామందికి అనుమానాలున్నాయి. అలాంటి అనుమానాలేమీ అవసరం లేదని మీద్వారా సభకు నేను తెలుపుతున్నాను. అయితే కొందరు సభ్యులు కల్లు గురించి మాట్లాడారు. దాంట్లో ఒకటి అడల్ట్రేషన్ గూర్చి, దాని ప్రత్యామ్నాయం గూర్చి చెప్పారు. వెంకయ్యగారు మాట్లాడుతూ ఈ చట్టంలో కల్తీ కల్లు గురించి చెప్పలేదన్నారు. వారికి నేను తెలియజేసేదేమిటంటే ప్రొహిబిషన్ యాక్టులో త్రాగేవారికి విధించే శిక్ష గూర్చి చెప్పారు. మిగతావారికి ఎక్సైజ్ యాక్టు బట్టి ప్రస్తుత శిక్షలు అమలుచేస్తారు. అయితే ఎక్సైజ్ చట్టం ప్రకారం అధికారులంతా ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేస్తారు. ఇతర ప్రాంతాల నుంచి యిది ఇక్కడికి రాకుండా చూసేందుకు ప్రభుత్వం దృఢనిశ్చయంతో తగు ప్రయత్నాలు చేస్తోంది. అదేవిధంగా కల్తీ కల్లు లేకుండా తగు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుంది. అలాగే త్రాగేవారిపై తక్షణం తగు చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుంది, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. చట్టంలో అన్ని విషయాలు వున్నాయి. ఇకపోతే డిస్టిలరీస్ గురించి ఏమి చేయబోతున్నారని సభ్యులు అడిగారు. ఇండస్ట్రీసులో వాడే ఆల్కహాల్ గూర్చి ప్రభుత్వం ఈనాడు చర్చలు జరిపి ఏవిధంగా చేయాలన్న విషయంలో త్వరలో ఒక నిర్ణయం చేపడుతుంది. ఇక డిపార్ట్‌మెంట్ సెటప్ గూర్చి చెప్పారు. ఇందులో కొన్ని ఇబ్బందులున్నాయన్న దానితో నేనూ ఏకీభవిస్తున్నాను. అందుకే ఈ విషయమై సింగిల్ కమాండుకు తీసుకురావాలని మా లక్ష్యం. డిపార్ట్‌మెంట్‌ను

రిఆర్గనైజ్ వేయడం జరిగింది· కంపెనీల గూర్చి, ఇన్‌స్టిట్యూషన్స్ గూర్చి చెప్పారు· ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కోసం వివిధ దేశాలనుంచి వచ్చేవారికి, విదేశీయులకు కొన్ని హోటల్స్ వుంటాయి, కంపెనీవారు బోర్డు మీటింగులు పెట్టుకుంటూ వుంటారు· అలాంటి వారికి మాత్రమే లిమిటెడ్‌గా పర్మిషన్స్ యివ్వడం జరుగుతుంది· విచ్చలవిడిగా పర్మిషన్స్ యివ్వాలని యాక్టులో లేదు· ఇక ఇంప్రిజన్‌మెంట్ గూర్చి పెద్దలు చెప్పారు· వారిప్పు తీసుకునే చర్యల్లో శిక్షా కాలం ఎక్కువగా వుంది అన్నారు· అయితే మాగ్జిమమ్ శిక్షా కాలం ఆరు నెలలు· జడ్జి ఈ శిక్షాకాలాన్ని వారం, 10 రోజులు, 15 రోజులు, నెల, రెండు నెలలు, 3 నెలలు అంటూ అతని నేరాన్ని బట్టి వేయడం జరుగుతుంది· జిల్లా, మండల, రాష్ట్ర స్థాయిలలోలాగా గ్రామ స్థాయిలో కూడా కమిటీలు వుండాలన్న గౌరవ సభ్యుల ఆలోచనను గమనించాము· దానిని గూర్చి కూడా పరిశీలిస్తాము· గౌరవ ముఖ్యమంత్రి గారి, ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఈ ప్రొహిబిషన్ సంపూర్ణంగా విజయ వంతం అయ్యేలా చేయాలన్నదే· అయితే దీనికి ప్రభుత్వ యంత్రాంగంతోబాటు సాంఘికంగానూ, ప్రజలనుండీ, యువకులనుండీ, ఉద్యమకారుల నుండీ కూడా సలహాలను తీసుకుని వారిని కూడా యిందులో భాగస్వాములను చేసి తద్వారా నిషేధాన్ని విజయవంతం చేయాలన్న మీ ఆలోచనను పరిశీలిస్తాము· ఇక టూరిస్టుల గూర్చి అనుమానాలు వ్యక్తం చేశారు· టూరిస్టులు ఎవరన్నది తెలుసుకోవాల్సి వుంది· వారి వద్ద టికెట్టు వుంటుంది కదా? స్టార్ హోటల్స్‌కు పర్మిషను యివ్వడం జరుగుతుంది· అవి 13 మాత్రమే టూరిజం డిపార్ట్‌మెంట్‌వారి అండర్‌లో వున్నాయి· వైజాగ్, హైదరాబాద్, విజయవాడలలో తప్ప యింకెక్కడో ఈ హోటల్స్ లేవు· అక్కడి వాటికే లిమిటెడ్‌గా పర్మిషన్స్ యివ్వడం జరుగు తుంది· అలా పర్మిషన్లు వున్నవారికే ఎగ్జంప్షన్స్ యివ్వబడుతుంది· జనరల్‌గా కాదు, మెడికల్ గ్రౌండ్స్ మీద కూడా యివ్వడం జరుగుతుంది· అంటే ఎవరికిబడితే వారికి యివ్వడం కాదు· విద్యాసాగర్‌రావుగారు చెప్పిన దానికి క్లారిఫికేషన్ యిస్తున్నాను· డాక్టర్లు
1·30 అంతా బార్లప్రక్కన కూర్చొని సర్టిఫికెట్లు ఇచ్చే అవకాశం ఉందని ఏద్రైతే ఎక్స్‌ప్రెస్
మ· చేసినారో దానిమీద నేను క్లారిఫికేషన్ ఇస్తున్నాను· అలాంటి పరిస్థితి – It all depends on Government functioning. మనం ఇక్కడ క్లియర్‌గా చెప్పాము, సివిల్ సర్జన్ స్థాయికి తగ్గకుండా ఆ స్థాయికిప్పైన ఉన్నవారే ఇస్తారు తప్ప ఆ స్థాయి తక్కువ వారెవరూ సర్టిఫికెట్లు ఇవ్వడానికి వీలు లేదని చెప్పాము· అలాంటప్పుడు ఖచ్చితంగాఎవరెవరు ఎక్కడెక్కడ సర్టిఫికెట్లు ఇస్తున్నారో జిల్లా స్థాయిలో కలెక్టరు ఎప్పటికప్పుడు రెవ్యూ వేయడం జరుగుతుంది· ఎవరైనా మిస్‌యూజ్ చేసినట్లైతే వారి మీదా కఠినంగా చర్య తీసుకోవడం జరుగుతుంది· ఇప్పటి వరకు ఈ నాలుగు రోజులలో మాకు తెలిసిన ఇన్‌ఫరమేషన్ ప్రకారం 22 పర్మిట్‌లు మాత్రమే ఇవ్వడం జరిగింది· కనుక ఆ విధంగా భయానకంగా ఈ డాక్టర్లు పర్మిట్లు ఇచ్చివేస్తారని అందరూ పర్మిట్లు తీసుకోవడం జరుగుతుందన్న భయంతో ఎవరైనా ఉంటే అది వట్టి భయం తప్ప ఇంకొకటికాదు· ప్రభుత్వం చాలా ఘరంగా ఈ విషయంలో ఉంది· ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గౌరవనీయ సభ్యులు చాలావరకు చెప్పారు· దాని గురించి ఇంకా వివరణ ఇవ్వవలసిన అవసరంలేదని నేను అనుకొంటున్నాను· కనుక మీరందరూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా! ఈ సందర్భంగా సద్బుద్ధితో కూడుకొన్నటువంటి ఈ తీర్మానాన్ని ఆమోదించే ముందు నేను ఒక రిజల్యూషన్‌ను ప్రవేశపెట్టబోతున్నాను అందరికి నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- శ్రీ వెంకటరెడ్డిగారూ, బిల్లు మీద డిస్కషన్ అయినది. ముఖ్యమంత్రిగారు ఏదో చెప్పాలని అనుకొంటున్నారు. తరువాత క్లారిఫికేషన్‌కు ఇస్తాను. క్లారిఫికేషన్స్‌కు ఇచ్చిన తరువాత బిల్లు పాస్ చేస్తాము. కోదండరెడ్డిగారూ, I am not deviating from procedure, ఏదో సబ్జెక్టు మీద డిస్కషన్ జరిగినతరువాత ఎన్నో రిజల్యూషన్స్ పాస్ చేసిన సందర్భాలు ఉన్నాయి. నేను క్లారిఫికేషన్స్ అడిగే అవకాశం ఇస్తానని చెప్పాను, కూర్చోండి.

కె. బాపిరాజు (అత్తిలి):- అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి కూడా మనవిచేసేది - వారు గవర్నరుగారి ప్రసంగానికి సమాధానం చెబుతూ భారతదేశంలో గుజరాత్ ప్రొహిబిషన్ ఉన్న రాష్ట్రం అని మెన్షన్ చేశారు. కాని మహారాష్ట్రలో కూడా ప్రొహిబిషన్ ఉంది, ఇప్పటిదాకా మన వారికి అవగాహన లేకపోవడం దురదృష్టం. ఈనాటికి పర్మిట్ సిస్టమ్ మీద మహారాష్ట్ర ప్రొహిబిషన్ యొక్క ఉంది. సుమారుగా మహారాష్ట్రలో ఉన్నంత ఎక్సైజ్ సేల్సు భారతదేశంలో మరే రాష్ట్రంలో ఉండదు. అటువంటి రాష్ట్రంలో పర్మిట్ సిస్టమ్ యొక్క కంటిన్యూ అవుతూ ఉంది. అట్లా కాకుండా ప్రత్యేకంగా ఇది టోటల్ ప్రొహిబిషన్ అంటే ముఖ్యమంత్రి రామారావుగారికి కొంతవరకు సాధ్యమవుతుంది. ఎందుకంటే హైకమాండు, ఈ కమాండు ఉండదు. ఆయన స్వశక్తి మీద ఏ నిర్ణయమైనా తీసుకోగలుగుతారు. కాన్‌స్టిట్యూషనే కాదు, అవసరమైతే జుడిషియరీని అయినా ప్రక్కకు పెట్టి ప్రజలలో మీటింగు పెట్టి మనసులోని మాటను చెప్పే అలవాటు ఆయనకు ఉంది. అది ఆయనకే సాధ్యమవుతుంది. టోటల్ ప్రొహిబిషన్ అంటే టోటల్ ప్రొహిబిషన్ ఉండాలి. విదేశీయులు వస్తే స్వదేశీయులు చేర్సు అంటే గాని త్రాగరు అందుకని ఇబ్బంది వస్తుంది. విదేశీయులను త్రాగనిస్తే స్వదేశంలో - ఆంధ్ర రాష్ట్రంలో ఎవరూ కూడా చేర్సు తీసుకోడానికి వీలులేకుండా అది సాధ్యం కాదు. సివిల్ సర్వెంట్ల ఇబ్బందులు ఏడుకొండలవాడికి తెలుస్తున్నాయి. పర్మిట్ ఇవ్వకపోతే వాళ్ళు చంపేస్తున్నారు. పర్మిట్ ఇస్తే మీరు చంపేస్తారని కంగారు పడుతున్నారు వాళ్ళు. టోటల్ ప్రొహిబిషన్ ఇక్కడ సక్సెస్ అయితే తరువాత భారతదేశంలో చూద్దాం.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మంచి పనిచేద్దామని అనుకొంటున్నాము. దానికి ఇన్ని అనుమానాలు అక్కరలేదు చేసిచూద్దాము, అంతా అనుకొన్నప్పుడు ఆలోచించే విషయాన్ని మొదలుపెడదాము కాబట్టి ఆమోదించవలసిందిగా నేను అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, కల్లు కల్తీ విషయం ఇవాళ అన్ని పత్రికల్లో వచ్చింది, మీరు చూసే ఉంటారు. కల్లు బార్లలో అమ్మేటటువంటి [illegible]

ఏర్పాటు చేస్తున్నట్లు వచ్చింది. దానిని మీదృష్టికి తెస్తూ 100కి 100 శాతం పెట్టు ఎక్కువాళ్ళ సొసైటీకు ఇవ్వండి. సొసైటీ మాత్రమే అమ్మే అధికారం అదీ స్వచ్ఛమైన కల్లు పద్ధతి పెట్టకపోతే ఈ విధంగా కల్లులో ఆల్కహాలును చేర్చే పరిస్థితికూడా వుంది. నిన్న ఉస్మానియా ఆసుపత్రికి వెళ్ళాను. అక్కడ పర్మిట్ వాళ్ళు వచ్చారు. డాక్టరుగారు నాముందే చెబుతున్నారు. సారాయి త్రాగితే బాగు అయ్యే రోగం ఏదీ లేదని ఆయన చెప్పినారు. ఇవాళ నేను రక్త పరీక్షకోసం ఐ.పి.ఎం.కు వెళ్ళాను. ఎక్కడ పర్మిట్ ఇస్తారని అక్కడ ఒక ఆయన అడుగుతున్నారు. అక్కడ ఉన్న టెక్నిషియన్ చెబుతున్నారు "సాయంత్రం రాపో ఇప్పిస్తాను అని. పర్మిట్ల కోసం తిరుగుతున్న మాట వాస్తవం. కాబట్టి డాక్టర్లుకూడా భయపడే పరిస్థితి ఉంది. అది సులభంగా జరిగేదే. అందుకని కల్లు మాత్రం కల్తీ పద్ధతుల్లో అమ్మడం నిషేధించడానికి ప్రయత్నించి అరికట్టడానికి గట్టి చర్యలు అవసరం అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, రాఘవరెడ్డిగారు మాత్రం సూచన బాగా చెప్పారు. మరి చేతులు మారితే కల్తీ కల్లు అవుతుందని దానిని పరిమితిచేస్తే బాగుంటుందని సూచన ఇచ్చారు. కల్లు ఎవరైతే గీస్తారో వారే విక్రయించినట్లైతే అది సరైన విధానం అది సాగుతుంది. వారు అన్న దానిని బట్టి జరుగుతుంది అని వారితో పూర్తిగా ఏకీభవిస్తూ అలాగే చేస్తామని వారికి మాట ఇస్తున్నాను.

1.40 మ. శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, మద్యపాన నిషేధం గురించి ఎవరికీ రెండవ అభిప్రాయం లేదు. ఇందులో మొదటినుంచి బిల్లు గురించే అందరికీ ఒకటే బాధ వుంది. బిల్లులోకొన్ని లూప్‌హోల్స్, ఇబ్బందులున్నాయి. విద్యాసాగరరావు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. అధికారులకున్న అధికారాలు, పోలీసులకున్న అధికారాలు, శిక్ష - వాటన్నిటిమీద మా అభిప్రాయం దయచేసి వినండి. అన్ని రాజకీయ పార్టీలు ఏకీభావముతో మద్యపాన నిషేధాన్ని పెట్టాలని నిర్ణయించారు. అందువల్ల, దయచేసి ఈ బిల్లును ఆమోదించేదానికంటే ముందు ఒకటి గమనించాలని మనవిచేస్తున్నాను. ఈ బిల్లును ఆదరాబాదరాగా కాకుండా, సెలెక్ట్ కమిటీకి పంపి, సెలెక్టు కమిటీలో థరోగా డిస్కస్ చేసి మార్పులు చేర్పులుంటే చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా మీకు అనుభవం వుంది. నగరపాలక బిల్లు వచ్చినప్పుడు, సెలెక్టు కమిటీ పెట్టుకొన్నాము, అట్లాగే, పంచాయితీలు మునిసిపాలిటీలకు సంబంధించిన బిల్లు సెలెక్టు కమిటీకి పంపించాము. ఒక ప్రక్కన న్యాయస్థానాల్లో చర్చలు జరుగుతున్నాయి. కనుక దీన్ని దయచేసి సెలెక్టు కమిటీకి పంపవలెనని మీద్వారా గవర్నమెంటును కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మీరు మాట్లాడుతూ వున్నప్పుడు కూడా ప్రభుత్వంనుండి ఒక క్లారిఫికేషన్ కావలెనని కోరినాను. గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఉదయం మాట్లాడుతూ - మొరార్జీదేశాయిగారు ప్రొహిబిషన్ పెట్టినందుకు ఇచ్చిన గ్రాంటు గానీ లోను గానీ ఏ సంవత్సరములో ఏ రాష్ట్రానికి ఎంతెంత ఇచ్చారు, ఎప్పుడు ఇచ్చారు అనేది - సబ్జెక్టు టు కరెక్షన్ - తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– నేను మాట్లాడుతూ ఒక విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. ఏమిటంటే, ఏరకమైన వారంటు లేకుండా, ఎప్పుడయినా సరే, రాత్రి అయినా, పగలయినా ఏ టైంలోనైనా సరే ఇల్లు సోదా చేయవచ్చని డ్రాకోనియన్ యాక్టులో వుండే భాగాన్ని ఇక్కడ పెట్టారు. దాని ప్రకారం గౌరవనీయులైన వారి ఇళ్ళమీదకూడా దాడిచేసే అవకాశముంటుంది. వారంటు లేకుండా ఏ ప్రెమిసెస్‌లో కూడా దాడులు చేయకూడదనే విషయాన్ని ప్రభుత్వం సావధానముగా ఆలోచన చేయాలి. ఇతరత్రా గౌరవనీయులకు ఎటువంటి భంగము కలుగకుండా చూడటం కోసము, ఈ మేరకయినా చట్టములోమార్పు చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, వారంటు లేకుండా అని మనము అధికారము ఇవ్వకపోతే, ఈనేరము చేసిన వ్యక్తి వెంటనే పారిపోయే అవకాశముంటుంది. కనుక అది దృష్టిలో పెట్టుకొని ఇవ్వడం జరిగింది. ఎందుకంటే వారంటు కోసము ఇతను వెళ్ళి వచ్చేసరికి అతను తప్పించుకునే ప్రమాదముందనే ఉద్దేశముతో ఈ క్లాజును పెట్టడం జరిగింది.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– మన ప్రభుత్వము నిషేదము నుండి కల్లును మినహాయించింది. చాలా సదుద్దేశము. నిషేధపు లిస్టు నుండి కల్లును తీసివేయవలసిన అవసరముంది. ఎందుకంటే కల్లు అనేది రకరకాలుగా విక్రయించటానికి వీలులేని పదార్థము. ఎందుకంటే, ప్రత్యేకంగా చెట్టు యొక్క పానీయం అది. అది కల్తీ చేస్తే తప్ప నిషా అంటు రాదు; ఉదయం 2 శాతం, సాయంత్రానికి 4 శాతం వున్నా కల్తీ చేస్తే తప్ప నిషారాదు. అటువంటి దాన్ని నిషేధం నుండి తొలగించడం, తద్వారా కల్లు ఒక ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. దాదాపు 60 లక్షలు మంది దీనిమీద బ్రతుకుతున్నారు. దీనికి సంబంధించి ఇతరత్రా ఇంకా 40 లక్షల మంది దీనిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. దాదాపు కోటి మంది బ్రతుకుతున్నారు. ఆదాయం పెంపుచేసే ఈ కల్లు వృత్తి పనివారలను కాపాడటానికి నిషేధపు లిస్టు నుండి తొలగించమనేది జరగాలని నా అభిప్రాయం. ఇదివరకే తీసివేశారు. అయినప్పటికీ పోషించవలసిన, రక్షించవలసిన బాధ్యతలు – కల్తీ చట్ట ప్రకారంగా నిరోధించడానికి అధికారముంది. కానీ కల్లును నిషేదపు లిస్టు నుండి తీసివేసి, వాళ్ళ బ్రతుకుతెరువుకు కావలసిన అనేక వృత్తులను అభివృద్ధి చేసే కార్పొరేషన్‌కు అవకాశమిచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– చట్టాన్ని తీసుకొని రావలసిన అవసరముంది అధ్యక్షా. అందులో అనుమానమేమీ లేదు. కారణమేమిటంటే, 16వ తేదీ నుండి మనము అమలుపరుస్తూ, చట్టాన్ని ఇప్పుడే పాస్ చేయాలనేది సరియైనది కాదు. అందువల్ల నా సూచన ఏమిటంటే, సభ్యులు ఎంతోమంది వారి వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. నా సూచనను గౌరవనీయ ముఖ్యమంత్రిగారు సహృదయముతో ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇది చాలా అత్యంత ప్రధానమైన చట్టము, భారతదేశ చరిత్రలోనే,

మన రాష్ట్ర చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించతగ్గ బిల్లు. అందువల్ల ఇలాంటి కీలకమైన బిల్లు విషయంలో 2 రోజులు మీరు వాయిదా వేయండి· రేపు సోమవారము పాస్ చేయవచ్చు· వివిధ సభ్యులతో కూడుకున్న, ప్రతిపక్ష సభ్యులతో కుడుకున్న చిన్న కమిటీని లేదా సెలెక్ట్ కమిటీని వేయాలని కోరుతున్నాను· సభ్యుల యొక్క వివిధ రకాల అనుమానాలు నివృత్తి కావాలన్నా, ఆ చట్టము మరింత పరిపుష్టి కావాలన్నా – ఇదే శాసన సభలో సోమవారము ఆమోదించేటట్లు వివిధ సభ్యులతో సెలెక్ట్ కమిటీని వేసి, చర్చించవల సిందిగా కోరుతున్నాను· దయచేసి రెండు రోజులు వాయిదా వేయవలసిందని. నాయీ సూచనను గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయవలెనని నా కోరిక·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు మాకు సంతృప్తికరంగా క్లారిఫికేషన్స్ ఇస్తే, మమ్ములను అడిగే వారికి క్లారిఫికేషన్ ఇవ్వడానికి వీలుంటుంది· ఈ చట్టము కొత్త సి·ఆర్·పి·సి·కి సంబంధించిన దాని ప్రొవిజన్స్‌కు అనుగుణంగా వుంది· మన రాష్ట్రములోవుండే అన్ని షెడ్యూల్డు ఏరియాస్‌లో ఓల్డు సి·ఆర్·పి·సి· ఫంక్షను అవుతున్నాయి· న్యూ సి·ఆర్·పి·సి·కి టై నోటిఫికేషన్ షెడ్యూల్డు ఏరియాల్లో వర్తింప చేయలేదు· కాబట్టి మనము పాస్ చేసేటటువంటి చట్టము మన రాష్ట్రములో వున్నటువంటి షెడ్యూల్డు ఏరియాస్‌లో వర్తించదు· రెండవది, ఎన్·టి· రామారావుగారు ఎన్నో సందర్భా లలో ఈ శాసనసభలో అన్నారు· గిరిజనులు కోసము వారు సారా కాచుకోవచ్చును ఎన్నో సందర్భాలలో చెప్పారు· టాడీని పర్మిట్ చేస్తున్నాము, ఎవరికయితే ఉపాధికల్పన వుందో వారికి ఖచ్చితంగా ఉపాధి వుండాలి· వాళ్ళు కల్లు వాడవచ్చని అంటున్నాము· షెడ్యూల్డు ఏరియాస్‌లో ఇది వర్తించదు? వారికి ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాలలో చెప్పారు· గిరిజనులు వాళ్ళ స్వంత ఉపయోగానికి, వాళ్ళు త్రాగటానికి ఈ సహాయము అందిస్తారా అనేది ఒకటి· ఇంతకుముందు రాఘవరెడ్డిగారు చెప్పారు· రాఘవరెడ్డిగారు మందుల కోసము ఎన్నో ఆసుపత్రులు తిరుగుతూ వుంటారు· వారు ఆ సందర్భంగా మందు కోసం వచ్చిన వాళ్ళు వారికి దర్శన మిచ్చారని అన్నారు· ఇది ఇంప్లిమెంటేషన్ జరిగేటప్పుడు ఇల్లిసిట్ లిక్కర్ ట్రాన్స్‌పోర్టేషన్‌లో బాటిల్స్ స్మగ్లింగు అయినా కూడా, ఎవరయినా అక్రమంగా నిలువ వుంచుకున్నా కూడా వాటిని పట్టుకొనవచ్చు· కానీ త్రాగిన వాణ్ని పట్టుకోవడం అనేది మంత్రిగారు పూర్తి వివరణ ఇవ్వాలి· ఆల్కహాల్ త్రాగిన వ్యక్తిని బీర్, కాని విస్కీ కాని – పోలీసులు పట్టుకొని అరెస్టు చేస్తే, అతను కల్లు త్రాగానని చెబితే అధికారులు విడిచిపెట్టే అవకాశముంది·

(ఇంటరప్షన్స్)

1·50 మ· Sri, nobody is hearing. They are supposed to give answers. They are in a hurry to get the Bill passed. ఇప్పుడు ఒక వ్యక్తి పట్టు బడ్డారు· శ్రీమతి రేచల్ ఛటర్జీగారు పట్టుకున్నారు· పట్టుకుంటే ఆయన విస్కీ త్రాగాడు· ఆయన కల్లు త్రాగానని అంటే ఆయనను వదిలి వేస్తారా? ఎందుకంటే బ్రెత్ ఎనలైజర్ ఉంది· అందులో పెర్సంటేజ్ ఆఫ్ ఆల్కహాల్ వస్తుందా? లేకపోతే విదేశాల నుంచి ఎనలైజర్స్‌ను

తెప్పించుకుంటారా? చాలా మంది చెప్పుకుంటున్నారు. మన రాష్ట్రములో ఉన్న వారు స్మగుల్డ్ గూడ్స్‌లో ఇల్లీగల్‌గా ఉన్నటువంటి ఈ మద్యాన్ని సేవిస్తే పోలీసులు పట్టుకున్న సందర్భములో కల్లు త్రాగానని అంటే ఆ అధికారి వదలిపెట్టాలి. లేకపోతే ఆరు నెలల శిక్ష ఎలాగు ఉంది. కాబట్టి పెర్సంటేజీ ఆఫ్ ఆల్కహాల్‌ని డిఫరెన్షియేట్ చేసేటటువంటి అధునాతనమైన పరికరాలు ఉన్నాయా? It is an important issue and we cannot ignore the lakhs of people of Andhra Pradesh. ఈ బార్స్ అండ్ రెస్టారెంట్స్ మీద ఆధారపడిన వారి ఎంప్లాయిమెంట్ వివరాలు లేబర్ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్టర్ అయి వున్నాయి. వారి పి.ఎఫ్., వారికి రావలసిన సేలరీస్, మిగతా చెల్లించవలసినవి పెండింగులో ఉన్నాయి. ఇవన్నీ సెటిల్‌మెంట్ కావాలంటే బార్ షాప్స్‌కి సంబంధించి బార్స్ అండ్ రెస్టారెంట్స్ వారు కట్టిన ఫీజు కానివ్వండి, రీటెయిల్ షాప్స్ ఫీజు కాని కొన్ని కోట్ల రూపాయలు మీ దగ్గర ఉన్నాయి. ఈ కోట్ల రూపాయలు వర్కర్స్‌కి సెటిల్‌మెంట్ అయిపోయిన తరువాత వారికి రిలీజ్ చేయాలి. The industrial employees have to be rehabilitated. రిలీజ్ చేసే ముందు ఒక నిర్ణయం తీసుకుంటారా? మీదగ్గర ఎన్ని కోట్ల రూపాయలు ఉన్నాయి, మంత్రిగారికి తెలియాలి. మీరు ఏవిధంగా రిటరన్ చేయబోతున్నారు, ఏ విధంగా సెటిల్ చేయబోతున్నారు? దీనికి ఏమైనా జి.ఓ. ఇస్తారా? ఏదైనా విధానం రూపొందిస్తున్నారా? దాని గురించి ఆలోచన చేయకుండా చేస్తే బాగోదు. ఎన్ని కోట్ల రూపాయలు, ఇంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరు త్రాగడం కోసం ఎన్ని వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. టాక్స్ రూ. 900 కోట్లు, రూ. 1200 కోట్లు వచ్చింది అంటున్నారు. కాని సమాజములో ఈ దుర్వ్యసనానికి లోనయిన వ్యక్తులు ఈ దేశములో ఎన్ని కోట్ల రూపాయలు విలువగల సారా గాని బ్రాంది గాని త్రాగుతున్నారన్న కనీస లెక్కలు చూపించవలసిన అవసరం ఉంది. ఇవన్నీ ఉన్నాయి. దీనితోపాటు కోర్టు తీర్పు ఎలాగు వస్తుంది. కాబట్టి కోర్టు తీర్పు, వీటికి సమాంతరముగా చేయబోయే బిల్లు, ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కోసం ఈ లక్షలాది మంది వర్కర్స్‌ను రిహాబిలిటేట్ చేయడం అలాగే నగరం నడిబొడ్డులో ఉన్న ధూల్‌పేట్‌లో ఉన్నటువంటి వారు వృత్తి కోల్పోతే వారి సంగతి ఏమిటి. ఎన్నోసార్లు అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ రావడం, పోలీసు ఆఫీసర్స్ దెబ్బలు తిన్న సందర్భాలు వున్నాయి. వారికి అస్యూరెన్స్ ఇవ్వడం కోసం, ఒక బిల్లును రూపొందించి చట్టము చేయవలసి వుంది. కాబట్టి ఇవన్నీ రూపొందించేలోపు దీనిని సెలక్ట్ కమిటీకి పంపాలని, వీటికి అన్నిటికి క్లారిఫికేషన్ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**Mr. Speaker:-** This is the Bill replacing an Ordinance which is under implementation. How can it be sent to the Select Committee?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రీప్లేస్‌మెంట్ ఆఫ్ ఆర్డినెన్స్ అయినా సెలక్ట్ కమిటీకి పంపవచ్చు.

Mr. Speaker:- This is already under implementation. There is no question of implementation of a new Bill here.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇంప్లిమెంటేషన్‌లో డౌట్స్ ఉన్నాయి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవ విద్యాసాగరరావుగారు కల్లును సారాను ఎట్లా ఐడెంటిఫై చేస్తారు అన్నారు. కల్లు త్రాగిన వారిని మిగతా అల్కహాల్ త్రాగిన వారిని ఐడెంటిఫై చేయడం సమస్య కాదు. దానిని ఇమ్మీడియెట్‌గా గుర్తు పట్టడానికి అవకాశాలు వున్నాయి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Let him say. You have taken sufficient time. Let the Minister reply. If you have got any doubt, we will see later.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- బాటిల్స్ ముందు ఉంటే గుర్తు పట్టవచ్చు. త్రాగిన తరువాత ఆ వ్యక్తి దురదృష్టవశాత్తు మన కమీషనర్‌గారి చేతిలో పడ్డాక మీరు ఎట్లా ఐడెంటిఫై చేస్తారు?

మిస్టర్ స్పీకర్:- ఇంప్లిమెంటేషన్‌లో తెలుస్తాయి. మీరు కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అదే విధంగా షెడ్యూల్డ్ ఏరియాస్‌లో ట్రైబల్స్‌కి....

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒకటే రిక్వెస్ట్. ఈ రాష్ట్రములో చట్టాన్ని అమలు చేసిన తరువాత స్మగ్లింగ్, ఇల్లీగల్‌గా ఉన్న లిక్కర్‌ను సీజ్ చేయడం జరుగుతుంది. త్రాగిన వారిని పట్టుకొన్న తరువాత ఛార్జిషీట్ వేయాలంటే, కేసు పెట్టాలంటే అది మంత్రిగారు ఇంప్లిమెంటింగ్ అథారిటీకి చెపితే ఇంప్లిమెంట్ చేస్తారు How can you arrest? హైదరాబాదులో కల్లు కాంపౌండ్స్ ఉన్నాయి. నేను కల్లు త్రాగానని చెపుతాడు. మీరు ఏ విధంగా సెపరేట్ చేస్తారు? How are you going to restrict it?

Mr. Speaker:- Waht is your suggestion then?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారిని బిల్లు విత్‌డ్రా చేసుకోమనండి, నేను చెపుతాను. Let them withdraw the Bill, I will suggest so many things.

Mr. Speaker:- Have you given any amendments to the clauses?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అమెండ్‌మెంట్ ప్రతి వ్యక్తి ఇవ్వాలని లేదు. మంత్రిగారికి ఇది తెలియకపోతే ఆఫీసర్స్ తెలుసుకొని ఎట్లా అమలుచేస్తారు? బేసిక్ క్వశ్చన్ అర్థం కాకపోతే....

మిస్టర్ స్పీకర్:- కేసు తీసుకున్నప్పుడు తెలుస్తుంది ఎట్లా చేస్తారన్నది....

(ఇంటరప్షన్స్)

మీరు ట్రయిల్ వేసి చూడండి, ఎవరిని పట్టుకుంటారో తెలుస్తుంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- కొత్త సాంప్రదాయం వచ్చింది. సెలక్టు కమిటీకి పంపించండి. లేకపోతే తిరిగి 24న పెట్టుకుందాము.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Are you willing to send it to the Select Committee?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- దీనిపైన చాలా చర్చ జరిగిది. దీనిమీద చాలా సజెషన్స్ ఇచ్చారు. వీటికి చాలావరకు జవాబుకూడా చెప్పాము. కనుక దయచేసి బిల్లును పాస్ చేసెయ్యండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇదెక్కడి న్యాయం? నా ప్రశ్నకు అసలు సమాధానం రాలేదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- షెడ్యూల్డ్ ఏరియాస్‌లో కూడా చట్టం అమలులో ఉంటుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- గవర్నరు నోటిఫికేషన్ ఇస్తే తప్ప - Unless the Governor issues a Notification, you cannot implement this new Code of Criminal Procedure there. Waht is this? How can you do whatever you want? All the provisions of the Bill are as per the new Cr.P.C. How many crores of rupees are you having? How are you going to rehabilitate those workers? Labour Department, Dhoolpet issue and so many things are there.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సరయిన జవాబు రావడం లేదని తెలిసి ఉండి కూడా నన్ను కూర్చోమంటే ఇది ప్రజాస్వామ్యమా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ధూల్‌పేట వాసుల రిహాబిలిటేషన్ గురించి చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- చాలా క్లారిఫై చేశాము. దయచేసి బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

2.00 మ. Mr. Speaker:- I request all of you to resume your seats.

Sri K. Bapiraju:- Sir, we are supporting this Bill. We are only appealing to the Government. Let it go to a Select Committee. Let us not be in a hurry. Recently Sales Tax Ordinance was issued and immediately it was kept in abeyance. I humbly request the Minister through you. Let them not be in a hurry. ఇప్పుడే తొందరలేదు, 24వ తారీఖునాడు తీసుకోవచ్చు; లేదా వారు ప్రతి నెలలో నాలుగు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తామంటున్నారు కాబట్టి ఎప్పుడైనా తీసుకోవచ్చు. అరగంటలో ఆర్డర్స్ ఇచ్చినట్లు కాకుండా దీనిని ఆలోచించి చేయాలని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- He has categorically replied. There is no question of referring to a Select Committee.

Sri K. Bapi Raju:- We are protesting.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, మీరు సఫిషియంట్ టైం ఇచ్చారు, చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు; వారి అభిప్రాయాలు తెలియచేశారు. అదే విధంగా క్లారిఫికేషన్స్ కూడా అడిగారు. కాబట్టి మళ్ళీ సెలక్టు కమిటీ అని అనకుండా దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను. దీనిని అన్ని పార్టీలు సపోర్టు చేస్తున్నాయి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పరిస్థితి చూస్తే ఇప్పుడే ఈ బిల్లును పాస్ చేయాలన్న తొందర వున్నట్లు కనపడుతోంది. మేము నిస్సహాయులం అయిపోయాం. సర్యైన జవాబులు చెప్పడం లేదనేది మనస్ఫూర్తిగా మీకు కూడా అర్థమైపోయింది. మీరు మాకు ప్రొటెక్షన్ ఇవ్వాలి. మంత్రిగారిచేత ముఖ్యమంత్రిగారిచేత మేము కన్విన్స్ అయ్యే

సమాధానాలు ఇప్పించడం మీ బాధ్యత. వారు అలా సమాధానాలు ఇవ్వకపోతే మీరు వారిని మందలించాలి. కాని అదేమీ జరగడం లేదు. సమాధానం చెప్పేందుకు వారు రిఫ్యూజ్ చేస్తున్నారు. రేపటినుంచే త్రాగినవారిని కమీషనర్‌గారు ఏవిధంగా పట్టుకోబోతున్నారనేది మంత్రిగారికి తెలియదు, కమీషనర్‌గారికి తెలియదు, అది త్రాగిన వాడికే తెలియాలి. ఇక రెండవది ఏమిటంటే బార్ అండ్ రెస్టారెంట్స్‌వారు, రిటైల్ షాప్స్‌వారు డిపాజిట్ చేసిన కొన్ని కోట్ల రూపాయలు మీదగ్గర వున్నాయి. ఆ డిపాజిట్స్‌ను ఏవిధంగా ఫ్రీజ్ చేస్తారన్న విషయం కూడా చెప్పడం లేదు. వట్ల ప్రకారంగా ఏవిధంగా ఆ డిపాజిట్స్‌ను పంచుతారన్న విషయాన్ని కూడా చెప్పడం లేదు. ఇక మూడవ విషయం ఏమిటంటే 10,15 పెద్ద ఇండస్ట్రీస్ మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాల రోడ్డుమీద పడితే వారికి ఏవిధంగా పునరావాసాన్ని కల్పిస్తారన్న విషయం చెప్పలేదు. ఇక సాంఘికపరంగా ఏవిధంగా ప్రజల్ని ఎడ్యుకేట్ చేస్తారో చెప్పలేదు. ముఖ్యంగా ధూల్‌పేట్ ఈడీ బర్నింగ్ దేర్. హైదరాబాద్‌లోని ధూల్‌పేట్‌లో వున్నవారిని ఏవిధంగా రీహాబిలిటేట్ చేస్తారో చెప్పకపోతే వారు ఊరుకోరు. ఏదో మెజారిటీ ఉంది కదా బుల్డోజింగ్ చేసే పద్ధతిలో ఈ బిల్‌ను పాస్ చేయడానికి సిద్ధంగా వున్నారంటే కేవలం రాష్ట్రంలో మద్య నిషేధం పూర్తిగాపోవాలని, ఇది విఫలం కావాలని, ఈ రాష్ట్రంలో విచ్చలవిడిగా త్రాగడానికి అనుమతించాలన్న ఉద్దేశం తప్ప మరొకటి కాదు. అలాగే షెడ్యూల్డ్ ఏరియాలోని గిరిజనులకు ఎగ్జంప్షన్ ఇస్తామన్నారు. కాని దాని గురించి మీరు మరిచే పోయారు. ఇవన్నీ చూస్తుంటే మద్యపాన నిషేధాన్ని అమలుచేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదు కాబట్టి దీనికి వ్యతిరేకంగా నేనూ, మా పార్టీవారం వాకౌట్ చేస్తున్నాం.

(బి.జె.పి. శాసనసభా పక్షం నాయకుడు శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు, గౌరవ సభ్యులు శ్రీ పి. రామస్వామి, శ్రీ బద్దం బాల్‌రెడ్డి సభనుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, క్లారిఫికేషన్.

Mr. Speaker:- No clarifications. I am not allowing.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మేము కాంగ్రెస్ పార్టీ పక్షాన మొదటినుంచే సంపూర్ణ మద్య నిషేధం కావాలని కోరుకొనేవాళ్ళమే.

(అధికార పక్ష సభ్యులనుంచి హేళన)

మీకు చిత్తశుద్ధి ఉందా? సంపూర్ణ మద్యపాన నిషేధానికి ఈ ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలకు తప్పకుండా మా సపోర్ట్ ఉంటుంది. కాని ఈ బిల్లులో అనేక లొసుగులు ఉన్నాయి. లక్షలాది మంది బార్లలో పనిచేసేవారు....

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయము)

మీరు వినండి, వినకముందే మాట్లాడితే ఎట్లా? నేను చెప్పేది పూర్తిగా వినకముందే ఇట్లా నవ్వితే ఎట్లా? లక్షలాది కుటుంబాలు బజార్నలో పడ్డాయి. మీ రక్షణకు రావడానికి మాకు ఏ ఆధారం లేదని యాజమాన్యాలు వారితో చెపుతున్నాయి. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొందన్న ఒకే ఒక మాటతో వారు ఆ కుటుంబాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇందులో చాలా విషయాలు ఇమిడివున్నాయి. ఈ బిల్లులో చాలా లొసుగులు ఉన్నాయి....

మిస్టర్ స్పీకర్:- కోదండరెడ్డిగారూ, అలాంటప్పుడు మీరు ఒక్క ఎమెండ్‌మెంట్ కూడా ఇవ్వలేదు....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఈ బిల్లును బట్టి అమాయకులకు కూడా శిక్ష విధించే అవకాశాలు వున్నాయి. అధికారులకు అపారమైన అధికారాలు ఇచ్చారు. అమాయకులను శిక్షించే అవకాశాలు ఉన్నాయి. ఇది ప్రధానమైన బిల్లు కాబట్టి లొసుగులులేకుండా వుండేందుకు సెలక్టు కమిటీకి పంపించమని పదే పదే కోరుతున్నాము. ఈ విధంగానే బిల్‌ను పాస్ చేయడానికి మేము తయారుగాలేము. మీరు తొందరపాటుతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకొంటున్నారు. ఈ బిల్లులోని లొసుగులను సరిదిద్దకుండా మీరు తొందరపాటు నిర్ణయాలు తీసుకొంటున్నారు కాబట్టి మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే మాట మనవి చేస్తున్నాను. ఆ విషయం ఇప్పుడు రుజువు అయింది కాబట్టి దీనికి నిరసనగా మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్-ఐ పార్టీకి చెందిన శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ పి. జనార్దనరెడ్డి,
శ్రీ గాదె వెంకటరెడ్డి తదితరులంతా సభనుంచి వాకౌట్ చేశారు)

Mr. Speaker:- Now the question is:

"That the Andhra Pradesh Prohibition Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clauses 2 to 6

Mr. Speaker:- Now the question is:

"That clauses 2 to 6 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 6 were added to the Bill.

## Clauses 7 to 8

Sri T. Devender Goud:- Sir, I beg to move-

and {For clauses 7 and 8 substitute the following:-

"Prohibition of selling, buying and consumption of liquor.

7. The selling, buying, being in possession and consumption of liquor, otherwise than in accordance with the provisions of this Act, or as the case may be, the Andhra Pradsh Excise Act 17 of 1968. Act, 1968 is hereby prohibited.

Punishment for buying, selling consumption etc., of liquors.

8. Whoever,--

(a) buys, or consumes any liquor except in accordance with the provisions of this Act, or the terms of any rule, notification, order, licence or permit issued thereunder shall be punished with imprisonment for a term which may extend to six months or with fine which may extend to one thousand rupees of with both;

(b) possesses or sells any liquor without any licence or permit granted under the Andhra Pradesh Excise Act, 1968 shall be punished,-- Act 17 of 1968.

(i) where the liquor involved in the offence is less than such quantity as may be notified in this behalf with imprisonment for a term which shall not be less than six months but which may extend upto three years and with fine which shall not be less than rupees five thousand but which may extend upto rupees twenty thousand;

(ii) where the liquor involved in the offence is not less than the quantity notified as aforesaid with imprisonment for a term which shall not be less than one year but which may extend upto five years and with fine which shall not be less than rupees ten thousand but which may extend upto rupees one lakh;

(c) having obtained a licence or permit granted under the Andhra Pradesh Excise Act, 1968 sells any liquor otherwise than in accordance with the provisions of this Act or terms of any rule, notification, order, licence or permit issued thereunder shall be punished with imprisonment for a term which may extend upto six months or with fine which may extend upto rupees one thousand or with both; Act 17 of 1968.

(d) allows consumption of liquor upon premises in his immediate possession shall be punished with imprisonment for a term which may extend upto six months or with fine which may extend upto one thousand or with both;

Mr. Speaker:- Amendment moved.

Now the question is:

For clauses 7 & 8 substitute the following:-

"Prohibition of selling, buying and consumption of liquor. Act 17 of 1968.

7. The selling, buying, being in possession and consumption of liquor, otherwise than in accordance with the provisions of this Act, or as the case may be, the Andhra Pradesh Excise Act, 1968 is hereby prohibited.

Punishment for buying, selling consumption etc., of liquors.

8. Whoever,--

(a) buys, or consumes any liquor except in accordance with the provisions of this act, or the terms of any rule, notification, order, licence or permit issued thereunder shall be punished with imprisonment for a term which may extend to six months or with fine which may extend to one thousand rupees or with both;

Act 17 of 1968.

(b) posseses or sells any liquor without any licence or permit granted under the Andhra Pradesh Excise Act, 1968 shall be punished,--

(i) where the liquor involved in the offence is less than such quantity as may be notified in this behalf with imprisonment for a term which shall not be less than six months but which may extend upto three years and with fine which shall not be less than rupees five thousand but which may extend upto rupees twenty thousand;

(ii) where the liquor involved in the offence is not less than the quantity notified as aforesaid with imprisonment for a term which shall not be less than one year but which may extend upto five years and with fine which shall not be less than rupees ten thousand but which may extend upto rupees one lakh;

Act 17 of 1968.

(c) having obtained a licence or permit granted under the Andhra Pradesh Excise Act, 1968, sells any liquor otherwise than in accordance with the provisions of this Act, or terms of any rule, notification, order, licence or permit issued thereunder shall be punished with imprisonment for a term which may extend upto six months or with fine which may extend upto rupees one thousand or with both;

(d) allows consumption of liquor upon premises in his immediate possession shall be punished with imprisonment for a term which may extend upto six months or with fine which may extend upto one thousand rupees or with both;

The motion was adopted and the amendment was carried.

Mr. Speaker:- Now the question is:

"That clauses 7 and 8, as amended, to stand part of the Bill.

(Pause)

The motion was adopted and clauses 7 and 8, as amended, were added to the Bill.

CLAUSES 9 TO 11

Mr. Speaker:- There are no amendments to Clauses 9 to 11. The question is:

"That Clauses 9 to 11 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 9 to 11 were added to the Bill.

CLAUSE 12

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That in Clause 12 for 'in any case', substitute 'without prejudice to the powers of the Excise Officers under Section 46 of the Andhra Pradesh Excise Act, 1968 in any case."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in Clause 12 for 'in any case', substitute 'without prejudice to the powers of the Excise Officers under Section 46 of the Andhra Pradesh Excise Act, 1968 in any case."

The motion was adopted and the amendment was carried.

(Pause)

Mr. Speaker:- Now, the question is:

"That Clause 12, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 12, as amended, was added to the Bill.

## CLAUSES 13 AND 14

Mr. Speaker:- There are no amendments to Clauses 13 and 14. Now, the question is:

"That Clauses 13 and 14 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 13 and 14 were added to the Bill.

## CLAUSE 15

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That in clause 15 for sub-clause (1), substitute the following:-

"(1) Subject to such rules as may be made in this behalf the prescribed authority may issue,--

Act XVI of 1939. (i) permits to persons who are foreigners under the Foreigners Act, 1939 and to persons who are non-resident Indians to consume liquor;

(ii) licences to hotels and restaurents recognised as three star and above in accordance with such rules as may be made and to such categories of institutions as may be specified by notification subject to such criteria as may be prescribed to sell foreign liquor or Indian liquor to the holders of permits granted under this Act;

(iii) permits to those who are medically certified by any notified medical authority as requiring to consume liquor on account of any diagnosed health condition or problems to consume liquor;

(iv) permits to persons who are tourists from outside the state and to persons who are not ordinarily residents of the state to consume liquor;

(v) permits to members serving or retired belonging to the armed forces to consume liquor;

(vi) permits to companies, corporations, institutions, industrialists, exporters, importers and similar such functionaries as may be notified, who normally entertain foreigners, non-resident Indians and guests coming from outside the State in pursuance of their business activity or the activity connected with their institutions to buy and serve liquor;

(vii) permits to consume liquor in cases of medical emergency; and

(viii) permits for sacramental wine used in masses conducted in Churches".

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in Clause 15 for sub-clause (1) substitute the following:

"(1) Subject to such rules as may be made in this behalf the prescribed authority may issued--

Act XVI of 1939. (i) permits to persons who are foreigners under the Foreigners Act, 1939 and to persons who are non-resident Indians to consume liquor;

(ii) licences to hotels and restaurents recognised as three star and above in accordance with such rules as may be made and to such categories of institutions as may be specified by notification subject to such criteria as may be prescribed to sell foreign liquor or Indian liquor to the holders of permits granted under this Act;

(iii) permits to those who are medically certified by any notified medical authority as requiring to consume liquor on account of any diagnosed health condition or problems to consume liquor;

(iv) permits to persons who are tourists from outside the State and to persons who are not ordinarily residents of the State to consume liquor;

(v) permits to members serving or retired belonging to the armed forces to consume liquor;

(vi) permits to companies, corporations, institutions, industrialists, exporters, importers and similar such functionaries as may be notified, who normally entertain foreigners, non-resident Indians and guests coming from outside the State in pursuance of their business activity or the activity connected with their institutions to buy and serve liquor;

(vii) permits to consume liquor in cases of medical emergency; and

(viii) permits for sacramental wine used in masses conducted in Churches."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Speaker:- The question is:

"That Clause 15, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 15, as amended, was added to the Bill.

CLAUSE 16

Mr. Speaker:- There are no amendments to Clause 16. Now, the question is:

"That Clause 16 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 16, as amended, was added to the Bill.

CLAUSE 17

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That in Clause 17, in sub-section (1), to the opening paragraph before the proviso add" and also seize and detain any excisable or other articles which he has reason to believe to be liable to confiscation under this Act."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in Clause 17, in sub-section (1) to the opening paragraph before the proviso" and also seize and detain any excisable or other articles which he has reason to believe to be liable to confiscation under this Act."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Speaker:- Now, the question is:

"That Clause 17, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 17, as amended, was added to the Bill.

CLAUSE 18

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That in Clause 18, to the opening paragraph before the proviso add: 'and also seize and detain any excisable or other

article which he has reason to believe to be liable to confiscation under this Act".

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That in Clause 18, to the opening paragraph before the proviso add: "and also seize and detain any excisable or other article which he has reason to believe to be liable to confiscation under this Act."

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Mr. Speaker:- Now, the question is:

"That Clause 18, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 18, as amended, was added to the Bill.

CLAUSES 19 to 30

Mr. Speaker:- Now, the question is:

"That Clauses 19 to 30 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 19 to 30 were added to the Bill.

CLAUSE 31

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That in Clause 31, for the words 'The provisions of this Act' substitute 'Save as otherwise provided, the provisions of this Act".

Mr. Speaker:- Motion moved. Now, the quetion is:

"That in Clause 31, for the words 'the provisions of this Act' substitute 'Save as otherwise provided, the provisions of this Act."

(Pause)

The motion was carried and the amendment was carried.

Mr. Speaker:- Now, the question is:

"That Clause 31, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 31, as amended, was added to the Bill.

NEW CLAUSE 32

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That after Clause 31, insert the following:

'Savings; 32. Nothing in this Act shall be deemed to preclude

(a) the Andhra Pradesh Beverages Corporation Limited to carry on trade in liquor in accordance with the rules made in this behalf; and

(b) the buying and selling of liquor carried on by the military canteens in the State under any licence granted in accordance with the provisions of the Andhra Pradesh Excise Act, 1968 and the rules made thereunder and,

(c) consumption of medicines containing alcohol."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That after Clause 31, insert the following:

'Savings. 32. Nothing in this Act shall be deemed to preclude-

(a) the Andhra Pradesh Beverages Corporation Limited to carry on trade in liquor in accordance with the rules made in this behalf; and

(b) the buying and selling of liquor carried on by the military canteens in the State under any licence granted in accordance with the provisions of the Andhra Pradesh Excise Act, 1968 and the rules made thereunder, and

(c) Consumption of medicines containing alcohol."

(Pause)

The motion was adopted, and the amendment was carried.

Mr. Speaker:- Now, the question is:

"That New Clause 32, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and New Clause 32, was added to the Bill.

RE-NUMBERING OF CLAUSES

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That renumber Clauses 32 to 34 as Clauses 33 to 35."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That renumber Clauses 32 to 34 as Clauses 33 to 35."

(Pause)

The motion was adopted and Clauses 32 to 34 were re-numbered as Clauses 33 to 35.

Mr. Speaker:- Now, the question is:

"That Re-numbered Clauses 33 to 35 to stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Re-numbered Clauses 33 to 35 were added to the Bill.

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Prohibition Bill, 1995 be passed."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Prohibition Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

ప్రభుత్వ తీర్మానము

మద్యపాన నిషేధం వల్ల వచ్చే వనరుల నష్టమును కేంద్ర ప్రభుత్వము భర్తీ చేయుట గురించి. 2.10 మ.

శ్రీ ఎన్.టి. రామారావు (ముఖ్యమంత్రి):- అధ్యక్షా, సభకు అభినందనలు. ఆదర్శవంతమైన బిల్లు పాసుచేసినందుకు అందరినీ కూడా అభినందిస్తున్నాను. గౌరవంగా గర్వంగా చెప్పుకోతగిన బిల్లు అని కూడా మీ అందరికి సవినయంగా మనవిచేస్తున్నాను.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును అందరు కూడా అంగీకరించినందుకు పార్టీ తరఫున ప్రభుత్వం తరఫున కూడా ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మనవిచేస్తున్నాను· అదే సందర్భంగా యీనాడు ఎంతో రెవెన్యూను కూడా మనం పోగొట్టుకోవడానికి కూడా యిష్టపడి యీ బిల్లును ప్రవేశపెట్టుకున్నాము· మన విధానాలు, నీతి నియమాలు ఆదర్శ వంతమైనవి· మనకు రావలసిన, యివ్వవలసిన సహాయం అడగడం జరుగుతుంది· ఇది వరకు ఒకసారి కేంద్రప్రభుత్వం వారు, జనతాపార్టీ పరిపాలనలో ఉన్నప్పుడు శ్రీ మొరార్జీ దేశాయిగారు గుజరాత్‌లో యీ బిల్లు సందర్భంగా, మద్యపాన నిషేధం సందర్భంగా వారు సహాయం యిచ్చారని మాకు తెలియవచ్చింది· కాబట్టి, అదే విధానం మనకు కూడా కావాలని కోరుతున్నాము· ఈనాడు రెవిన్యూను కూడా లెక్కచేయక ప్రభుత్వం ఆదర్శ వంతంగా, జాతిపిత నిర్దేశించిన విధానాన్ని అమలు వేయుటకు ఏ విధంగా కృషి చేశామో దానిని గౌరవించి, వారు కూడా సహాయం చేస్తారని పరిపూర్ణంగా నమ్ముతూ యీ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నామని సవినయంగా మనవిచేస్తున్నాను·

Sri N.T. Rama Rao:- Sir, I beg to move:

"That the Government of Andhra Pradesh introduced Total Prohibition with effect from 16.1.1995 in pursuance of the cherished goal of Bapuji and in keeping with the Directive Principles of the State Policy enshrined in the Constitution. There have been earlier instances of Government of India compensating the States for the loss of revenue on account of introduction of Prohibition. Therefore, this House, resolves to request the Union Government to bear the loss of revenue and compensate the same to the State of Andhra Pradesh."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That the Government of Andhra Pradesh introduced Total Prohibition with effect from 16.1.1995 in pursuance of the cherished goal of Bapuji and in keeping with the Directive Principles of the State Policy enshrined in the Constitution. There have been earlier instances of Government of India compensating the States for the loss of revenue on account of

introduction of Prohibition. Therefore, this House, resolves to request the Union Government to bear the loss of revenue and compensate the same to the State of Andhra Pradesh."

(Pause).

The resolution was adopted.

Mr. Speaker:- The House is adjourned to meet again at 8.30 A.M. on Monday, the 23rd January, 1995.

(The House then adjourned at 2.20 P.M. to meet again at 8.30 A.M. on Monday, the 23rd January, 1995.)

పేజి నెం·

2· 1995 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది) ·· 129

3· 1995 ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ బిల్లు (1995 సం·పు· 2వ నెం· ఎల్·ఏ·బిల్లు) (ఆమోదించబడినది) ·· 130

6· ప్రభుత్వ తీర్మానము : మద్యపాన నిషేధం వల్ల వచ్చే వనరుల నష్టమును కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయడం గురించి· ·· 185